Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

లక్ష్మీనరసింహశాస్త్రి, వడ్లమాని

తిన్నఁడు గుణనిధి

ఏలూరు, 1929

Record no. 263

Lakṣmīnarasiṃhaśāstri, Vaḍlamāni

Tinnam̐ḍu guṇanidhi

Ēlūru, 1929

Record no. 263

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

లక్ష్మీనరసింహశాస్త్రి, వడ్లమాని.
తిన్నఁడు, గుణనిధి / వడ్లమాని లక్ష్మీనరసింహశాస్త్రి.- ఏలూరు : రామా అండ్ కో., 1929.
2, (1), v, 151 p. ;18 cm.

Record no. 263

Lakṣmīnarasiṃhaśāstri, Vaḍlamāni.
Tinnaṁḍu, Guṇanidhi / Vaḍlamāni Lakṣmīnarasiṃhaśāstri.- Ēlūru : Rāmā aṃḍ Kō., 1929.
2, (1), v, 151 p. ;18 cm.

Record no. 263

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

వచనకావ్యము

క్ర........ 1285

వచన
కావ్యము
3

TINNADU, - -

- - GUNANIDHI.

BY

Vidwan Vadlamani Lakshmi Narasimha Sastry,

Senior Telugu Pandit,

BD. HIGH SCHOOL,

PALAKONDA.

RAMA & Co.,

Educational Publishers & Artistic Printers,

ELLORE.

PATTABHI RAMA PRESS, ELLORE.

1929

Rights Reserved] *[Price 0-10-0*

శ్రీరామాయనమః

తిన్నఁడు, గుణనిధి.

విద్వాన్ వఝ్ఝమాని లక్ష్మీనరసింహశాస్త్రి,
ప్రథమాంధ్రోపాధ్యాయుఁడు,
బోర్డుహైస్కూల్,
పాలకొండ.

ఆంధ్రభాషానిలయము

రామా అండ్ కో,
విద్యావిషయిక ప్రచురణకర్తలు,
ఏలూరు.

1929.

Rig[redacted]s Reserved.)

(Price 0-10-0.

తొలిపలుకు.

బ్రహ్మశ్రీ విద్వాన్ వడ్లమాని లక్ష్మీనరసింహశాస్త్రి గారిచే రచియింపఁబడిన "గుణనిధి" యను గ్రంథము నందలి కథాంశము శ్రీనాథకవి విరచితంబగు "కాశీఖండము" నుండి సంగ్రహింపఁబడినది. ఈవచన గ్రంథమునందు మూలాతృకలో లేని విషయములు కొన్ని చేయఁబడినవి. అవియు లోకమునన్నుసరించియున్నవి. కాన నామార్పులు గ్రంథమునకుఁ బ్రతికూలములై యుండ నోపవు. నేఁడాంధ్రలోకమునకు నవలలెట్టి హర్షోత్కర్షమును గలిగించుచున్నవో యట్టి యామోదము నీగ్రంథము కలుగఁజేయఁ గలదని నాకృత నిశ్చయము.

గ్రంథకర్త యనేక వత్సరములనుండి యున్నత పాఠశాలలయందుఁ బ్రధానపండితులుగఁ బనిచేయుచు బాలురుపయుక్తమగు పఠనీయగ్రంథముల శైలియెట్లుండవలయునో బాగుగ గుర్తించిన వారగుటచేఁ గథనంతటిని మృదుమధుర శైలిని వ్రాయఁగలిగెను. పదలాలిత్యము, సమాసముల పొందికయుఁ బాఠకుల హృదయముల నాకర్షింపఁగలవు.

ఈగ్రంథము నున్నత పాఠశాలలయందలి యయిదాఱు ఫారములకప్రధానవచనముగాఁగానినాలవఫారమునకుఁబ్రధాన వాచనముగాఁగాని యుపయోగింపవచ్చునని నాయాశయము.

గ్రంథకర్త వయసునఁ బిన్నయయ్యుఁ దన వచవగ్రంథముచే నాంధ్రలోకమున కచిరకాలమునఁ గృతపరిచయుఁడు కాఁగలఁడని నానమ్మకము. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లీగ్రంథమును దమ పాఠశాలలోఁ బఠనీయగ్రంథముగ వాడుక చేసియు, నాంధ్రభాషాపోషకులును, బండితులును దీనిని సాదరభావముతోఁ జదివి లోపంబులు గలవేని రెండవ కూర్పునందు సవరించుకొనుటకై గ్రంథకర్త కెఱిఁగించియు వారిని బ్రోత్సహింతురుగాక.

బోర్డుహైస్కూల్,
పాలకొండ.

ఇట్లు,
(Sd.) ర్యాలి వెంకటజోగారావు,
బి.ఏ. యల్. టి., హెడ్మాష్టర్

విజ్ఞాపనము.

—:o:—

నేనీ చిన్నపొత్తమును నామిత్రుల ప్రోత్సాహమున నున్నత పాఠశాలలలో నాలుగైదాఱు ఫారములఁ జదువు బాలురకుపయోగించునటుల రచించితి. దీనిని శ్రీనాథుని కాశీఖండము నాధారముఁ జేసికొని రచించినాఁడను.

నేనింకను గ్రంథరచనకు బాగుగ నలవడియుండమిచే నిందు లోపములు మెండుగ నుండవచ్చును. విద్వజ్జనులాలోపములను మన్నించి నాయెడ సోదరభావమును జూపుచుఁ దెలియఁజేసిన రెండవ ముద్రణమున సవరించుకొనువాఁడను. దీనికి శ్రమయానక తమ యుదారాభిప్రాయముల నొసఁగిన పండితోత్తములకు నామనఃపూర్వకాభివందనముల నర్పించుచున్నాఁడను.

నా యీయుద్యమమునకుఁదోడ్పడితగుప్రోత్సాహమును జేయ విద్యాశాఖాధికారులను, నున్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను బ్రార్థించుచున్నాను.

నన్నీయుద్యమమునకుఁ బురికొల్పి యథాశక్తి తోడ్పడిన పరోపకార ధురీణులును, బట్టభద్రులును, బ్రధానోపాధ్యాయులును, నగు శ్రీ ర్యాలి వెంకటజోగారావుపంతులు గారికి నేననవరతము గృతజ్ఞుఁడనై యుండువాఁడను.

బోర్డుహైస్కూల్,
పాలకొండ.

ఇట్లు విద్వజ్జనవిధేయుఁడు,
విద్వాన్ వడ్లమాని లక్ష్మీనరసింహశాస్త్రి,
ఆంధ్ర ప్రధానోపాధ్యాయుఁడు

అభిప్రాయములు.

బ్రహ్మశ్రీ వడ్లమాని లక్ష్మీనరసింహశాస్త్రిగారు తా రచించిన "గిరిజాపరిణయము, గుణనిధి, తిన్నడు" అను మూడు వచన కావ్యములను అచ్చుటచ్చుట జదివి నాకు విని పించిరి. శాస్త్రిగారెంచు యిందలి యితివృత్తము సుప్రసిద్ధ గ్రంథములలోనిది. బడిలో జదువు బాలురకు మిక్కిలి నీతి బోధకము. ఈశ్వరభక్తిప్రబోధకము నై యున్నది. శైలియన్ననో మృదుమధురముగాను, నిర్దుష్టముగాను నున్నది. ఇప్పుడు నూత[illegible]ముగా వెలువడుచున్న వచనకావ్యములకును నీ గ్రంథమునకు స[illegible]లక్షణ్యాము కలదు. నాలుగైదారు ఫారముల జదువ బాలురకీ గ్రంథము చదువదగిన పాఠపుస్తకము.

విజయనగరము
12—1—27

(Sd.) మేడేపల్లి వెంకటరమణాచార్యులు,
విజయనగరము మహారాజావారి యాంగ్ల కళాశాలలో
సంస్కృతాంధ్రోపాధ్యాయుడు.

V. Ch. Sitaramasastry, Member, Andhra University Senate; Senior Telugu Pandit, Maharajah's Sanskrit College.

Vizianagaram.
15—1—27

బ్రహ్మశ్రీ విద్వాన్ వడ్లమాని లక్ష్మీనరసింహశాస్త్రి గారిచే రచింపబడిన గుణనిధి, తిన్నడు అను గ్రంథములను నేను స్థాలీపులాకన్యాయమున జదివితిని. విద్యార్థి జనోపయోగ మునకయి గ్రంథకర్త చేసి యీ భాషాసేవ మిగుల ప్రశంస నీయమై యున్నది. వీనిలోని శైలి మిక్కిలి మృదువయి[illegible]టచే విద్యార్థులకు సుగ్రాహము కానోపును. వీనిలోని [illegible] నీతిబోధకములైన విద్యార్థుల కవశ్యపఠనీయములై [illegible] దృఢముగ జెప్పగలను.

(Sd.) వఝుల చినసీతారామస్వామిశాస్త్రి.

రాయ ఆంధ్రభాషానిలయము
హైదరాబాదు - దక్కను

Maharajah's College
Vizianagaram.
12—2—27.

I have gone through portions of three Telugu books **Girijaparinayam**, **Thinnadu**, and **Gunanidhi** written by M. R. Ry. V. L. Narasimhasastry garu of Board High School Palakonda. They are all in chaste and classical style. The narrative is of a dignified character. They are fit for being used in High School Forms in the Telugu Districts. They are a very good introduction to the valuable works of Srinadha and Dhurjati. The books deserve circulation especially among the students in the higher classes. I trust that they will be printed and published at an early date.

(Sd.) M. VENKATA RANGAYYA,
Chief Lecturer in History.

I have read with much pleasure certain portions from గిరిజాపరిణయము, గుణనిధి, తిన్నడు, prose works written by Vidwan Vadlamani Lakshmi Narasimha Sastry garu. All the three books were written in elegant and chaste style. The author being a Pandit having work with High school forms has carefully adapted a style which is quite suitable for the boys in the Higher forms. Hence they do quite well to be as text books in forms IV and V.

Vizianagaram
15—1—27.

(Sd.) A. RAMARAO,
Senior Telugu Pandit,
Maharajah's College.

Palakonda,
11—12—26.

I have carefully read through the story Gunanidhi written by Brahmasri Vadlamani Lakshmi Narasimha Sastry garu, Vidwan. Telugu Pandit of Bd. High School, Palakonda and am glad to say that its merits lie in the choice of language and treatment of incidents.

The subject matter of the book is drawn from Kasikhandam. The disastrous result of a father's neglect and a mother's indulgence in matter of a son's education are videly depicted. The story also exemplifies how service rendered to God though unconsciously bears unlimited fruit.

The immediate interest in the book lies in the facts it is written by a School Pandit that has actual knowledge of pupils' requirements and their standard of knowledge. It makes suitable study for pupils of High School Forms.

(Sd.) G. VENKATESWARLU,
Dy. Inspector of schools.

ANDHRA RESEARCH UNIVERSITY
Vizianagaram City (S. India)

Chancellor	President
His Highness the Maharajah Saheb Bahudur of Vizianagar Raj.	Chevalier Baron of Ara... B.Seshagirirao M.A (Madras) Ph. D; M.S.A.(Paris)

Brahmasri Vidwan Vadlamani Lakshmi Narasimha Sastry garu has read out to me portions of his prose books గిరిజాపరిణయము, గుణనిధి, తిన్నఁడు based on Puranic, Poetic Literature. They are composed in a clear, flowing, chaste and dignified style and are in my opinion fit to be prescribed as reading books for the upper forms in secondary schools.

(Sd.) B. Seshagiri Rao.
1—2—27.

తిన్నఁడు.

మొదటి ప్రకరణము.

—♦ నరుని తపము ♦—

సత్యబద్ధుఁడగు ధర్మరా జరణ్యమున సోదరుల తోడను బ్రియయగు ద్రుపదనందన తోడను, గానల నిడుములఁ గుడుచుచుండెను. అత్తఱిఁ బార్థుఁడు శివునిఁ గూర్చి తపమాచరించి యాతని వలనఁ బాశుపతమును బొంది కౌరవకులాటవీదహనముం జేయ నుత్సుకుఁడై సిద్ధవపలనంబుల కరిఁగి యందొక రమణీయతరాశ్రమముం జూచె. అయ్యది నానావిధ కుసుమ ఫలభరిత వృక్షషండంబుల చేతను, శకుంతంబుల కధీనమై యింపుఁగులుకు నికుంజపుంజంబుల చేతను, మధురతరవారి పూరంబులును, శైవలాదిశోభితంబులును, రాజహంస నివాసోచితంబులును నగు సరసులచేతను విరాజిల్లుచుండెను. మఱియు నయ్యాశ్రమంబున హరిణశాబకములు, దర్భాంకురములు మేయుచు నందందు స్వైరసంచారములఁ గావించుచు

నాశ్రమ దిదృక్షువులై యేతెంచిన పథికజనుల [illegible]శమరామ
ణీయకమును జూచుచున్నవో యనునటులఁ దరువాటికలకుఁ
బరువులిడుచుండెడివి. ఇంకను బరస్పర విరోధి జంతువులును
గూడ నయ్యాశ్రమమున నమందానురాగంబున [illegible]ను
చుండినవి. అట మునిజననికాయంబులు క్రతువుల నా[illegible]
నమితానంద పరవశులై యుండిరి.

మధ్యమ పాండవుం డందుఁ జేరి ఋషిజ[illegible]నుమతి
నయ్యాశ్రమంబున నీశ్వరానుగ్రహమును బడయ నెంచి
సూర్యాభిముఖుండై శీతాతప వర్షముల కోర్చి కొన్నినాళ్ళును,
[illegible]ణ్ణ భక్షకుండై యొంటికాల నిలిచి కొన్నినాళ్లును, వాయు
భక్షకుండై మఱికొన్ని నాళ్లను, ఘోరముగఁ దపమాచరించు
చుండెను. పుత్త్రవాత్సల్యమునఁ గావలయుఁ బరులు చేయు
తపమునకు భీతిల్లి యుపాయాంతరముల వారి తపోవిఘ్నముల
నాచరించుచుఁ బరసహనా భావుఁడను బిరుదమును వను
ప్రార్జించిన యింద్రుఁడు నరుని తపమున కావంతయేనియు
విఘ్నము నాచరింపలేడు. అహహా! లోకమున నెట్టి కట్టిఁడి
యైనను బుత్త్రుల కార్యములకు విఘ్నముల నాచరింప నొల్లఁ
డుగా? ఇటుల నరుఁడు నిర్విఘ్నముగఁ దపమును నిరాహారుఁ
డును, దదేక నిష్ఠాగరిష్ఠుఁడును, నీశ్వర సందర్శనాభిలాషియుఁ
బాశుపత సంపాదనాసక్తుండును, గౌరవకలాటవీ దహన
దోదూయమాన మానసుఁడును నై చేయుచుండెను. అత్తఱి

నయ్యర్జున తపమునకై భీతిల్లి దేవతలు భక్తవత్సలుఁడును,
స్త్రీజితుఁడును, నివాసీకృత పితృకాననుఁడును నగు ఫాలలో
చనుని సందర్శించి తమకుఁ బాండవమధ్యమునివలన రానున్న
యాపదను విన్నవించి తమ్మా యాపదనుండి కాపాడుమని
కడుంగడు దైన్యమునఁ బ్రార్థించిరి. శివుఁడు విదిత పార్థ
మనోరథుఁడై వారల కభయదానం బొసంగి పంపివేసెను. దేవ
తలు మహేశ్వరునిఁ బొగడుచు స్వపురముం జేరి సుఖముండిరి.

— శివుఁడు కిరాతవేషమును బూనుట —

పాపము! భక్తవత్సలుఁడగు శివుఁడు కిరీటి తపమునకు
మెచ్చి యాతనిని సఫలీకృతమనోరథునిగఁ జేయ నుత్సుకుఁడై
యజ్ఞాత కిరాత వేషుఁడయ్యు జడలను సంకుచిత పఱచియు
ఫాలనేత్రి మగపడకుండ సిందూరపు బొట్టును ధరించియు,
ఋణికహారమును, మాఱుగ గురువెంద దండను దాల్చియు
ఫణిహారములఁ దీసి గజచర్మమును దాల్చియుఁ బినాకమును
వింటిబద్దగఁ జేసియు శూలమును గోలగఁ జేసి ప్రమథగణములు
కిరాతులుగా నద్రితనయ చెంచెతగాఁగాఁ దాను మాయా
కిరాతుఁడై మూకాసురునిఁ గోలముగఁ జేసి మృగయాసన్న
ద్ధుఁడై యర్జునాశ్రమ ప్రాంత భూమిం దఱియం జొచ్చి
యందందుఁ దత్తపోవిఘ్న మాచరింప నుద్యుక్తుఁడై యందలి
శకుంతంబుల బెదరించుచు మృగగణంబులఁ బాఱఁదోలుచుఁ బ[illegible]
వారముతో నటఁ గోలాహలముఁ జేయుచుండెను. మాయా

కిరాతుఁ డెన్నివిఘ్నములను గలుగఁజేసినను నరుఁడు తన తపము విఘ్నముల పాలుకాకుండ నియతనిష్ఠ నీశ్వర సన్నిధానమును గల్పించుకొని యాంతరదృష్టి నీక్షించుచు నితరముల మఱచి యుండెను. కాటిఱేఁడు వ్యర్థీకృత ప్రయత్నుఁడై యుపాయాంతరమును గాననేరక కిటివేషధారియగు మూకాసురుని దరుముచు నాతనిని సమీపించెను. అంతఁ దపఃపరిపూర్తియగుడు కిరీటియుఁ మృగ యాసక్తుఁడగుటం జేసి యయ్యేకలమును గొట్టెను. తోడనే యా కిటి తన్నుకొనుచు నేలంబడి యుండెఁ. అప్పుడ మాయాకిరాతుఁడద్దాని సమీపించి దానియొడలి బాణమును దీయుచుండఁ బార్థుఁడు స్వనామాంకిత బాణము గ్రుచ్చుకొని బడియుండుటం జేసి యావరాహమ్ము దా జేకొనఁగూడదని కిరాతు నాక్షేపించెను. చెంచు కూడ నారీతినే చెప్పి దాని యొడలియందు స్వనామాంకిత బాణమును జూపించి దానికై యాతనితోఁ బెనకులాడఁ జొచ్చెను.

—♦ నర కిరాతుల యుద్ధము ♦—

నరుఁడజ్ఞాతేశ్వర మాయావిలసితుఁడై తానేసిన యేటునఁ బడిన కిటిని మఱల నొక మృగయుఁడు ముట్టుట వీరధర్మము కాదని చెప్పి యాతనిఁ బాఱఁదోల సమకట్టెను. మాయాకిరాతుఁడు తనకుఁ గల భక్తవాత్సల్యమును జూపనెంచియు నరుని విక్రమంబును గుర్తించి యాతని బలపరాక్రమాదుల లోకమునకు వెల్లడిచేయ నెంచియు, "నేఁబూర్వమేసిన వరాహమును

గొట్టి యింకను నిజమగు శూరునివలెఁ జెప్పుచున్నాఁడవా? ఇదియా నీ పరాక్రమము? ఇదియేనా నీ వీరధర్మము? జడల ధరించి యడవుల నాకలములఁ దిని మను నీకును, శౌర్యమునకును జాల యంతరము గలదు, నీయట్టి వారెందరెందరో మాకు లోనై యున్నవారు. నీకుఁ బ్రాణములపై నాసగలదేని యిపుడు వరాహమును వీడిపొమ్ము. లేదేని యుద్ధమునకురమ్ము. నా ప్రతాప పటిమను జవిచూచెదవు" అని ప్రగల్భ వచనములఁ బల్కెను. వీరాధివీరుల నేని బాహు బలంబు సరకుఁగొనని పార్థుఁడు కిరాతుని వీరాలాపములకుఁ బ్రళయ కాలాగ్నిభంగి మండి పటపటం బండ్లుగొరుకుచుఁ దల యూచుచు సజ్జీకృతచాపుఁడై "యేమేమీ! కిరాతా! నీనోటికి వచ్చినట్లఱచుచున్నావే! నీవు నన్నుఁగాన నాకలములఁగొని మను మునివలెఁ దలంచుచున్నావుగా? నాయుదంతమును విను. నేనా సత్యవాక్పాలనా పటిష్ఠుఁడగు యుధిష్ఠిరుని సోదరుఁడ నగు నరుఁడనుజుమా! బకాంతకుఁడగు భీమసేనుని సోదరుఁడను. ఇట్టి నాతోడనా నీవు యుద్ధము సేయుట? ఈయడవుల నుండి యుద్ధమును సేమో యెఱుంగక నీగొందియే లోకంబను చును నీవే వీరుఁడనుచును, దలంచుచు "ఉక్కెక్కిన సింగపుఁ గొదమను నక్కపిల్ల యెదిరింపఁజూచిన చందాన" నన్నెదిరింపఁ జూచెదు. అహాహా! యేమి నీయవివేకము? తరంబెఱుంగక యేల యారక యెక్కుడువారిని ధిక్కరించి కాలాగ్నిజ్వాలల

నెదిరి ప్రాణములఁ గోల్పోవు శలభంబురీతి నూరక చెడియెదవు? నామాటలనాలించి యిఁకగొన్నినాళ్ళు కానఁజెంచులతోఁ గూడి మనఁగోరితేని నాయీవరాహమును వీడిపొమ్ము. చాఁగోరుదేని రమ్ము సమరమ్మున" కని పలుకఁ గిరాతుఁడు నగుచు "నేమేమీ? యెన్నఁడును వినని మాటలఁ బల్కెదు? ఎందులకీ నోరిచాపలంబు? నీయీ దంభవచనంబులకు డెందంబున లేని భీతిని నెలఁగొల్పి పాఱునట్టి వాఁడిందెవఁడును లేఁడు. నీపరాక్రమమును రణమునఁ జూపిన సంతసింతునుగాని మాటలఁ జూపినసంతసించువాఁడనుగాను. పోర మన యంతరములు దెల్లమగుఁగాక" యనుచు బాణధారియై యుద్ధమునకుఁ దలపడుచు నరుఁడును గలనికిఁ గట్టాయిత్తంబై నిలిచె. అంత నిరువురును బరస్పర విజిగీయాత్తస్వాంతులై సింగపుఁ గొదమలమాడ్కి గర్జించి హుంకరించుచు నొకకొంతసేపు ఘోరముగఁ బోరు సల్పునపుడు నరుఁడు చెంచు నిసుమంతయేని లక్ష్యముసేయక స్వపరాక్రమమును జూపుచు బాణపరంపరల నేయ మాయాకిరాతుఁడు కుపితుఁడై "విడించుకయేని నన్ను సరకుఁగొనకున్నవాఁడు. ఇఁక నుపేక్షించిన కార్యంబు చెడు" ననుచు స్వమాయచే నాతని యమ్ములపొదియందు మందునకైన బాణములేకుండఁ జేసెను. అద్దానిని గనుఁగొన నేరక కిరీటి యెక్కుడించి యాబాణముతో ఫాలాక్షుని శిరము వగులు నటుల మోదెను. దానికోడక చెంచు నిజకోదండంబునుబూని

యాతనిఁ గొట్టెను. ఇటుల వారిరువును కోదండంబులఁ బూని పరస్పరాకర్షణాయత్తచిత్తులై శరీరములు నొవ్వ గొట్టుకొనుచుఁ గొంత సేపటికి ధనువుల వీడి మల్లయుద్ధముఁ జేసియు నొకళ్లొకళ్ళపై బడుచు జేసాచిపిలుచుచు నించుక వెనుకకుమరలి వచ్చుచు "పిడెకొట్టెద కాచుకొ" మ్మని చెప్పుచు స్వపరాక్రమములఁ జూపుచుండిరి. అంత శ్వేతవాహనుఁడు విసిగి యుద్ధమును మానక తనతో సరిగఁ బోరుసల్పుచుండుటం జూచి యానందించి యాతని బలమునకు తానే యోటువడి హరుఁడు దేవగణంబులు తన్ను సేవించుచుండగను గిరిజ వామపార్శ్వంబుననుండి యూడిగములఁ జేయుచుండగను, శరీరమున గజాజినము వ్రేలాడుచుండఁగను గాత్రంబున భోగిభోగంబులు విరాజిల్లుచుండఁగను జంద్రరేఖ స్వమౌళిఁ దాండవమాడుచుండఁగను, నిర్జితకుసుమబాణుండును, భస్మవిలిప్త సర్వాంగకుండును, వృషభారూఢుండునునై నిజస్వరూపముతో సాక్షాత్కరించి కిరీటింగాంచి "వత్సా! నీ తపమునకును, శౌర్యమునకును మెచ్చితి. ఇఁక రణమునుజాలింపుము. నేఁ బరాభూతుఁడనైతిని. ఇఁక నీ యీప్సితమును దెలియఁ జేయుము. నీ కోరిన వరమును బ్రసాదించువాఁడ" ననుచుఁ దెల్పెను.

—♦ నరుఁడు పాశుపతమును బొందుట. ♦—

ఫల్గునుఁడు భక్తవత్సలుఁడగు నుమాకాంతుఁడు ప్రత్యక్షమైనతోడనే సంచకిత గాత్రుఁడును గద్గదకంఠుండును, ముకుళి

తాంజలియు నై సాష్టాంగముగఁ బ్రణమిల్లి "దేవా! నే భవదాభిముఖ్యమును గోరి యీ నిర్జనవనమునఁ దపమాచరించుచుండ నీ వీరూపమున విచ్చేసి నాకు దర్శనమిప్పించినాఁడవు. మఱియు నా యుపచారమున కోర్చి నాతో యుద్ధమొనర్చితివి. నేను నిన్ను సామాన్యపుఁ గిరాతునిగ నెంచి నీమాహాత్మ్యమును గనుగొనసేరక యవివేకినై నీతో సమరమును జేసినాఁడ. నా యీ యపరాధమును మన్నించి యజ్ఞాత భవత్ప్రతాపుఁడనగు నన్ను దయతోఁ గాపాడవే" యని దైన్యంబుగఁ బ్రార్థించెను. నరుని యనన్యసామాన్య భక్తికిని, మనోద్రఢిమకును డెందంబున సంతసించుచు నాశ్రితావన తత్పరుఁడగు నుమాకళత్రుఁడు "వత్సా! నీలోపం బేదియును లేదు. నీవు నాభక్తుఁడవు. నీ కేదేని వరము కావలసిన నడుగుము." అన వాఁడు "దేవా! యోగిజను లెవ్వని యాభిముఖ్యమును గోరి నిరాహారులై కానలఁ దపమును నియతనిష్ఠఁ జేయుచున్నారో? వేదాది విద్యలెవ్వని రూపమును వేనోళ్ళం జాటుచున్నవో? దేవగణంబు లనవరత మెవ్వని సేవించి యమితసుఖంబులఁ గాంచుచున్నవో? యుమాదేవి చిరకాల మడవుల నిడుములఁ గుడిచి యే మహాత్ముని జేపట్టెనదో? వేయేల? యెవఁడు ముల్లోకములకును దల్లియు, తండ్రియు దైవమును, సోదరుఁడును, మిత్త్రుఁడును, దానయై రక్షించుచున్నాఁడో యట్టివాఁడవు నీవకాదే? ఈ జంతుజాలము నీ విల

సితము కాదే? నీ వేరూపుఁ గోరిన నారూపు నీకు వచ్చుననుట కీ కిరాతరూపము సాక్షి గాదే? నిగ్రహానుగ్రహసమర్థుఁడవనుటకు బాలిశుఁడనగు నన్నుఁ గాచుట సాక్షి గాదే? జితేంద్రియుఁడవనుటకుఁ ననంగుఁడు సాక్షి గాఁడే? నీవాశ్రితరక్షణావై యిడుముల గుడుచుచున్నావనుటకు నేసాక్షిని గానే? అహాహా! నీమహిమలఁ బొగడుటకు నేనా సమర్థుఁడను? త్రిలోకవందితుఁడవగు నీవు నాకు యోగిజనదుర్లభమగు నీ రూపమును జూపి నన్ను ధన్యతమునిఁ జేసితివి. ఇదియ చాలు. నేనింత కెక్కు వరమును వేడఁగలనే? నీదర్శనసుఖము దప్ప వేరొండువరము నాకొకటి యున్నదే? ఇంత యెక్కుడు వరమును గోరుటకు నేనంతయవివేకినే? నీదర్శనమున నాయజ్ఞానతిమిరము చెల్లాచెదరై పోయినది. ఇక నన్ను నీ సాయుజ్య సుఖభాజనునిగఁ జేయు" మని వేడ నంబికారాజు "వత్సా! ఫల్గున! నీగోరిన వరము నీ జన్మమున నీయఁజాలను. నీవు జ్ఞాతి వధను జేయ నమకట్టి యీ తపమును జేసితివి. కాన నీకు మదీయ పాశుపతమును గటాక్షించెదఁ జేకొనుము. దీన నీయీప్సితము నెరవేరఁగలదు. మఱియు లోకమున దీనిచే ఖ్యాతి నందగలవు. నీ మనము గూడ ధర్మప్రవర్తకమై యుండఁగలదు. నీవు భావి జన్మమునఁ గిరాతుఁడవై యుద్భవించి సువర్ణముఖీ ప్రాంతమున గల నా లింగమును జిరకాలము సేవించి యపుడు నా సాయుజ్య సామ్రాజ్యమును బొందగలవు. ఇప్పుడింతటితో సంతసించిపోయి.

శత్రుసంహారముం గావించి సామ్రాజ్యసుఖముల నవ్వారిగఁ బొందుము. పొమ్మని సెలవిచ్చి యమరులును, గిరిజయుఁ బ్రమథవరులును, సేవించుచుండ వృషభారూఢుఁడై కైలాసమునకుఁ బోయెను. విజయుఁడు సఫలీకృత మనోరథుఁడై యీశ్వర మహిమలఁ దలఁచుకొని సంతసించుచు ధర్మజుని ప్రాపుఁజేరె. కొన్నినాళ్ళకు దమకును, గౌరవులకును జరిగిన సంగ్రామంబునఁ గృష్ణసహాయుఁడై పార్థుఁడీశ్వర దత్త పాశుపతమున వైరికులాటవీ దహనముం గావించి జ్యేష్ఠుఁడగు ధర్మజునిఁ గురురాజ్య సింహాసనమున నభిషిక్తునిఁ జేసి తాను స్వతేజమును వీడి యీశ్వర సాయుజ్య సామ్రాజ్యమును గోరుచుండెను.

మొదటిప్రకరణము సమాప్తము.

తిన్నఁడు.

రెండవప్రకరణము.

శ్రీలంజెన్నొంది ప్రసిద్ధిఁజెందిన యీ భరతఖండంబునఁ గల పొత్తపినాటిలో నుడుమూరను పత్తన లలామంబొండు విలసిల్లుచుండెను. అయ్యది తొల్లి కిరాతులకు వాసభూతమై విరాజిల్లుచుండెను. దాని సంపదయు, రామణీయకమును నెన్న నా నలువకైనను దరముగాకుండె. అందలి చెంచెత లనవరతము సర్వసంపదలఁ దులఁదూఁగుచుఁ గుబేరునిఁగు[illegible] రించుచు వరాహ విషాణముల దొరకు ముత్తి[illegible] రేఁగుబండ్లవలెను, ఫణిసర్పముల దొరకు ముత్తియ[illegible] గురువిందలట్లును, మదకుంభికుంభజములగు వానినుసిరికి కాయల వలెను, వంశజాతములగు నాణిపూసల నూడుగుబండ్లవలెను జూచుచుఁ జందనాగరు కాష్ఠంబుల వంట కట్టియలుగఁ జేసి కిరాతులఁ గూడి కాఁపురములఁ జేయుచుండ్రు. మఱియు నా వనితలు ప్రత్యూషకాలమునఁ బునుఁగు జాదు కస్తురి ప్రభృతి సుగంధద్రవ్యముల నీటఁగలిపి వాకిళ్ళఁ జల్లుచుండ్రు.

ఇట్టి మహైశ్వర్యంబున నోలలాడుచుండిన వారు పట్టుచీరెలఁ గట్ట శక్తులయ్యుఁ బాఱుటాకులనే కట్టుచు, శాల్యాన్నమును భుజింప నర్హులయ్యు వన్యధాన్యములనే తినుచు, మణిహారములనుధరింప వలంతులయ్యు,గురివిందహారములనే ధరించుచుఁ దూగుటుయ్యెలల విహరింప సమర్థులయ్యుఁ బూఁదీగటుయ్యెలలయందే విహరించుచుఁ దమకుఁ గల సంపదను గణింపక కులాగతాచారములఁ బాలింప నుత్సుకులై కాఁపురంబులఁ జేయుచుండెడివారు.

సీ. స్తబ్ధరోమ విషాణ ♦ లబ్ధమౌక్తికముల
బాటింపుదురు రేఁగుఁ ♦ బండ్లపాటి
ముక్తకంచుకి మస్త ♦ మ్ముక్తాఫలంబుల
మందలింతురు గురు ♦ విందలట్లు
సమదసామజకుంభ ♦ జములైన ముత్తియం
బులఁ జూతు రుసిరికా ♦ యల విధమున
వేణుజాతములైన ♦ యాణిపూసలనెంతు
రూముగపండ్లకు ♦ నీడుగాఁగ

తే. గంధ సారాగరుద్రుమ ♦ కాష్ఠఖండ
చయము తమ యింటివంటక ♦ ట్టెలుగాఁగఁ
జేయుదురు కాఁపురంబులు ♦ సేయునపుడు
చెంచెతలు చెంచులను గూడి ♦ చిత్రలీల.

సీ. పట్టు చీరెలఁగట్ట ♦ భాగ్యంబుగల్గియుఁ
బాఱుటాకులఁ గట్ట ♦ భారమనరు
రాజాన్నభోజన ♦ ప్రాభవ శ్రీ గల్గి
యును వన్యధాన్యంబు ♦ నొల్లమనరు
మాణిక్యభూషా స ♦ మాజంబు గల్గియు
నెఱ్ఱని గురువింద ♦ లేటికనరు
మంచిమెచ్చుల తూఁగు ♦ మంచముల్గల్గియుఁ
జాలుఁబూఁదీఁగ యు ♦ య్యాల లనరు:

తే. ఎంత సంపదగల్గియు ♦ నెట్టివారుఁ
దమ కులాగత ధర్మక ♦ ర్మములు విడువఁ
జాలరటు కాన దత్పురీ ♦ శబరనతులు
మహిమ గలిగియు మానరు ♦ సహజవృత్తి.

ఇఁకఁ గిరాతులు తమ సస్యములకు దృష్టిదోషంబు లేకుండఁ బిడిబొమ్మలను, గజశిరములను, నగరు కఱ్ఱలకు వ్రేలాడ గట్టుచుండ్రు. శబరవనితలు తమ సస్యములఁ బిట్టలు దినకుండ మంచెలనెక్కి విల్లునమ్ములధరించి కాపాడుచుఁ దమ తమ నాథుల మనముల రంజింపుచుఁ దదాసీతములగుఁ గఱకుట్లను బుట్టతేనియ ముంచి తినుచు మద్యపానములఁ జేయుచుఁ బలువిధంబులఁ గ్రీడించుచుఁ గుసుమబాణుని పరాక్రమమును ధిక్కరించి కాఁపురంబులఁ జేయుచుండిరి.

—♦ నాథనాథుఁడు ♦—

ఇట్లఖిలసంపదలఁ దులఁదూగు నా పత్తన లలామంబునకు సింగపుఁ గొదమల నిరసించు పరాక్రమంబును, మదగజ నికాయంబుల నశ్రమంబుగ సంహరింపగల బాహుబలసంపదయు, మృగగణంబుల నిరసించు జవసంపదయు, సివంగి ప్రభృతి మృగంబుగంబుల గర్వం బగర్వంబు గావించునంతటి ప్రతాపమును నిఖిలజంతు ప్రాణోపహారంబగు గోదండంబును గలిగి నాథ నాథుఁడను గిరాతుఁ డధీశ్వరుఁడై యుండెను.

సీ. తన విక్రమక్రమ ♦ దర్పంబు హర్యక్ష
    శిక్షావిచక్షణా ♦ క్షీణగరిమ
  తన బాహుబలము కాం ♦ తార దంతావళ
    దయితానవీనవై ♦ ధవ్యకరము
  తనజవంబు కురంగ ♦ దంపతీపుంజాజ
    వంజవభంజనా ♦ ఖంజయశము
  తనప్రతాపము మృగా ♦ దన సార్వభౌమ దు
    ర్వార గర్వాపహా ♦ దారుణంబు
తే. గాఁగ నానామృగ ప్రాణ ♦ గంధవాహ
  దండ శూలేంద్రి నారాచ ♦ బృందవర్ష
  కంధరోద్దండ కోదండ ♦ కరుఁడు మించె
  నాథనాథుం డరణ్యభూ ♦ నాథుఁ డగుచు.

ఆతఁడు జన్మచేఁ గిరాతుఁడయ్యు సురూప విభవ వితరణ మానములయందు మన్మథ కుబేర కర్ణ రాజరాజులఁ బోలి తనయశము నలుదెసల వ్యాపింప నలరారుచుండెను. మఱియు నాథనాథుని యాధిపత్యమున గిరాతులు రాజభక్తి ధౌరేయులును, కృతజ్ఞులును, సత్యవాదులును, పరదార పరధనచింతా విదూరులును, పరనిందా దూరులును, నిర్మత్సరులును, వితరణ శీలురును, బలాక్రమ సంపన్నులును, జితేంద్రియులు నై యుండి రాజునకుఁ జేదోడు వాఁదోడుగ నుండిరి. నాథనాథుఁడు తన కమిత సంపదయున్నను కులాగత ధర్మముల విడ నేరక పాటుటాకులనే కట్టుచు, వన్యధాన్యములనే మెసంగుచు గురువిందలనే హారములుగ వినియోగించుచుఁ బూఁదీఁగెటుయ్యేలల విహరించుచుఁ నజాతశత్రుఁడను బిరుదమును సముపార్జించి లోకాగ్రగణ్యుఁడై యుండెను. ఆతని రాజ్యకాలమున జనులు నిరోగులే కాని రోగులు లేరు. సత్యవాదులే కాని యసత్యవాదు లెందును లేరు. ధర్మనిరతులే కాని యధర్మపరులు కారు. రాజభక్తిపరులే కాని రాజభక్తి విదూరులు కారు. సత్కార్యాచరణ లాలసులే కాని యసత్కార్యపరులు కారు. వితరణ రణశాలురే కాని యాచకులు లేరుగదా? ఇంకను గ్రామమునకు దారిద్ర్యమే కదా? ఈతిబాధలకుఁ గరువే కదా! దరిద్రతా గుణమునందే దారిద్ర్యము కాని మఱియొండు చోట లేదుగదా! వేయేల! ప్రణయకలహములే కాని కల

హములులేవు. మఱియొక విశేష మా పత్తమునఁ గలదు. ఎటఁ జూచినను శివలింగములే యగపడును. ఎటువినినను శైవభాషణములే వినఁబడు. ఎటఁ దిరిగినను శివపూజాధురంధరులే యక్షిగతులగుదురు. ఇట్టి సంపద నలరారు నాథనాథుని గుణగణంబుల వాకొన నెవరు శక్తులు ?

—♦ తండె ♦—

ఇఁక సర్వగుణ సౌభాగ్యంబుల నాథనాథునకు సరియై రూపమున లక్ష్మీదేవిని, క్షమాగుణంబున ధరాకాంతను, పాతివ్రత్యమున సీతామతల్లిని, భక్తిని గాత్యాయనీ దేవిని బోలి సావిత్రీ, దమయంతీ,ప్రభృతి మానవతీలలామల నీషు యమునను సరకుఁగొనక తండెయను నామంబునఁ బరగుచు "తండె" నాథనాథుని యర్ధాంగిలక్ష్మియై యాతని సర్వవిధంబుల సంతోషపఱచుచుండెను. పురుషులకు యుక్తమైన కళత్రముండిన నంతకంటె నెక్కుడుభాగ్యము లోకమున వేరొకటి యుండునే? దాంపత్య విషయమున మహాకవియగు భవభూతి

"అద్వైతం సుఖదుఃఖయోరనుగతం సర్వాస్వవస్థాసుయ |
ద్విశ్రామోహృదయస్యయత్రజరసాయస్మిన్నహార్యోరసః |
కాలేనావరణాత్యయాత్పరిణతే యత్ప్రేమసారేస్థితం |
భద్రంతస్యసుమానుషస్యకథమప్యేకం హితత్ప్రార్థ్యతే"

చెప్పినచొప్పు నాథనాథునియందే సార్థకమగుచున్నది. నాథనాథుఁడు తండెంగూడి యమితోపభోగంబుల నందుచుండ

నీశ్వరానుగ్రహంబునఁ దండె యంతర్వత్నియయ్యెను. అంత నాథనాథుఁ డమితానంద పరవశుఁడై పుత్రముఖ దిదృక్షు దినంబులు గడపుచుండె. తండె నిజోదరమున వృద్ధిఁజెందుచున్న బాలుని గుధిగణంబులఁ దెల్పెడు కరణి సింహవ్యాఘ్రములఁ జంపుటకును, సువర్ణముఖీసైకతంబుల హరునిఁ బూజించుటకును, బుక్కిట జలంబుల నుమానాథుని స్నానముఁ జేయించుటకును, గిటిమాంసఖండంబులఁ దొప్పలఁబెట్టి కాటిఱేని కర్పించుటకును, నయనోత్పలంబులఁ గరళకంఠునిఁ బూజించుటకును, జింతించుచుఁ బ్రొద్దులు సలుపుచుండెను. ఇటుల దినంబులఁ గడపుచుఁ దండె గర్భభారాలసయై గృహకృత్యములఁ జూచుటకును, బెంపుడు చిల్కకుఁ బల్కులు సెప్పుటకును, భూషణంబుల ధరించుటకును, నసమర్థయైయుండె. చెంచెతలు కమరాణికిఁ బ్రసవసమయ మాసన్నమగుడు ససంభ్రమహృదయారవిందలై తగుయత్నములం జేసి యామెను బ్రసవోచిత ప్రదేశమున నుంచిరి. అంతనామె యొక శుభదివసంబున శుభలక్షణోపేతుం గుమారుం గనియె. తోడనే పౌరకాంతలు నాభిచ్ఛేదముం జేసి నీళ్ళార్చి యాముదముంబట్టి పాన్పుపైఁ బవ్వళింపఁజేసిరి. మఱియుఁ బురిటింట శిశువునకు రక్షగా నందందుఁ గొన్ని యోషధులనుంచి తమఱేని కా శుభవార్తఁ దెలియఁ జేయ నాథనాథుఁ డానందాబ్ధి నోలలాడుచు గులాచారము ననుసరించి గొప్పయుత్సవమును జేసి సర్వవిధంబులఁ దిన్నగనుండు

టం జేసితిన్నఁడను నామంబిడెను. పిమ్మట దాదులాతని నిరక్షించుచుండ బాలుఁడు క్రమక్రమముగ నభివృద్ధిఁ జెందుచుఁ దనకుఁగల శివభక్తిని జూపుచు నడుగిడసాగెను. తలిదండ్రులా బాలుని సంపూర్ణవాత్సల్యమునఁ జూచుచుండ బాలుఁడు ముద్దులొలుకు పలుకులఁ బలుక నారంభించెను.

—♦ తిన్నని శైశవము. ♦—

తిన్నఁడు దినదినాభివృద్ధి నందుచు ముద్దులొలుకుఁ బలుకుల, గజ్జలందియలు మ్రోయు నడకలఁ దలిదండ్రుల కానందముఁ గలుగఁ జేయుచు వారి యుత్సంగముల స్వగాత్రమాలిన్యముచే మాగుడుపడఁ జేయుచుండెను. లోకమునఁ బుత్త్రులెట్టివారైనను దలిదండ్రులు వారిని గారాబమునఁ జూచుట స్వభావమే కదా? అట్టిసన్నివేశమునఁ దిన్నని సురూపసంపదయుఁ, జిన్నతనంపుఁ జేష్టలును, బరుల హృదయములనే యాకర్షించుచుండఁ దలిదండ్రుల హృదయముల నాకర్షించు ననుటలో నతిశయోక్తి యుండునే? మఱియుఁ దిన్నఁడు పరంపరాభివృద్ధి నొందుకొలఁది నాతని శివభక్తియుఁ, బ్రజల కాతనియెడ ననురాగమును, దలిదండ్రులకుఁ బుత్త్రవాత్సల్యమును, భృత్యజనుల కాతనియెడ భక్తియు వృద్ధి కాఁజొచ్చినవి. ఆడింభకుఁ డనుదినము తనతోడి బాలురఁ గూడి వనములకేగి యటఁగల సత్త్వంబుల సంహరించి వానిని గాల్చి కాళేశ్రిని కర్పించుచు మిగిలిన వానిని సంగడీండ్రను గలిసి భుజించుచుఁ

దత్ప్రాంత సైకతంబుల స్వజాతి సామాన్యములగు నాటల నాడుచుఁ బాడుచుఁ దాను రాజనియు బాలురు తన్ను సేవించు భృత్యులనియు నితరుల వివాదములఁ దాను దీర్చుననియుఁ జెప్పుచు నడవుల స్వైర సంచారములఁ జేయుచు సాయంతనమగుడుఁ బరివారమునుగూడి యింటికి వచ్చుచుండెడి వాఁడు. పురజనులందఱును దిన్నని బాల్యమున, నాతని గుణగణంబులను, గడుంగడుఁ బ్రశంసించుచు నాథనాథుని సమీపించి "దేవా! కుమారుండు బాల్యమున దినదినాభివృద్ధి నందుచున్నాఁడు. ఇంకను సర్వజన రంజకుఁడై యుండి యే దుండగములును లేక సర్వజనానురాగమునకుఁ బాత్త్రుఁడైనాఁడు. ఇట్టి సురూపసంపదయుఁ, బ్రశంసనీయ గుణగణంబులును, మీ కొమరుని యందే చూచినారముగాని మఱియెందేనిఁ గనివిని యెఱుంగుదుమే? ఇఁక దేవర యుపేక్షింపక తగు గురువుల నియమించి పిల్లవానికి విద్యను జెప్పించి యచిర కాలములోనే ప్రజాపరిపాలనా దక్షునిగఁ జేయ వేడుచున్నారము. మఱియుఁ దిన్నఁ డెపుడు రాజై మమ్ముల మీపోల్కిఁ బాలించునా యని మేమా బాల గోపాలము చాతకంబులంబుదంబునుగోరు చందానఁ గోరుచున్నారము. దేవా! ఇదియ మావిన్నపము. ఇఁక దేవరచిత్తము మాభాగ్యము" అనివిన్నవించి వినమిత గాత్రులై దండప్రణామంబుల నాచరించి సెలవుం దీసికొని పోయిరి. తోడనే నాథనాథుఁడు తంజెను సమీపించి తిన్నని

గూర్చి ప్రజలకుఁ గల యభిప్రాయమును జెప్పి యామెను సంతుష్టిపఱచెను. తండ్రియుఁ దిన్నని సురూప సుగుణ సంపదకును బ్రజలకుఁ దిన్ననిపైఁగల యనురాగమునకును, మిక్కిలి సంతసించి ప్రజలవలె నామెయుఁ దనూజుని విద్యాపారంగతునిఁ జేసి రాజ్యభారవహనక్షమునిగఁ జేయ వేడెను.

—♦ తిన్నని విద్యాభ్యాసము ♦—

నాధనాధుఁడు ప్రజలయొక్కయు, భార్యయొక్కయు మనోరథములను గనుఁగొని యమితానందము నందినాఁడు. భీష్ముఁడు పార్థునిఁ వీరాధివీరునిఁ జేయ ద్రోణుని గురువుగ నియమించిన రీతి నిజసుతుని వీరాధివీరునిఁ జేయంగోరి చతురుండగు గురువు నొకని నియమించి యాతని సమీపమునఁ దిన్నని వీడెను. వెంటనే తిన్నఁడు శ్రీరామచంద్రమూర్తికిని వశిష్టఋషిచంద్రునకును గల సంబంధమిట్టిద యని చెప్పుటకు గావలయు ననుదినము పాదచారియయి గురుని సమీపించి యాతని యభిప్రాయము ననుసరించి యిసుమంతయేని రాకొమరుఁడను రాజసము లేక గురుశుశ్రూషారతుఁడై తలిదండ్రులను మఱచి తదేకనిష్ఠ ధనుర్విద్య నేర్చుకొనుచుండెను. గురుఁడు తనయెడఁ దిన్ననికిఁ గల భక్తికి నానందించి యాతఁడొనర్చు సపర్యలకెంతయు ముదంబందుచు ద్రోణుఁడు నరునకువలె ధనుర్విద్యా మర్మంబులఁ జెప్పి వీరాధివీరునిగఁ జేసెను. తిన్నఁడభ్యస్త విద్యాకుశలుఁడై నాఁడు గంగాతీర

మునఁ గర్ణుఁడు దనయస్త్ర విద్యాకుశలమును స్వయముగఁ బరీక్షించుకొనినటులఁ దానును సువర్ణముఖీ ప్రాంతమును జేరి యందలి సైకతంబుల సింహవ్యాఘ్రాదులఁ గొట్టుచు నింగి చరించు ఖగంబును ధరసంచరించు మృగంబును నేకలక్ష్యంబుననే కొట్టుచుండ గురువును బరిజనులు నచ్చెరువందుచు తిన్నఁడీశ్వరాంశంబున జన్మించెననియు లేనిచో మొఱకులగుఁ దలిదండ్రులకిట్టి ధనుర్విద్యాకుశలుఁడును, శివభక్తిపరుఁడును, గలుగుటదుర్లభమని తమలోఁ దామనుకొనుచుండిరి. కిరాతడింభకుఁడు గురునియు, జనులయుననుగ్రహపాత్రుండై తనవిద్యాచాతుర్యమునుజూపుచు జనకులనానందాబ్ధినోలలాడించుచుండెను. తల్లిదండ్రులు తమ భాగధేయంబులకు నానందించుచుండిరి.

—♦ జాతర ♦—

అంత గిరాతులు తిన్నని విద్యాసంపదను నాధనాథునకుఁ జెప్పనెంచి యాతని సమీపించి వినమితగాత్రులై "దేవా భవత్సూనుం డధీత ధనుర్విద్యా విశారదుఁడై యౌవనదశయందుఁ బ్రవేశించెను. దేవర పుత్రుఁడు పరంపరాభివృద్ధి నందిన కొలఁది నాతని గుణగణంబులు నభివృద్ధికిం జొచ్చినవి. మేమేమో చెప్పుచున్నామని దేవర తలంపవలదు. మీతిన్నఁడు పరదారలఁ దల్లులమాడ్కిఁ జూచుచుండు, పరధనంబుల విషతుల్యముగఁ బరిగణించు. ఆత్మస్తుతిపరాఙ్ముఖుఁడును, బరనిందావిదూరుఁడును, నైయొప్పుచున్నాఁడు. పెద్దలఁ

జూచెనేని యనవరతము వారిపదకంజంబులనే సేవింపయత్నించు చుండు. పరులగుణంబులనే సదా కీర్తించుచుండు. దీనులం బుత్త్రులకరణిఁ బోషించుచుండు. కేళి సల్పుటకైనను సత్యము వీడఁడుగదా? స్వప్నమందైనను శివనామస్మరణమును మానఁడు గదా? శివభక్తులను గనిన మీఁదుతుఁడు మైమఱచి వారిం గూడి శివమహాత్మ్యమును గీర్తించుచుండును. నదీప్రాంతముల గూడ శివలింగములఁ బ్రతిష్ఠింపఁ జూచును. తానేసిన మృగ గణంబుల శివునికర్పింపఁజూచును. ఆటలయందును, బాటల యందును శివునిఁ గూర్చియే ముచ్చటించుచుండును. వేయేల! మాతిన్నఁడు పరోపకారబుద్ధి, శిష్టజనసేవ, ఖలశిక్షణ మున్నగు వానికి బెట్టనికోటయై యొప్పుచున్నవాఁడు. ఏలిక కరుణించి యింకఁ దిన్న నభిషిక్తునిఁజేసి కాటితేనిపూజకనుపుఁ"డని విన్నవించిరి.

నాథనాథుఁడు తన పరిజనులవలనఁ దిన్ననివిద్యావినయ వివేకాదులఁ దెలిసికొని మనమున నానందించి కాటేశ్రీ పూజకు వలయు సంభారముల సేకరింపఁ జాటింపుఁడని నిజ పరివారమున కాజ్ఞాపించెను. తోడనే ససంభ్రమహృదయులై కిరాతులు పట్టణంబంతయుఁ గాటితేనిజాతర మరునాటి మంగళ వారమని చాటిరి. పౌరకాంతలా వార్తను విని యమి తానంద వివశలై తమతమ గృహంబుల [illegible]చితంబుగ నలంకరించి పచ్చకస్తురి, జవ్వాది, యడవి[illegible] బూవులు,

మున్నగునవి స్వగాత్రంబుల విలసిల్లుచుండఁ బరిశుద్ధంబుగ వార్చిన నివ్వరి బియ్యంపు భాండంబులును, జమరీమృగంబుల పాలకనువగు గుమకుంభాల పాయస భాండంబులును, గీచక తండులంబులఁ గొట్టి పిండిచేసి యావించిన కుడుముల గూనలును, బాగుగ నుడికిన యాకుఁగూరలును, గమ్మవాసనల వాసించుఁ గాయగూరలును, బలువిధ మాంసభాండంబులును, కప్పు, తాడి, గిజుకతాడి, తండులంబులఁగలుగుమద్యకలశంబులును, గంపలఁ గావిళ్లఁ బెట్టి పట్టుకొని కాటిరాజునకు బలి నఱుకుటకై వలయుఁ గానమృగంబులను సంపాదించి కరతాళ ధ్వనులును, వీణాస్వనుల మేళవించి షడ్జమ స్వరంబునఁ బాడు చెంచెతల గానరవంబులును, గొమ్ములనూదుఁ జెంచులకోలాహలంబులును, జెలంగ మహావిభవంబున కాటిరాజు గుడికిఁ బోయిరి.

—♦ తిన్నఁడుమాకాంతుని బూజించుట ♦—

అంత నాథనాథుఁడును దండెయును గూడ నేగి యందొకదినముండి మరునటి దినంబున నటనుండు సెలయేట స్నానమాడి ధౌతవస్త్రపరిధానులై చతురలంకారములం దాల్చి ముదంబునఁ బుత్త్రునిరావించి యాతని కభ్యంగస్నానముం జేయించి విభూతిస్నానంబును, వనమాలికావలయంబును బెట్టి కాకపక్షంబుల బిసకాండంబులం జుట్టి సహజంబులగు భూషణంబులు [illegible]ట్టి బూజసేయుంబంపి కుమారుని యువరాజ

సౌష్టవంబును, నాతని నడకలను, నాతఁడు సేయు శివపూజను జూడ నువ్విళ్లూరుచు వెనుకనడువఁ దిన్నఁ డనన్యసామాన్య రూపశోభా విరాజమానుఁడై విల్లునమ్ములు పూని తలిదండ్రుల మనంబుల కానంద మంకురింప శివాలయముం బ్రవేశించి శివానాథుని సమీప్యమున ధనురాది సాధనములవీడి రక్త సుమంబుల, రక్తచందంబున, నివ్వరిప్రాలఁ, గుగ్గిలంపుఁబొగ, బునుగుజాదు ప్రభృతి సుగంధద్రవ్యంబుల, జ్యోతుల, బలు విధోపచారంబులఁ గానుకలఁ గిరాతులు తన్ను సేవించుచుండ నుమానాథుని బూజించి జనకులంగలిసి బలినిచ్చి భక్తి విశేషంబు మెఱయ ననేక విధంబులం బ్రణుతించి శబరులఁ గూడి యానందంబున నన్నపానంబులఁ దనియుచుండె. ఆ సమయంబునఁ జెంచెతలు తమకాదినంబు పండుగదినంబౌటఁ దాము దెచ్చిన మద్యభాండంబులఁగల మద్యమును నిజనాథులతో సేవించి యుపహార భాండంబులఁగల పలువిధ భక్ష్యంబుల నాపోవమెక్కుచు నొకళ్లొకళ్ళపై బడుచు నొడలెఱుంగని వారును, వారువీరనక తలపడి కొట్టుకొనుచు స్త్రీపుంవచ్ఛేదంబులఁ బాటింపక యాడుచుఁ బాడుచు నిద్రించువారును లేచి మద్యభాండంబుల వెదకుచుఁ బలువిధములఁ గ్రీడించువారునై యుండ నాథనాథుండును, దండెయునుదమపరివారము సేయు కోలాహలంబునకెంతయు మనంబున నానందించి తామందందు విహరించుచుండ శబరపుంబోండ్లమాడ్కి తానునునిజనాథునిఁ

గలిసి విహరించు వేడుక నపరదిక్కాంత యలంకరించుకొని ఁదమ్మనుటచేఁ గావలయుఁ బద్మబాంధవుఁడు నిజనాయికం గూడనేగె. పాపము! ప్రబలశత్రుబాధి కోడి మొటనో డాగి యుండిన తమస్సంతతి యిపుడు తన కను వగుటంబట్టి రానున్న యాపదకై యించుకేనియుఁ బ్రతీకారమును జింతింపక తోడ్తో నన్ని దిశల వ్యాపించె. జారచోరులును దమకు సమయము చిక్కుటంజేసి స్వవ్యాపారముల జక్కబెట్టుకొనుటకై బయలుదేరిరి. చిరకాలమునుండి తన విరహంబునఁ గుందుఁ గుముదంబులు మోదంబునందుచుండఁగను, జారచోరులు దమ గుండెలు ఝల్లుమన నెందేని బాఱుచుండఁగను, విరహిజనులు తన్ను నిందించుచుండఁగను, రజనీనాథుఁడరుదెంచె. ఆ సన్నివేశమున మద్యపానంబున నొడలెఱుంగక వివశులై పడియున్న శబరదంపతులు శీతకిరణ సముదాయము తమ మీఁదఁబడ లేచి యింకను బడియుండిన వారిని లేపుచుఁ దమతమ సరకులఁ గైకొని ప్రయాణోన్ముఖులై యుండఁదిన్నఁడి మొదలు కానలఁగల ఘోరసత్వంబుల ఖండింపఁగలాఁడని తెలుపు వార్తాహరుని మాడ్కి వేఁగుజుక్క యరుగుఁదెంచె. తోడనే నిజనాయికతోడితని విచారించి తిన్నఁ డీరీతి మిమ్ము ముందు పరిశపింపఁజేయఁ గలఁడని దుష్టసత్త్వంబులకుఁ జెప్పుటకో యనునట్లువాఁడీకిరణంబుల మున్నిడుకొని పద్మబాంధవుఁ డుదయాద్రి నలంకరించెను. ఆసమయంబునకె నాథనాథుఁడు పరివారముతోడ బురికేగి

తిన్నఁడు.

మూఁడవప్రకరణము.

తిన్నని నిద్ర.

తిన్నఁడా సన్నేశ్వరసాయుజ్య సామ్రాజ్య ధురంధరుండై యొక సాలవృక్షచ్ఛాయనాశ్రయించి విశ్రమించియుండ శుభావహమై యాతని కనుదమ్ముల నిద్రాదేవి యాశ్రయించె. కిరాతకుమారుండు నిద్రాముద్రిత లోచనుఁడై యొడలెఱుంగక స్వగాత్రసుఖంబునైన సరకుఁగొనక కఠినశిలాతలంబుల నీశ్వరధ్యాన పరవశుఁడై పరుండియుండెను. ఆ సమయంబున నాతఁడనన్యసామాన్యమగు స్వప్నసుఖంబు నందుచుండ నొక దివ్యపురుషుఁడు నిర్వ్యాజ కరుణా కటాక్షంబున నాతనికి సాక్షాత్కరించెను.

మ. "ఒడలెందెల్ల విభూతిపూఁత పులితో ♦ లోడ్డాణమల్లాడు కెం
జడ లాత్మైకవిచార నిశ్చలదృగ ♦ బ్జాతంబుల చ్చైనక

చ్చడ మున్సంబునరుండమాలగళదే ♦ శస్తావుంగ్రాలఁగా
నొడయండొక్కరుఁడక్షమాలికలలో ♦ నుద్యత్త్రిశూలపాణియై.

తోడనే తిన్నఁడు దిగ్భ్రమఁజెంది యూరకుండ దివ్యపురుషుఁడాతనితో "వత్సా! నీ వవివేకివలె నిట నేలఁ దిరుగుచున్నావు? దీన నీకేమి లాభమున్నది? ఇదియా నీ భక్తిపారవశ్యము? చిన్ననాటనుండియు హరసాన్నిధ్యమును గోరు నీవు చేయవలసిన పనియా యిది? ఇఁకనైన బాగుపడఁగోరుదువేని నాబుద్ధివినియిహపర సాధకుండును, వటమూలాశ్రితుండును దాసముం గొంగుబసిండియు, గట్టివిలుతుఁడును, యోగిజనదుర్లభుఁడును, నగు గిరిజాజాని సువర్ణముఖీప్రాంతారణ్యముల వసించుచుండు నాతని సేవింపు"మని చెప్పి యంతర్హితుఁడయ్యె. అంత నొడలుగదలఁ దిన్నఁడు మేల్కని నలుగడలఁ గలయఁ జూచుచు నచ్చెరువందుచుండెను.

కోలము వీడివచ్చుట.

ఆసమయంబున శబరులు సింహవ్యాఘ్రాదులం జంపుచు నింకను గొన్నింటిని వలలంబడరొప్పుచుఁ గోలాహలముం జేయుచుండ నేకలంబొకటి వారిచేఁ దరుమంబడి వలంజిక్కియు, వల త్రాళ్లంద్రెంపి నాఁడు హిరణ్యాక్షుని సంహరించుటకై యవతరించిన విష్ణువు ననుకరించి యడ్డువచ్చిన సారమేయంబుల నిజ

యహార్ముఖోచిత కృత్యంబులఁ గావించుకొని నిజసుతుని వేఁటకుఁ బంపు వేడుక తనమనంబునఁ దూఁగాడుచుండఁ దగు పరివారంబుల నయ్యైక్రసాధనంబులఁ బట్టుకొని 'తిన్నని వెంటఁబో నాజ్ఞనొసంగి సింగపుఁగోదమలనేని యవలీలఁ బరిమార్పఁగల వేఁటకుక్కల నిచ్చి నిజసుతునిఁ గానకంపెను.

—♦ తిన్నని వేఁట. ♦—

తిన్నఁడా యాయిమృగయాసాధనంబులఁ గొని శబరులు తన్ననుసరించి రా నడవి కేగి మృగకుల సంయుతంబగు వేంకటాచలమువంకం డెంకి వెట్టుకొనియుండి విక్రమించి తెరచేటను మృగంబుల నొకనాఁడు కొట్టుచు సారమేయంబుల సహాయమున స్తబ్ధరోమంబుల బీచంబణంచుచు నొకసారి వలలనేసి పులుఁగులఁ బట్టుచు మఱియొకతూఱి డేగ, మంగి, సివంగి, యిట్టిమున్నగు వేఁటల యెదనెత్తెంగి యాయాజంతువుల సంహరించుచు నిజపరిచరానీతంబులగు మృగంబుల కెద సంతసించుచు నిజబాహుబలంబున సంహరింపఁబడిన పులుల, సింగపుగోదమల, దుప్పుల, సివంగుల, లేళ్ళ, జమరీమృగంబుల, నవ్వారిగ దండ్రి కుపాయనంబుగఁ బంపె. మఱియు భక్తిపారవశ్యంబున ముందువడిన మెకమునుగొని దానిని గాల్చి యుత్తానాథున కర్పించి క్రొవ్విన పందులఁ గమ్మగగాల్చి పరిజనుతేఁదానొక జువ్వివృక్షచ్ఛాయ నాశ్రయించి పరిజనులతో స్వేచ్ఛగ భుజింప మొదలిడెను. పరిజనులు తత్రస్థశిలలఁ, బర్ణంబులఁ, బువ్వాల్వలతల,

నాసనంబులుగఁ జేకొని తమతేని మున్నిడుకొని యనుదినంబును స్తబ్ధరోమంబుల మాసంబును గుత్తుక బంటిగ మెసంగుచు నా యాయి కొండలఁ గల మృగకులంబుల సంహరించుచుఁ దిన్నని మనంబునకు ముదంబును గలుగఁ జేయుచుండిరి. తిన్నఁడు తన్ను పరివారము సేవింప భృత్యుల మృగయాకౌశలమునకును, దనచేఁగొట్టఁబడి కుప్పకుప్పలుగఁ బడిన మృగకులంబులకును, మనంబున ఘనంబగు నానందంబునుబొంది యింకను దృప్తిఁజెందక కానల వెదకి మృగకులంబుల ధ్వంసమును గావించుచు శ్రాంతిఁజెందినవాఁడై యొండొక తావున శ్రమాపనోదముఁ గావించుచుండె. అత్తఱి మృగయులు మాటులుగట్టి తాము పన్నిన వలల మృగంబులు వడుటకై యందందుఁ గోలాహలముం జేయుచుఁ జిక్కిన వానిని జంపి చొరనున్న మృగంబుల నేర్పునఁ జంపుచుఁ గానల మృగశూన్యములుగఁ జేయుచుండిరి.

రెండవప్రకరణము సమాప్తము.

దంష్ట్రలఁగొట్టుచు నా జేటకస్త్రలోల్లం ఘనమాచరించి వ్యాధుల యత్నముల విఫలములం జేయుచు ఘుర్ఘురధ్వనుల దిశలు మాఱు మ్రోయుంగ నెందేనిఁబరువిడుచుండె. అంతఁ దిన్నఁడు తాఁగనిన స్వప్నమునకై యాలోచించుచుండ మృగయులకోలాహలంబులును, వరాహ ఘుర్ఘురధ్వనులును, దనుఁ బ్రబోధింప లేచి కాసెబిగించి ధనుర్బాణంబులధరించి వలలఁదప్పించుకొని పోవు వరాహమును దఱుముచుఁబరువిడనారంభించెను. పందియు, దన్ననుసరించి వచ్చుచుండిన కిరాత కుమారునకు దొరకకుండ నాతనిఁబలువిధంబులఁద్రిప్పి యొకచో శ్రాంతిఁ జెందిన దానివలె డాఁగి కిరాతుఁడు సమీపించియే యసమకట్టుఁడుఁ బఱవిడుచు నొకచో నిలిచి రమ్మని పిలుచుదానివలె నటించుచు నాతఁడు పరువిడినఁ దానునుఁ బరువిడుచు, నిలిచిన నిలుచుచు, నలసిన నలసినట్లగపడుచు, నేయంజూచినఁ బఱువిడుచుఁ దాను మాయా వరాహమను బుద్ధిని గలుగఁజేయ నజ్ఞానుఁడగుఁ జెంచుకొమరుఁడు దానిని సామాన్య వరాహముగ నెంచి యది దొరకమింజేసి రోషక్రోధంబులు ముప్పిరిగొన దాని నేయ సమకట్టి తొల్లింటి జవంబున లెక్కుడు జవంబుతోఁ బరువిడఁజొచ్చెను. కోలము తిన్నఁడు విసివి తన్న వీడమికి నెద నానందించుచు నడవులనుండి యడవులకుఁ ద్రిప్పుచుఁ దుదకు సువర్ణముఖీ ప్రాంతారణ్యమున జువ్వినీడఁగల ఈశ్వర లింగమును సమీపించి యటఁ దాను దిరోహితమయ్యెను.

—♦ తిన్నఁడు శివలింగముం జూచుట ♦—

చెంచు కొమరుఁడు దనకు వరాహము పట్టువడమికిని శరీరాయాసమునకును మిగుల విచారించుచు నందందుఁ జరించుచు, ఘోరకాంతారముల నద్వితీయుఁడై ప్రవేశించెను. అందుఁ బలువిధంబులగు వృక్షంబులు సుమఫలభారానతములై కుమారకిరాతునిసవినయంబుగ నెమరొక్కని స్వపల్లవకరములచే నాతనినిఁ బిలుచుచు, ననిర్వర్ణనీయమగుఁ దమ సుమసౌరభమ్ముఁ బూజ సల్పుచు, నీశ్వరభక్తుఁ డగుటం జేసి యాతనికి బరిపక్వ ఫలంబుల నాపోవ మొసంగ నొసంగుచు, మృగయాశ్రాంతుఁ డగుటం జేసి సుఖనిద్రఁ జెందఁ బూపాన్పుల రచించుచు నమితంబుగ గారవించుచుండినవో యనునటుల నుండినవి. తిన్నఁ డా యరణ్య సంపదకు మనంబున మోదంబునందుచుఁ దరుషండ ధాటికలఁగల పులుఁగుల యింపుగులుకు పల్కులు కర్ణరసాయనంబుగ నుండఁగను, సార్థకనాముఁడై పవమానుఁడు వాసనల వెదఁజల్లు పిల్లవాయువుల నలుదెసల వెదఁజల్లుచుండఁగను, హరసాన్నిధ్య ప్రభావంబున మృగీగణంబులు వీతభయంబులై స్వైరవిహారములఁ జేయుచుండఁగను, మేలుకట్లు కట్టినటులఁ దరువుల నల్లిబిల్లిగ నల్లుకొనియున్న నికుంజపుంజములు నేత్రంబుల కపూర్వపర్వంబులఁ గలుగజేయుచుండఁగను, రత్నకంబళము పఱచినట్లుగనుండు పచ్చికబయళ్ళ శకుంతరుతంబుల వినుచు, నమితానందంబున సంచరించుచుండె.

అంత ననతిదూరంబున నిర్మలతరవారిపూరంబును, సారస కల్హారకుముదాళీ రవశోభితంబును, రాజహంస విరాజమానంబును, బథికజనపరిశ్రాంత్యపనోదకంబును, మునిజనగాత్రదూషితంబును, నై మద్దెలమ్రోఁతల ననుకరించు నలలఁ జెన్నొందు సువర్ణముఖిం జూచి ముదితుఁడై యం దవగాహనముం జేసి తత్సైకతంబుల నాసీనుఁడై కొండొక తడవునకుఁ దత్సమీప మున్న దీర్ఘతర శాఖోపశోభితంబగు నొక జువ్వివృక్షముం జూచి దానిని సమీపించెను. అప్పుడు తాను వరాహమునకై పడిన యాయాసమును, స్ఫురిత స్వప్నవృత్తాంతుఁడై సార్థకముగను, వరాహము తన్నలయించుట యీశ్వర మాయగను దలఁచి యుత్తరు మూలాగ్రంబునఁ

శా॥ "సంతోషంబునఁ గాంచెఁ దిన్నఁడు సమస్తవ్యాపకానంతవే
దంతస్థాపిత చిన్మయాంగమున విద్యాధ్వాంత సంతాన సం
క్రాంతస్వాంత నిశాంత జంతు సుఖమార్గ ప్రాపకాభంగ రు
క్కాంతాపాంగము దివ్యలింగము వివిక్తధ్యేయ నిర్లింగమున్.

జూచి తా స్వప్నమునఁ గనిన దివ్యపురుషుఁడు వాఁడే యనియు, నాతఁడు వరాహ రూపంబునఁ దన్ను స్వసన్నిధిం బొందించె ననియు, నాటితోఁ దన కీశ్వరసాయుజ్య సామ్రాజ్య సుఖము దొరకెననియు నెంచి కడుంగడు సంతసించి కండళిత గాత్రుండును, సుదిత బాష్ప సంకలిత కపోలుండును, గద్గద కంఠుండును నై యా మహాలింగమునకు భక్తియుక్తంబుగ దండప్రణామంబుల నాచరించి నిర్విచార మనస్కుఁడై యా లింగమున కభిముఖముగ నిలువంబడియుండె.

మూఁడవ ప్రకరణము సమాప్తము.

తిన్నఁడు.

నాలవప్రకరణము.

—♦ తిన్నఁ డీశ్వరు నుఁడుమూరికిఁ బిలుచుట ♦—

తిన్నఁడు కడుబత్తితో శివలింగాభిముఖుఁడై నిలిచి "ఓ లింగమా! సింహ వ్యాఘ్రాది మృగసంకులంబగు నీకొండ తరి నిలు నేలఁగట్టితివి? ఈ జువ్వినీడ నేయాస నాశ్రయించితివి? మఱియు నీ యేటితరి నీవాకొన్న నీకన్నపానంబుల నిచ్చువా రెవరు? నీ విట నేల వసింపవలయును? నాయట్టి భక్తులు నీకుండ నీవిట్లిడుముల నంద నాయమే? లోకమున నీకెవరును భక్తులు లేకపోయిరా? వారు నీ విట నొంటి వసించుటకు సహించిరే? కట్టా! వారు నీకుఁ దగు వసతిం గల్పింపలేక పోయిరా? నీ వీకానల నెండకును, వర్షమునకును, శీతమునకును సహించి యాకలములఁ దిని మనుచుండ నీభక్తులు సుఖంబుగ నెట్లు మనుచున్నారు? లేక వారు నిన్నుఁ బిలిచినను నీ వీ మృగంబులు దోడుగా నిటనే యుండఁ దలచినాఁడవా

ఈ కాంతారమున నీ కెవ్వరైనను జుట్టంబులు గలరా ? నీ కిం దేదైన నీప్సితముగలదా ? నీ కేదియును లేనిచో నిటనే యుండ నెందుల కంగీకరించినాఁడవు ? వేయేల ? దేవా ! నీ విట నొంటరిగ నుండజాలవు. నాతో మా యుడుమూరి కడ్డుచెప్పక రమ్ము. నీవు వచ్చినఁ గొండల, గానలఁ దిరిగి క్రొవ్విన పందులను, లేళ్ళను, దుప్పులను, సంహరించి నేఁ దెచ్చెదను. వానిని మా చిన్నక్క, పెద్దక్కలు కమ్మగ వండి నీ కొసంగుదురు. అటులనే పిట్టలనుగూడ వండి పెట్టుదురు. కావున నాతోఁ దప్పక నీవు రమ్ము. అదియునుగాక శంకరా ! నీవు నాతో వచ్చితేని నివ్వరిప్రాలను, గునుగుంబ్రాలును, వెదురుం బ్రాలును, సవరపు మెకముల పాలును, నీకుఁ బాయసమున కద్వారిగ నిచ్చెద. నీకటఁ బుట్టతేనె, పెరతేనె, పుట్టజున్ను, తొఱ్ఱతేనె మున్నగువానిలో ముంచి జలజలపిండి పొక్కిరాలు మాంసపుముక్కలను గడుపార భుజింప నొసంగెద. సవాకవేళ వీనిని దిననిచో నేరేడు, నెలయూటి కొండ మామిడి, మున్నగు ఫలంబుల నారగింప నొసంగెద. నీకిటనిల్లు వాకిలియు లేదుగదా! చుట్టములుగూడ లేరే? చెలులు సున్నయేకదా! ఇల్లాలందువా! అదియు నగపడదే? కొడుకులైన నిటఁగనఁబడరే? ఏసుఖమును లేకుండ నీకిటనుండఁదరమే? శంకరా! మాయూరికి నామాటవినిరమ్ము. నీకట నేలోపమును లేకుండఁ జేయుచు, నేనీచరణ దాసుఁడనై యుందును.

శా॥ "ఇల్లో ముంగిలియో యనుంగుఁజెలులో
యేవారైనచుట్టంబులో
యిల్లాలో కొడుకో తరింపవశమే
యేపోడుములేక ? మా
పల్లెంగోరిన వెల్లనుంగలవు తె
ప్పల్గాఁగ నీకిచ్చెదన్
చెల్లంబోయిట నొంటి నుండకటు వి
చ్చేయంగదే లింగమా !"

నీకెప్పుడు దేనిని గోరినప్పుడ దానిని దెచ్చి యొసంగెద నీసేవకుఁ బలువుర చెంచెతల నప్పగించెద. నీవు నాయందు వాత్సల్యముం జూపుచేని రా ! లేనిచో నిను వీడి నేఁబోను. నీతోటిదే లోకమనుచు నెంచి నీకరుణను, మానంబును జూచెద. నీకెప్పుడు మనసు వచ్చిన నప్పుడ యిటనుండ మానుడు. నిన్నిపుడు నే నెందులకుఁ గష్టపెట్టవలయును ? నీచిత్తము వచ్చినటులఁ జేయు'' మని ప్రార్థించుచుండెను.

కిరాతుల విచారము

తిన్నఁడట్లు శివభక్తి పరవశుఁడై యొడలు తెలియక మధుపము మకరందము నాసించి పద్మమును వీడని చందాన నా యీశ్వర లింగము నాశ్రయించియుండ నటఁ గిరాతులు తిన్నఁడు వరాహము వెంటఁబోయి యెప్పటికిని రాకుండుటం

జేసి వచ్చినది యొంటి పందియనియు, నేమి యిక్కట్టు మూడెనో యనియు నెటఁ బోయెననియు, నేరీతి నెటఁ బాధ పడుచున్నాఁడో యనియు, విచారించి భయసంభ్రమాక్రాంత హృదయులై యాతని జాడఁ గనుఁగొన నెంచి నలువలంకులఁ గలయంజూచి యడుగుల జాడంబట్టి కొండలను, గానలను దాటి మొకటో శివలింగము నాశ్రయించుకొని యున్న తిన్ననిం గని ముదంబందుచు సమీపమునకుఁ బోయిరి. అటఁ దిన్నఁడు మైమఱచి తదేక ధ్యానమున నీశ్వర ప్రార్థనముఁ జేయుచుండె. ఎంతో సంతసమునఁ గిరాతులు తిన్నని సమీపించినను వాఁడు వారిఁ గన్నులారఁ గాంచకపోవుటం జేసి ఖిన్నులై వారు "అన్నా! తిన్న! నీ వొంటి పందినిఁ దరుముకొని వచ్చి యేమి యిడుమపాటు నందుచున్నావో యని మేము భయమును జెంది నిన్ను వెదకుచు వచ్చినారము. మే మెన్నియో బాధలనందుచుఁ గానలఁ దిరిగి తిరిగి యిటకు వచ్చినను, నీవు మాతో నేలమాటాడవు? మే మెంత దైన్యమును బొందినారమో యని యైన నాలోచింప వైతివిగా? నీ విటుల మాటాడకుండుటకుఁ గతం బెయ్యది? వేఁటలాడ నేతెంచి యింతదనుక ఘోరారణ్యముల మెలఁగుచుండఁ దలిదండ్రులింటఁ గోపింపకుండుదురే? నీ కేటి యీ వెఱ్ఱి? మే మేమన్నను బలుక వేల? అయ్యయో? మేము నీ కేమి యెగ్గు గావించినారము? నీవిటులఁ గఠినుఁడవై యుండ మే మీ మనఁ గలమా? మా కేటిదిక్కు? నీవు పలుకమింజేసి మా మనంబులు

మిగులఁ బరితపించుచున్నయవి. మా యెడ నీ కొకవేళఁ గోపము వచ్చినను నీ గాలికిఁ బసివట్టి మా ప్రయత్నముల నీటఁ గలిపి వేఁటకుక్కలు నిన్నుఁ జుట్టుముట్టి మహానందమునఁ దోఁకలాడించుచుండఁ జూడవేమి? వానిని జూడకపోవుటకుఁ బాపము నోరులేని జంతువులేమి చేసినవి? నీవు మమ్ముల దృణకణంబుల మాడ్కి సరకుఁ గొనక మా గతి యేమైనదియు నెఱుంగక యిట నొంటరివై యున్నాఁడవు. మేమును నీ జాడ నెఱుంగలేక యలయుచు సొలయుచు నిటకే తెంచితిమి. ఎట వేసిన వలలట నే యున్నవి. మృగములు వడుటకుఁ గ్రొత్తవలలను బన్నుటలేదు. ఇదివఱకుఁ గొట్టఁబడి చచ్చియుండిన మెకంబులఁ దేలేదు. విడివేఁట పిట్టలకు మేత పెట్టలేదు. ఇంతదనుక మృగయావిహారంబున శ్రమపడి యుండిన కిరాతుల కాయాస మొకకొంచెమైనను దీరుటలేదు. మెకంబులఁ గాల్చి యుమానాథుని సేవింపలేదు. కుక్కలకు, మేపుఁ గొనుటలేదు. మనము చేసిన పనులను దెలుపుచు బాహుబలంబునఁ జంపిన మెకంబులను దండ్రి కుపాయనముగఁ బంపుటయును లేదు. ఇటుల నుండినఁ దండ్రి కోపింపఁడా? విశేషించి ప్రభు సన్నిధిని మాకుఁ దలవంపు ఘటిల్లదా? సకల కార్యంబుల నప్రమత్తులమను మా ఖ్యాతి నీటఁ గలియదా? అయ్యయో! నీ విఁక మమ్ముఁ జీకాకుపెట్టక మా దుఃఖమును బోఁ జేసి మాతో రమ్ము. మఱియు నాయనా! తిన్న! నిను వీడిపో మా

మనసొగ్గదు. మీ తోఁబుట్టువులును, చెలులును, దలిదండ్రులును "మీరందఱును రా మాతిన్నఁ డింకను రాలేదేమి ? " యని యడుగ మే మేమని చెప్పఁగలారము ? మామేన నసువు లుండునే ? పురమున మా ప్రతిష్ఠ నిలువఁగలదా? చిన్నవాఁడ వగు నిన్ను వీడి మేము పురికిఁ బోవ మాకు నలువురిలోఁ దలవంపు ఘటిల్లదే ? మమ్మీరక యేల దిట్టించెదు ?

శా. "ఓతండ్రీ! నినుడించిపో మనసు మాకొక్కింతగానేర్చునే?
మీ తోఁబుట్టులుఁ దల్లిదండ్రులు చెలుల్ మీ రెల్లరే తేరఁగా
మాతిన్నండిపుడెందు బోయె ననినన్మాప్రాణములుండునే? రా
వే తిట్టింపక పల్లెలోన మనుదేవే వన్నియు న్వాసియున్."

కన్నారఁ దేరిమైనఁ జూడవేల ? నీవు రాకున్నచో మాకు జెప్పవలసిన బుద్ధిని జెప్పెదము. మేము పోయెదము. మే మీ కాన నీక నిముసమేని నుండఁజాలము." అనుచుఁ బలుకు పలుకుల నెట్టకేల కాలించి మెలనగ వంకురింపఁ బ్రసన్నుఁడై వారల కిట్లనియె.

—♦ తిన్నఁడు కిరాతులకు సెలవొసంగుట ♦—

చెంచులారా ! మీ రేల యూరక వాపోయెదరు ? యోగిజన దుర్లభమైన లింగము, తపోనిష్ఠా గరిష్ఠులై యెడవుల నాకళములఁ దిని మను ఋషి జనధ్యేయమైన లింగము,

స్వసుఖ పరాఙ్ముఖత నాత్మధ్యానాసక్తి కాముని జంపి జితేంద్రియత్వము వహించిన యీశ్వరలింగము, ముల్లోకముల బెచ్చు పెఱిఁగి పరులను సరకుఁగొనక లోకములఁ జీకాకుపఱచు నసురుల బీచం బణపఁ గొండను విల్లుగఁ జేకొనిన మహేశ్వర లింగము, ప్రాణము పోవునేమో యనియైనఁ జింతింపక హాలాహలముం గంఠమునఁ దాల్చిన మహాలింగము, దక్షాధ్వర ధ్వంసమును గావించి పేరు పొందిన లింగము. అపర్ణాదేవి తపము నకు హృదయమున గ[illegible]ము ముదంబంది యా పెంకు మాయావటురూపంబునఁ బ్రత్యక్షమైన లింగము, స్వవంశీయుల ముక్తికై నిద్రాహారముల విడి తప మాచరించిన భగీరథుని మనమలర వియద్వాహినిని మౌళిం దాల్చిన లింగము, కామినీ రూపమును గైకొనిన వెన్నుని మోహించి తనకుఁ గల శరీర సౌఖ్యమును జూపిన శివలింగము, గజాసురుని సంహరించి యాతనికి ముక్తి నొసంగిన దివ్యలింగము, కాశిని వసించుచు నొకనాఁడు భిక్షదొరకమికై యా మహేశ్వరుని [illegible]తనమును శపింప నుద్యుక్తుఁడగు వ్యాసునకును, వాని శి[illegible] జను ర్విధాహారముల నాపోవ నొసంగి కోపపరి[illegible]త్తుఁడగు వ్యాసుని గాశినుండి తఱిమిన హరలింగము, తన కోపవృత్తిఁ జేయ నెంచి దురహంకారుఁడై కైలాసమును బెకలించి స్వశక్తిని గోల్పోయి రోద నేయు గైకసీ పుత్రునకు సాక్షాత్కరించిన యుత్తమలింగము, భక్తులఁ గాపాడఁ దలఁచి యవత

రించిన లింగము, అనవరతము పితృకాననమున భూత భేతాళాదులు తోడుగా నివసించుచుఁ బుఱికె దండలు, భోగిభోగంబులు, గజచర్మము, మొదలగునవి తన్నలంకరింప నుమతో విహరించు లింగము, స్త్రీ విజితుఁ డనుటకు గంగాయమలకు స్వశిరోగాత్రముల నొసఁగిన యా భూతపతి లింగమునైన యీ లింగ మీ రీతి నే సుఖములును లేక క్షుత్పిపాసలకు లోనై యీ కానగల ఘాతుక మృగంబులు దోడుగా వసించుచున్నయది. ఈ మహాలింగమునకుఁ జేదోడువాదోడుగ నీ మేను గలంత కాలము నుండఁ దలఁచినాఁడను. మీ కీఁక నాతోఁ బని లేదు. మీ మీ విచారముల బోనాడి మీరు పురికిఁ బొండు. నే రాఁజాల. ఇది ముమ్మాటికి నిశ్చయము. ఈ మహామహుఁడు నా వెంట వచ్చెనేని నేను మీతో వచ్చెద. లేనిచో నేనును రాను. ఇది మొదలు గిరిజాజాని యెటనుండిన నటనే యుండువాఁడను గాని యాతని వీడి నిముషమేని మనఁ జాల. వేయేల! శబరులారా! నా కీ దైవమే చుట్టము. ఈ యుమాధవుఁడే నా జనకుఁడు. ఈయపర్ణాకళత్రుఁడే నాతల్లి. ఈగిరిజావల్లభుఁడే నా తోఁబుట్టువు. ఈగంగాధరుఁడే నాసంగడీఁడు. వీఁడే నాగురుఁడు. వీఁడే నానాథుఁడు. ఇంతకంటె లోకమున నాకు హితులుగాని చుట్టములుగాని లేరు. నాకీతఁడేతోడు. నేనీతనికిఁ దోడై యీ కాననుండఁ దలఁచినాఁడ. మీరిట నాకై యిడుమ పాటుఁ

జెందక నాసాంగత్యమును వీడిపొండు. నన్నిఁకఁ జీకాకుపఱుపక మీరు గదలి పురమునకుఁ బ్రయాణమై కదలుఁడు.

శా. "నాకుంజుట్టము తల్లిదండ్రులు చెలు ♦ ల్నాథుండు నీదైవమే
మీకిచ్చోఁ బనిలేదు కస్తిపడఁగా ♦ మీపల్లెకుం బొండు కా
రాకూరంబులు చేసినం గదలి నే ♦ రానిచ్చటం బ్రాణముల్
పోకార్తుం దుదినాదు వేలుపునకై ♦ బొంక న్నిజంబింతయున్.

నా యీ దైవమునకై యసువులనేని యర్పించువాఁడఁ గాని మీతో రానొల్ల. ఇది నానిశ్చయము. మీకు నిజముగ శక్తిగలదేని మీరీదైవమును నాతో నుడుమూరికివిచ్చేయుమని ప్రార్థింపుఁడు. స్వశరీర సుఖములనే యాసించితిరేని పొండు. మాతలిదండ్రుల నాకై వగవవలదని నుడువుఁడు. మీరీ మృగయా సాధనంబులఁ జేకొని పోయినఁ బొండు. లేనిచో నిట నుండిన నుండుఁడు నాకుమాత్రమిఁక నంతరాయములఁ గల్పింపఁ బోకుఁడు. సత్వరమ యిటనుండి పొండు" అని కిరాతులకు సెలవొసంగి తాను మఱల నీశ్వరుని ధ్యానించుచునుండె.

—♦ కిరాతులు తిన్నఁడు రామికి విచారించుట. ♦—

తిన్నఁడు తమ్ము సరకుసేయక పొండని చెప్పినందులకు మిగుల విచారించుచుఁ దిన్నని భక్తిసామర్థ్యములను, నీశ్వర ప్రభావమును, దాము కేవలము మొఱకు జనులగుటం జేసి తెలిసికొనలేక తమలో దామిట్లువగవం జొచ్చిరి. "అయ్యయో!

మనము చిక్కుదినాలనుండియు దిన్నఁడు మనలఁ గాపాడఁ గలఁడనియు, మనకిక నేబాధలు నుండవనియు, సకలసుఖములు జేకూరుననియు, నాబాలగోపాలము మనంబుల ఘనంబగు నానందముల బొందియుండ మన మనోరథంబుల మంటఁగలిపి యేద్రోహిలుమాలిన యాతని జేకొని కానలనుండఁ దలఁచి నాఁడుగా? కట్టా! ఇఁకఁ దిన్నని మనము ద్రిప్పి యుడుమూరికిఁ దోకొనివచ్చు మహామహులంగానమే? తిన్నఁడు సర్వ సుఖముల నందుచు నిపు డేరీతి నొంటి నుండఁగలఁడు? ఆహా! మన యీ ముద్దుతిన్నఁడు ఘోరకాంతారంబుల నే ఘాతుక మృగముల వాఁతఁ బడునోకదా! యాతికి దిక్కులేదని తాను దలఁచెనేకాని తనకు దిక్కులేదను విచారము వాని మనమున నిసుమంతయు లేదుగదా! సర్వజ్ఞుఁడని మన మెంచి యుబ్బిళ్లూరుచుండఁ దిన్నఁడు వెఱ్ఱి తిన్నఁడయ్యెనే? అమ్మమ్మ! తిన్నఁ డడవి నొంటి నుండెనని యే మోమున నాథనాథునకు వచింపఁగలము? తన ముద్దుతిన్నఁడు రామిం జేసి నాథనాథుఁ డిఁక నే రీతి మేనఁ బ్రాణంబుల నిలుపఁ గలఁడు? ఆతని దుఃఖము నిఁక నే రీతి మాన్పఁగలారము? తన ముద్దుపట్టి యొంటిఁ జరింప నిచ్చగించని నాథనాథుఁడు, లోకము ననవరతముఁ బ్రియతమమగు వస్తువు తనకు వేఱొండు లేమిం జేసి వెట్టి తిన్నని గాత్రమాలిన్యముచే స్వగాత్రమునకు మాలిన్యమును సంపాదించు నాథనాథుఁడు, సదా

తన యనుంగుఁ బుత్త్రుని ముద్దులొలుకుఁ బలుకుల జెంబుబున నానందించు నాథనాథుఁడు, సంప్రాప్త యౌవనుఁడగు నిజ సుతునికి రాజ్యము నొసంగి సుఖాన నుండఁ దలఁచిన నాథనాథుఁడు ఇఁక నేరీతి మనల మన్నించు? తిన్ననితోటిదే లోకమనుచు నాతఁడును గానకుఁ బోయియుండును గాఁబోలు? మన కేటి దిక్కు? ఇఁక మనలఁ గాచి రక్షించు రాజరత్న మెవఁ డౌదవునోకదా? ఎట్టటో నాథనాథుఁడు పురుషుఁ డగుటంజేసి పుత్త్రుఁడు రామికై దిగు లందక ధైర్యముగ నుండిన నుండవచ్చును. తొమ్మిదినెలలు మోసి శరీర సౌఖ్యము లకు వెలియై పాలసముద్రము శీతకిరణునిఁ గన్నరీతిఁ దిన్ననిఁ గని యమితానందమును బొందుచున్న తండె, సుతుఁ డొంటరిగ నడవుల సంచరింపఁబోయినఁ దుంమదుకుఁజెందు తండె, ప్రజలు తన ముద్దుకొమరుని గుణగణంబులఁ జెప్పుచు[illegible]దంబునందు తండె, తిన్నని రాజ్యాభిషిక్తునిఁ జేయఁ గో[illegible]మున్న తండె, "తిన్నఁడు కానల నొంటరిగ నుండె" నని చెప్పినతోడనే యే రీతి నుండఁగలదు? ఆమె పుత్త్రుని జూపుఁ డని మనల నడిగిన నేమి చెప్పఁగలము? మనము గూడఁ దిన్నని యాశ్రయించి వనమునుండి పోవుట లెస్సగాని పురమునకుఁ బోయి "మా తిన్న నొంటిగఁ గాన డించి వచ్చిరే" యను నపవాదమునకు సహించుట యుచితముగాదు. అనుచుండ నందుఁ గొందఱు "మన మూరక మూఢులమై యేమేమో యాడుచున్నారము

కాని తిన్నని దృఢభక్తిని గానలేకున్నారమనియుఁ, దిన్నఁడు సామాన్యుఁడు కాఁడనియు, బుట్టిననాటనుండియు నాతఁడు శివునిఁ బూజించుచు నాతనినే తలఁచుచు నాతని సైకతంబులఁ బ్రతిష్ఠింపఁజూచుచుఁ దా నేసిన కోలంబులఁగాల్చి యుమానాథున కీఁదలంచుచు, శివకథా శ్రవణోల్లాసియై సంచరించుచుండ మన మాతఁడు రాజగుననియు, నాతని వలన బాగుపడఁగలమనియు నేమేమో యెంచుచున్నారము. మనఁబోటి పాపులకు మహామహుఁడగు దిన్నని సహవాసమేల యబ్బును? మహనీయుఁ డగుటంజేసియే తిన్నని కీశ్వరలింగము దొరకినది. మఱియు నా గిరిజా వల్లభుఁడే భక్తవత్సలుడై వరాహరూపమునఁ దిన్నని తన యుండుచోటికిఁ గొంపోయెను. లేనిచో నిన్ని పందులు తిన్ననిచే నవశ్యమంబుగ సంహరింప బడుచుండ [illegible]ని కా కోల [illegible]మెట్లుకాగలదు? దీనికై మనము వగవం జనిలేదు. [illegible] నీశ్వరారాధన తత్పరుఁడై యుండి యాతని నిర్వ్యాజ కరుణాకటాక్షమున ఋషిజన దుర్లభములగు బరలోక సుఖములఁ గాంచగలఁడు. మనము నిర్విచారులమై యుండుటయే లెస్స. దీనికిఁ బురజనులును, నాథనాథుఁడును, దండెయు, నించుకేనియు విచారమును జెందరు. మనము తిన్ననిఁ గాన వీడితిమను నపవాదమును గలుగనేరదు. వివేక విదూరుల మగుటంజేసి మన యవివేకమును వెలిఁబుచ్చుచు నేమేమో విచారించుచున్నారము గాని మనయట్టి యవివేకులు

మన పురమున లేరు. కాన మనముల నుండిన విచారముల వీడి మృగయాసాధనములఁ గైకొని పురమునకుఁ బదుం"డని తమలో [illegible]కొని పురమునకు నిర్విచారులై పోయిరి.

—♦ పురజనుల యానందము ♦—

శబరులు పురమునఁ బ్రవేశించి మోముల దైన్యరస ముప్పతిల్ల నలువురఁజూడనోడి యెట్టెటో తిన్న డీశ్వరలింగము నాశ్రయించి కాన నుండెనని చెప్పి తమతమ యిండ్లంజేరిరి. ఇంతదనుకఁ దిన్నఁ డీశ్వర భక్తుఁడనియు, నాతనిని గన్నతల్లియే తల్లియనియుఁ, దమకు నట్టి సుతుఁడు పుట్టిన బాగుండుననియు, నెంచు చెంచు పూఁబోండ్లు తిన్నఁ డీశ్వర సాంగత్యమును గోరి యడవి నుండెనని విని యానందమున మైమఱచి యుండి కొంత తడవునకుఁ దెలివినంది "అహాహా! మనమేమో యనుకొనుచున్నారము గాని తిన్నఁ డేమి పుణ్యాత్ముఁడమ్మా! ఆతనికట-యోగిజన దుర్లభమగు నీశ్వర లింగము దొరకినదట! దానినాశ్రయించి యడవి నున్నాఁడట. ఆతని నోములు ఫలించెఁగా యనువారును, నీశ్వరసేవానిరతుఁడగుఁ బుత్త్రినిఁ గనిన తల్లియే తల్లియను వారును, దీనికి మన తండెమ్మ మనమున నెంతయో సంతసించుచు మనయభిప్రాయమును గనుఁగొనఁగోరి నివురు గప్పిన నిప్పుక భంగినుండు ననువారును, నొక వేళఁ దానుగూడఁ దిన్నని వీడ నేరక యడవికిఁ బాపులమగు మనల వీడి పోవునను వారును, అక్కరో! మనవారు గూడఁ

దిన్నని వీడకయుండిన నిసుమంతయేని మోక్షము దొరుకు నేమోకదా! యను వారును, ఆ! యేటి మ[illegible]? మన మగవారెక్కడ? తిన్నఁడెక్కడ? ఆతనికిఁగ[illegible]మున వంతుగల్గుట యెక్కడ? యనువారును, చాలున[illegible]! యేటి మోక్షము? పండువంటి కాపురమును వీడి కానలనుండఁ గోరెదరు? చక్కఁగఁ గ్రొవ్విన పందులఁదెచ్చి కాల్చి పుట్టతేనియ ముంచుకుఁ దినుటకంటె మోక్షమింకొకటియున్నదే యను వారును, పెట్టిపుట్టలేదు గనుకఁ దిన్నఁడు వెఱ్ఱితిన్నఁడై కానల దిక్కుమాలిన జాతినిగనిపెట్టుకొని యే పోడుముల్లేక యాకలములకుఁ బాత్రుఁడైనాఁడు. చాలు మీమాటలికఁ గట్టిపెట్టుఁడను వారును, ఓలమ్మ! మగలన్న నెంతమక్కువో చూచితిరే? వారిని వీడఁజాలక యేమో మనసునకు వచ్చినవెల్ల నాడుచు నీశ్వర లింగమును, దాని నాశ్రయించిన మన తిన్నని నిందింప వచ్చిన మనయీయమ్మల నేమనవచ్చునను వారును, మగలతోటిదే లోకమను ముగువలవీడి మనము కానకుఁ బోదుమే? యను వారునునైయుండి తమలోఁ దామాఁగాదనుచు వాదులాడుచుండ నవ్వార్త నాథనాథునకును, దండెకును, శ్రవణగోచరమయ్యె.

—◆ నాథనాథ తండెల యానందము ◆—

పాపము! శబరులు తిన్నఁ డడవినుండెనని చెప్పలేక చెప్పలేక నాథనాథునకుఁ జెప్పిరి. నాథనాథుఁడు పుత్రవాత్స

ల్యమును, శివభక్తియు, దనమనమునఁ జిందులాడుచుండఁ గొంతసే[illegible]యు ననఁజాలక చిత్రీయమాన గాత్రుఁడై యుండి[illegible] కరుణాకటాక్షమున నించుక ధైర్యమును వహించి [illegible] మనోద్రఢిమకును, శివభక్తి విశేషమునకును నాతనికి గానున్న యీశ్వర సాయుజ్య సామ్రాజ్య సుఖమునకును, డెందంబున ఘనంబగు మోదంబునందుచు నిర్విణ్ణులై యుండిన యనుచరులం జూచి " శబరులారా! మీ రెందులకూరక చింతిల్లెదరు? మాతిన్నఁ డీశ్వరభక్తుఁడగుట మొదటనే తెలిసినది. భక్తిపూర్ణ మనస్కుఁడు కావుననే యాతఁడు కాననుండె. ఇది మన కానందదాయకమే యగును గాని దుఃఖదాయకము కానేరదు. తమ పుత్త్రుఁడు భగవదారాధనఁ జేసి యనితరసామాన్య సుఖములను బొందుచుండ విచారించుదలిదండ్రులు లోకమునఁ గలరే? సుతునిమూలముననే కదా! జనకులు ముకులగుదురు. తులువలగు సుతులఁ బొందియుండుటకంటెఁ దలిదండ్రులకుఁ బరలోక సుఖముల నొడఁగూర్చు సత్పుత్త్రుఁ డొకఁడుండుట మేలుగాదే? పూర్వము ప్రహ్లాదాది మహామహులు, దుష్టులును, లోకకంటకులు నగు బితరులకు శ్రీమన్నారాయణ సాయుజ్యసుఖమును గలుగఁజేయలేదే? ఆరీతినే మా తిన్నఁడును, మమ్ముఁ దరింపఁజేయుటకును, దాను దరించుటకును నెంచి తానసవి నీశ్వరలింగము నారాధించుచుండెను. దీనికై విచారించు నంతటి మూర్ఖులమా మేము?

దీనమాకించుకయు విచారము లేదు. దీనికై మీ మనముల నాటుకొనిన విషాదమును బాఱఁదోలుఁడు. [illegible]గ మీ మీ పనులనుండుఁడు" అని చెప్పి వారల [illegible] పంప వేసెను.

పాపము! ముగ్ధహృదయ యగు తండె తన ముద్దు తిన్నని బుద్ధినిశ్చలతకుఁ నెదనించుక విచారించియు మఱలఁ దానను జిన్ననాటినుండియు నీశ్వర సేవా తత్పరయగుటం జేసి విచారమును వీడి తనకు నట్టి యీశ్వరలింగము దొరకిన బాగుంటు ననియు దానును శివలింగము నాశ్రయించి నిత్య పూజలఁ జేయుచుండిన ముక్తిసుఖములఁ గాంచఁగల్గుదు ననియు విచారించుచుండెను. పట్టణంపుఁ దీవంబోండ్లు [illegible]పల లగుటం జేసి తండెమ్మ హృదయమును బరీక్షింప వచ్చి యామె చుట్టును గూడి తమలోఁ దా మేమేమో గుసగుస లాడుచుండిరి. తండె తన్నుఁ జూడ నేతెంచిన యలరుబోండ్లం గని "యో తీవంబోడులారా! చూచితిరే? మా తిన్నఁ డీశ్వర లింగము నారాధించుచు నరణ్యమున నుండెనట! నేఁడుగా నా నోములు ఫలించె? మా తిన్నఁడు తన భక్తి సామర్థ్యమున మమ్మునుఁ గూడ భవసాగరము దాటఁదేల్పఁగలఁడునుడీ! ఆహా! మా భాగ్య మేమని చెప్పుదును. నా జన్మము నేఁడుగా ధన్యతఁ జెందినది. నా కిఁక నే లోపమును లేదు. నే నిప్పుడుగాఁ బుత్రవతి నైతిని. ననఁబోడులారా! మీరును మీ మీ భర్తలఁ

గలిసి నిర్విచారంబుగ నుండి యీశ్వర సేవా సమాసాదిత హృదయ[illegible]సుతులం గని యోగిజన దుర్లభమగు కైవల్య సుఖమ[illegible]ఁడు. వృథా ప్రసంగముల వలన వచ్చెడి దేమియున[illegible]దు. మన పాలిటి పెన్నిధి మన కాటిఱేఁడు గలఁడు. ఆతని ననవరతము సేవింపుఁడు. ఆతఁడ మనకు జనకుఁడు. ఆతఁడే జనని. ఆతఁడే సోదరుఁడు. ఆతఁడే యిష్ట బంధుఁడు. ఆతని కెక్కుడు బంధువులు మన కీ లోకమున లేరు. ఆతఁడ మననాథుఁడు. ఆతని నేమఱక సదా ధ్యానింపుఁడు. ఇది మొదలు మన ననఁబోఁడ్లలో నెవ రీశ్వర సేవ నాచరింతురో వారే నాచెలులు. వారలఁగూడియే నే ముచ్చటించెదను. మీరు బాగుపడఁగోరుదురేని నామాటల నాలించి కాటనుండు దైవమును సేవించుచు మీమగలు గొట్టితెచ్చిన మృగంబుల బాగుగఁ గాల్చి యామహామహుని కర్పించుచుండుఁడు. ఇఁక మీయిండ్లకుఁ బొం"డని సెలవొసంగి పంపివేసె.

—• తిన్నఁడు శివునిఁ బూజించుట •—

పురజనులును, నాథనాథ తండెలును దిన్నని భావి సుఖంబులఁ దలచి ముదంబు నందుచుండ నటఁ దిన్నఁడు శివుఁడు తనతో నుడుమూరునకు రామింజేసి మనమునఁ గుందియు, నించుక వడికి నదియు నొకలాభమే యనియు నెంచి మనంబున సంతసించి "యయ్యయో! యీమహాసీయుఁ

డెన్నేండ్లనుండియో యీకానల నిట్లు నిద్రాహారములు లేక కుందుచున్నవాఁడు. నాబోఁటి భక్తుఁడుండియు [illegible] దుఃఖముల పాలగుట యుచితమే? ఇఁక నీతని పవి[illegible]ముఖీ జలంబుల స్నానమాడించి యీకానఁ బలిసియు[illegible] యేకలములఁగొట్టి బాగుగఁగాల్చి యితని కారగింప నిచ్చెద" నని తలఁచి ధనువుఁ జేకొని కానం బ్రవేశించె. "భవితవ్యానాం ద్వారాణి భవంతి సర్వత్ర" అనునట్లు మహాభక్తులు దేనిని దలఁచినను సుకరముగ నదిలంభించునుగదా? తిన్నఁడు కానం జేరునంతకే వరాహ సముదాయంబులు తమంతట తాము తిన్నని యెదుటంబడినవి. తోడనే చెంచుకొమరుఁడు వాని నశ్రమంబుగఁ జంపి సమిధల నేరితెచ్చి యా మాంసఖండ[illegible]ల బాగుగఁ గాల్చి దొప్పలనిడి వానిం జేదోయిఁదాల్చి పుక్కిటం గాంచముఖీ జలంబుల నుంచుకొని విలునమ్ములఁ జంకనిడుకొని యీశ్వరలింగమును సమీపించి భక్తిగదురఁ జెప్పు గాలితో నిర్మాల్యముం ద్రోసివేసి గండూషజలమున మజ్జనముఁ జేయించి పత్త్రిరిడి దొప్పలనుండు మాంసపుముక్కల నారగింప నెదుటఁ బెట్టి తాను గ్రేప నొదిగియుండెను. తిన్నని భక్తిని బరీక్షించుటకుఁ గావలయు శివుఁ డామాంసఖండంబుల దినకుండ నూరకుండెను. శివుఁడు తా నొసంగిన మాంసమును తినమింజేసి కిరాతుఁడు శివునుద్దేశించి "దేవా! నీవు చిరకాలమునుండియుఁ దిండిలేక యున్నాఁడవని కానలఁ బందులఁ గొట్టి కాల్చి తిండు

వను నాసతో బెట్ట నెందులకుఁ దినవు? ఈ మాంసపు ముక్కలు[illegible]లినవికావా? లేక బాగుగఁ గ్రొవ్వినవి కావో? మాడం[illegible]వో? చవిగా లేవో? కమ్మగ నుండవని తలంచితివే? నీకు జాలియుండలేదా? ముక్కలు నోటం బట్టవా? మఱిగోల దినవు? ఇందు లోపమేమున్నది? నీ కాకలి కాలేదా? నాకు భక్తి యింకను జాలదా? దయతో నన్ను మన్నించి నీ వీ మాంసమును దినిన నేనును దినియెద. నా కాకలి యగుచున్నది. నిన్ను వీడి కుడువ మన సొల్లకున్నయది. ననుఁ జీకాకు పెట్టక యీ మాంసమును నాపోవం దినుము. యింకను వలయునేని దెచ్చి యొసంగెద. వీనిని గాక నీవు వేనిని గోరిన వాని నన్నిటిని దెచ్చి యొసంగెద. లోపమున్న జెప్పుము. దానిని జక్కపఱచుకొనువాఁడ. నీవు నన్నింత చులకనగ నేలఁ జూచుచున్నాఁడవు? నాయెడ నపరాధమేదేనిఁ గలదే? నీ వుపవాసముతో నుండుటకు గారణమెద్ది? నీ శరీరమున నారోగ్యము లేకున్నదా? నీ కీ వనమున నాకంటె నెవ్వరైనను గలరా? నాకు నీవును, నీకు నేనును దిక్కని యెంచియుండ నీ విటుల నాతో నేమియుఁ బలుకక యిల్లెందులకు నిరాహారుఁడ వయ్యెదవు? నీ కిటులఁ జేయ నాయమా? ఒకవేళ నీ కివి రుచించనిచో పాలు కావలసిన నీ యిచ్చవచ్చిన పాలం దెచ్చెద. పండ్ల నాశించితివేని నీ మనసునకు వచ్చిన పండ్లను నీ కాననుండి తెచ్చి యిచ్చెదను.

వాని నాపోవ, నీవు మెసంగవచ్చును. నీ కేవిచారమును లేదు. నీవు నీ యిచ్చవచ్చిన చొప్పున యుండుము. నీకు వలసిన వాని నెప్పుడు కోరిన నప్పుడ తెచ్చి యిచ్చెదను. లెమ్ము. నా మాట వినుము. మాంసమును భుజింపుము". అనుచుఁ బరిపరివిధంబుల నతి దైన్యంబున వేఁడినను నాభక్తవత్సలుఁడు మాంస ఖండంబులఁ గనులారఁ జూడ నొల్లమిం జేసి తిన్నఁ డుపాయాంతర శూన్యుఁడై "ఈశ్వరా! నీ వీ దినంబున నాయెడ సంపూర్ణ వాత్సల్యముం జూపి యీమాంసఖండములఁ దినవేని నీపదంబులంబడి నాప్రాణము లన్నే విడుచువాఁడ. ఇదినిశ్చయము. నమ్ముము. ఇదె నీపాదము లాన" యనుచు నీశ్వరలింగముపైఁబడి మహానిధింగోలుపోయిన పేద చందంబునను, సుగుణశాలియగు సుతుని గోల్పోయిన జనకుని కరణిని, మృతినందిన భర్తకై విలపించు యువతి చందంబునను, నెత్తి, నోరుఁ గొట్టుకొనుచు వలవలఁ గన్నీటి ధార లేరులై పాఱ నేడువఁ బ్రారంభించెను.

అంత నాశ్రితావన తత్పరుఁడును, నిగర్వ చూడామణియు, హీనజనసేవాభిలాషియు, నగుఁ గాత్యాయనీధవుఁడు ప్రత్యక్షమై "వత్సా! తిన్నా! నీవేల విలపించెదు? నీయందిసుమంతయేని లోపములేదు. నీ పూజకు నే మెచ్చితిని. నీయిచ్చిన పదార్థములు నామనసునకు వచ్చినవి. ఇంతఁదనుక నీభక్తి విశేషమును బరిశీలింప నుపేక్షించితిని, కాని

వేఱొండుగాదు. నీవు నాకు హితభక్తుఁడవు. సందియము వలదు. నీవిఁక దుఃఖమును గట్టిపెట్టుము. లేలెమ్ము. కఱకుట్లను దినియెదను. నిర్విచారంబుగ వానిని నాకిమ్ము." అని యమిత వాత్సల్యంబునఁ జెప్పఁ జెంచు కొమరుఁడు లేచి యమితానంద పరవశుఁడై యాతని యెదుట నిలువఁబడి కఱకుట్ల నందింప నారంభించెను. ఉమానాథుఁడు తిన్నఁడిచ్చు మాంస ఖండంబులం గడుముదంబున నాపోవ మెసంగి లింగాకారుఁడై యుండెను. తత్సన్నివేశంబునకు మోదంబు నందుచుఁ గిరాతుఁడు తానును గఱకుట్లను భుజించెను. అనంతరము పుళింద కుమారుఁ డనుదినముఁ గానలఁ దిరుగుచుఁ గ్రొవ్విన యేకలంబులను, దుప్పులను, వేళ్ళను, గొట్టి తెచ్చి కాల్చి పుట్టతేనియఁ జొప్పించి పరిపక్వ ఫలంబులతోఁ గలిపి యిచ్చుచుండెను. శివుఁడును గిరాతుని భక్తికి నెద నానందించుచుఁ దదానీతిఫలంబులను, గఱకుట్లను, గుత్తుగ బంటిగ మెసంగుచు దినములఁ గడుపుచుండె. పుళింద నందనుఁడు తన్నీశ్వరుఁడు గారవించుటచే సకలమును మఱచి యీశ్వర ద్వితీయుఁడై ఘోర కాంతారంబుల విహరించుచుండె.

నాలవప్రకరణము సమాప్తము.

తిన్నఁడు.

అయిదవ ప్రకరణము.

—♦ బ్రాహ్మణుఁ డీశ్వరారాధనమునకు వచ్చుట. ♦—

తిన్నఁడనవరతముఁ గానల సంచరించుచు మృగంబులఁ జంపి పచనముంజేసి యుమాకళత్రునకు భుజింప నిచ్చుచుండ గౌరీవల్లభుఁ డలరి వానిని గడుపార భుజించుచుండెడివాఁడు. ఇటుల జరుగుచుండ నొకనాఁడు భక్తివిశేషంబు మెఱయ విభూతి రుద్రాక్షమాలికలును, మణికర్ణికావగాహితశిరమును, నీర్కావిదోవతులును, ధవళయజ్ఞోపవీతములును, నభిషేక భాండంబును, బుష్పకరండకంబును, మెఱయఁ బంచాక్షరీమంత్రమును జపించుచుఁ గాత్యాయినీనాధునిఁగొల్వ శివబ్రాహ్మణుఁ డొకఁ డరుదెంచె.

సీ. పంచాక్షరీపూత! భసితత్రిపుండ్రాంకి
తాంకభాగములు ♦ స్నానార్ద్రశిఖయుఁ
గ్రమకృతగ్రంధి సూ ♦ త్రవ్రాత రుద్రాక్ష
భూషణంబులు శైవ ♦ భాషణములు
నాగుల్ఫలంబమా ♦ నాంబు శోణంబైన
తోత్రంబు నుపవీత ♦ సూత్రములును
గరగృహీతాభిషే ♦ క క్షీరసంపూర్ణ
భాండంబు పుష్పక ♦ రండకంబుఁ
తే. గుండ బొజ్జయు నొకపాటి ♦ గుజ్జురూపు
నుత్తరీయంబుఁ దనరంగ ♦ యోగిహృదయ
గోచరునిఁ గొల్వ శివచిహ్న ♦ గోచరాంకుఁ
డొకఁడు వచ్చె శివబ్రాహ్మ ♦ ణోత్తముండు.

వచ్చి ద్విజుఁడు గౌరీశ్వరుని యాలయముం బ్రవేశించి కొలఁది దినములకు మున్ను దానలికి ముగ్గిడి యలంకరించిన యాలయ మిపు డెంగిలిపుల్లియలనిండియుండుటను, మణికర్ణికా జలంబుల నభిషేచితలింగమున జారికలుండుటను నందందుఁ బలలఖండంబు లుండుటను దాను బూజించిన పత్త్రి లేకుండుటను, జూచి వివర్ణవదనుండై "యయ్యయ్యో! నే మొన్న నలికి ముగ్గిడిపోయిన పూజల దీని నెవరిటులఁ బాడుచేసిరి? నిర్మలమైన యీహరలింగమూ జాకలనేలఁ గలిగియున్నది? ఇటు లెంగిలి పుల్లియ లేల వచ్చినవి? నాకిట్టి దుఃఖము నాపా

దించిన మత్తుఁడెవఁడై యుండును? కట్టా! నేను గులదైవమని యెంచి పలువిధముల నీ యాలయమును శుభ్రపఱచి పోవ నిటుల నుండుటకుఁ గారణమేమి? అహహా! లోకాధీశ్వరుఁడగు శంకరుఁడిటుల ధూళిధూసరిత గేహమున వసించి యుండుట తటస్థించినదే? నా కులదైవమున కెగ్గు గావించినవారెవరు? ఇట్టి యపచారముల నే నెట్లు సహింపగలను. దీనికేదేని కారణముండక మానదు. దీని నెటులైన దెలిసికొనవలయును. ఇది మహాదేవునకు విదితమై యుండనోపు. లేనిచోఁ దాను శక్తుఁడయ్యు నిట్టివానికి సహించి యెట్లుండఁగలఁడు? లేక నాకంటె నెక్కుడు భక్తుఁడిం[దెవ్వఁ]డేని గలఁడా? ఏది యెటులయిన దీని యథార్థమును దెలిసి[కొన]వలయును." అనుచు దేవదేవునుద్దేశించి "శంకరా! యేటికి నీనిర్మలాంగకము నిటిపట్టులంగలిగియుండె. నీయీయపవిత్రగేహము నిటుల నెవరెంగిలి పుల్లియల నలంకరించిరి? ఈ పలలఖండంబు లిందేటికి వచ్చినవి? ఈ రోఁతకు నీవెట్లోర్చినాఁడవు? దీనిని శుభ్రపఱచిన చేతితో మఱల నీ దేహము నంటుటకు నాకే యసహ్యమగుచుండ దీనికి నీవేరీతి సహించినాఁడవు? దేవా! నేటికేఁడు దినములయ్యె నీయాలయమును వీడి. ఇదివఱకెన్నఁడు నిట్టి యనాచారము జరుగలేదే? నేఁడెందులకుఁ గల్గవలయు? దీని నెవఁడేని చేసెనా? లేక నాశక్తిని గనుఁగొనఁగోరి నీవేయిటులఁ గావించితివా? నీకిట, నపుత్రులెవరేనిఁ గలరా? లేక సుతులుం

డిరా? మాయమ్మయగు గిరిజయే యిటులఁ గావించినదా? నీసేవకు లెవరేని వచ్చి యిటులఁ జేసిరా? దీనిని నీకుఁ దెలియకుండఁ జేయ నెవరు శక్తులగుదురు? నా మనము తల్లడిల్లుచున్నది. వేగ దీనిని జెప్పినామనోవేదన నుడుపుము. అదియుఁగాక శివా! నీయాప్తులే యీయపచారముం జేసినారని యందువేని నీవనుదినమును శ్మశానమునఁ గదా వసించుచున్నాఁడవు. నీహితులు పిశాచములు గదా! అలంకారము శవభూతిగదా! రక్తసిక్తమగు గజచర్మమేకదా వస్త్రము! భిక్షాపాత్రము పుఱికె గదా! హారములందువా? మనుజుల పుఱికెలుకదా! వాహనమో ముసలియెద్దుగదా! తలయేని నిర్మలముగ నున్నదందువా! గంగాసంబంధమునఁ బాఁకుడు గలిగి యున్నదిగదా! ఇట్టి నీకింకను నెంగిలి పుల్లియలు గావలసివచ్చెనే? లేక రోఁతలు చాలక యీరోఁత కిచ్చగించితివా? అయ్యయో! నీకు సౌఖ్యము నొడఁగూర్పనెంచి యెన్నియో యిడుములఁగుడిచి నేనీ యాలయమును శుభ్రపఱచిపోవ నీవిటులఁ జేయుట న్యాయమే? నీభక్తుఁడు దుఃఖించుటకు నీవంగీకరించితివా? నాయీదుఃఖమును బోఁగొట్టి నీకీరోఁతఁ గల్పించిన వానిని జెప్పితేని నేనిప్పుడ వానిని సంహరింతును. నీకొకవేళ నిది సమ్మతమైనను నాకు మాత్రముగాదుసుమా! నీవాపాపాత్ముని జెప్పితివేని నేఁబది లక్షలుగ భావింతును. దేవా? లేనిచో నీకై నాప్రాణముల విడుచువాఁడ. ఇదియ నానిశ్చయము. నీలగ్రీవా! నేనిఁక

నీయీయుపచారమునకుఁ దాళఁజాల. చెప్పెదవా? లేక ప్రాణములు విడువుమనియెదవా?" యనుచు పొంగి పొరలివచ్చు దుఃఖము నాపుకొనఁజాలక వెక్కి వెక్కి యాలింగముపైఁ బడి యేడ్వం దొడఁగెను.

—♦ శివుఁడు ద్విజుని దుఃఖమును మాన్పుట ♦—

భూమిసురుఁడు ప్రాణముల వీడఁ గృత నిశ్చయుఁడై యుండ భక్తపరతంత్రుఁడగు గిరిజావల్లభుఁడాతనికిఁ బ్రత్యక్షమై "వత్సా! నీవిట్లేల వగచుచున్నావు? నీవు నాకు నిజముగు భక్తుఁడవు. నీచేసిన సపర్యకు నేనెంతేని సంతసించినాఁడ. నీ లోపమేమియును లేదు. నేను సర్వదా భక్తులు సేయు సపర్యలకెడ సంతసింతును. నా భక్తులు నన్ను నిందించినను, బూజించినను, నాకే యపచారమును గావించినను సహించు వాఁడనే కాని యాగ్రహించువాఁడను గాను. "గుణాః పూజాస్థానం గుణిషు నచలింగం నచవయః" అను రీతిని ఎవరైనను నిజముగు భక్తితో నన్ను సేవించిన నేను వారి భక్తినే యెంతును గాని జాతిని, గుణములను యెంచను. భక్తిప్రధానుఁడ నగు నాకు నా భక్తులు భక్తితో జల మిచ్చినను, దృణ మిచ్చినను, లేక యెంగిలి పుల్లియల నిచ్చినను, నీకున్నను, నే వారి నాదరమునఁ జూచుచు వారు కోరిన వెల్ల నొసంగుదును. మఱియు వారితరము నెఱుఁగక నన్నే యనవరతము సేవించుచుండిరేని నేను వారి యోగక్షేమములు నారయుచుండును. నే

వారికి దాసుఁడ నగుదును. అదియునుగాక యే జడుఁడైన నన్నింతకు ముందెప్పుడు సేవింపకున్నను, గుర్తింపలేకపోయినను, గష్టకాలమందేని సమాహితచిత్తుఁడై నన్నుఁగాని, నా నివాసమగు కైలాసమునుగాని, నా వాహన మగు నందినిగాని, నా యీ యాభరణములనుగాని, తలఁచినచో నప్పుడ పోయి వాని యాపదఁ బోఁగొట్టువాఁడ. ఇదియు నా చరిత్రము. అనవరతము నితరము నెఱుఁగక నన్నే యాధారముగఁ జేకొని సేవించి ముదంబునందు వారికి నే దాసుఁడ నగుదు నని వేఱుగఁ జెప్పవలయునా? వత్సా! నీవే యధిక భక్తుఁడవని యేమేమో చెప్పుచున్నాఁడవు. కాని నాకు నీవంటి భక్తులు పలువురు గలరు. వారును నీవలెనే నన్నారాధించుచున్నారు. నినుఁ బోలెనే వారి నాదరించి వారి పూజల గైకొనవలదే? లేనిచో నీవలె వారును దుఃఖింపకుందురే? నానియమభంగము గాదా? నీవు నా భక్తుఁడవయ్యు నిట్లు పట్టు పట్టియుండుట యుచితమే? నీకంటె నెక్కుడు భక్తితో నొక కిరాతుఁడు నన్ను సేవించుచున్నాఁడు. వాఁడు జన్మచే హీనకులజుఁడయ్యు భక్తిలో నిరాహారులై కానలఁ జరించు ఋషిజనుల కంటె నధికుఁడని చెప్ప నొప్పును. కావున నేను వాని భక్తికి మెచ్చి వాఁడిచ్చు నాహారమున కిచ్చగించితి. వాఁడే యెంగిలి మాంసఖండములను దెచ్చి పెట్టెను. వాఁడు వోసిన నీరే నా యంగమున జారికలు కట్టియున్నది. ఆ కిరాతుఁడు శాస్త్ర

వ్యవహారేతరమతమున నీవలెఁగాక నన్ననుదినముఁ బూజించుచున్నాఁడు. వాఁడు దొప్పల పలలఖండంబుల నిడి పుక్కిళ్ళఁ గాంచనముఖీ జలంబుల దెచ్చి యభిషేకముఁ గావించి నేను మాంసమును దినిన పిమ్మటఁ దాను భుజించును. నా కొసంగని వస్తువును దాను దిన నొల్లఁడు. వాఁడు సేయు సపర్యలకు నే నంగీకరించి యున్నవాఁడను. దీనికై నీవు మదిం గుందకుము. నీ విచారము నికఁ బాఱఁ ద్రోలుము. లే లెమ్ము. నీ కా కిరాతుని భక్తిని జూడఁ దలంపు గలదేని వాఁడును వచ్చు వేళ యయినది. ఇంచుక తడవిందు డాగి వాఁడు సేయుపూజను జూడుము. అదిగో వాఁడును వచ్చుచున్నాఁడు” అని చెప్పి తానంతర్హితుండయ్యె. బ్రాహ్మణుఁడును దత్సమీపముననే గుప్త శరీరుఁడై యుండెను.

—♦ తిన్నఁడీశ్వరునకు గన్ను నొసంగుట. ♦—

బ్రాహ్మణుఁడీశ్వరుని యాజ్ఞ ననుసరించి ప్రచ్ఛన్నముగనుండ వేళ యగుటంజేసి తిన్నఁడు క్షుధాశక్తిఁ గానలఁ జంపిన కోలంబులఁ గాల్చి యామాంసపు ముక్కల దొప్పల నిడుకొని సువర్ణముఖీజలంబులఁ బుక్కిటనుంచుకొని వచ్చి గండూషధారల శివుని స్నానమాడించి నిర్మాల్యమును జెప్పుఁ గాలఁదుడిచి యించుక పత్తిరిడి తాఁదెచ్చిన మాంసపు దొప్పల నెదుటఁబెట్టి “శివా! చాల దడవైనది. ఇఁక నాలసింపక కఱకుట్ల నాపోవం దినుము వలసిన మఱి కొన్నిటిని దెచ్చి

యిచ్చెదను. లేలె” మ్మని యూరకుండెను. శివుఁడావేళ తాను దెచ్చిన మాంసమునుదినక యూరకుండుటం జేసి కిరాతుఁడు మది యొకింత విచారించి “యీశ్వరా! ఏల నాలసించెదవు? వేళ యతిక్రమించినదే? ఆకలి యింకను గాలేదా? ఇంకను వేళకాలేదా? లేక యివి బాగుగ గాలలేదా? రోజును మాంసమును దినుచుండుటచే విసుగు పుట్టినదో? దేవా? ఏల భుజింపవు? నామీఁద నీకు గోపమువచ్చినదా? ఇన్ని నాళ్ళనుండియు దినుచున్నవాఁడ వీ రోజున నేల దినవు? నాకాకలి యగుచున్నది. నీకు మాత్ర మెందులకు గాదు? నన్నుఁ జీకాకు పెట్టక వేగదినుము” అనుచు బ్రార్థించెను.

తోడనే యీశ్వరుని గనుదమ్ములనుండి జొట జొట నీరు కారఁజొచ్చినది. అదియు మఱికొంత వడి కధికమై యేరువలెఁ బాఱుచుండఁ జెంచు చూచి “అయ్యయో! కంటి కేలకో దెబ్బతగిలినది. ఈబాధచే నిఁక మాయయ్య మాంసమును దిన నొల్లఁడు. నే నిపుడేమి చేయుదును? మాయయ్య కీ కంటినొప్పి యేరీతిఁ బోవును? ఈ యడవి యందు మందు సమకూర్చు మహానీయు లెవరైనం దొరకుదురే? ఇటఁ గోలంబులు దక్క యితరమేమి గలదు? నేనిపు డేయుపాయంబున మాయయ్య కంటికి మందు సమకూర్తు”ననుచుఁ దనమనమునఁ బొంగి పొరలుచున్న దుఃఖము నాపుకొనలేక యెటులనో ధైర్యమును దెచ్చుకొని యాతని

సమీపించి యత్యాతురముతోఁ దనచేలముఁ జుట్టి యూఁది కాఁచియు, హస్తముల మథించి కాఁచియుఁ దంగేటి రేచ కాకుల నిమ్మపంటి పులుసున నూఁఱఁబెట్టియు, దెల్లదింటెన పూరసమును బిడిచియు, గలివెపువ్వుల రసముంచియు, నేయి పెరుగున ముంచిన వత్తులఁ బెట్టియు శంఖచూర్ణమును జను పాలఁ గలిపి పెట్టియుఁ, దన యెఱింగిన మందుల వెనుఁదీయకఁ యుపయోగించియుఁ, బరుల నడిగి మఱి కొన్నిటిని దెచ్చి పెట్టియుఁ, బ్రయోజనముం గానక "అయ్యయో! ఇన్ని మందు లుంచినను బ్రయోజనము లేకపోయెనే? కంటికి బ్రమాదము వాటించెఁ గాఁబోలు? అహహా! యేమిగతి? నా యెఱింగిన మందుల నన్నిటిని దెచ్చి యుంచితిని. ఇంకను బరుల నడిగి తెచ్చితిని. అయినను లాభము లేకపోయెనే? నే నీ దుఃఖము నెటువలె నోర్చువాఁడ? నే నవివేకినై మందు లనుచుఁ జూచిన వాని నెల్లఁ దెచ్చి పెట్టితిని. దానం జేసియే కాఁబోలు. కంటికి ప్రమాదము వాటిల్లినది. హా! దైవమా! మా యయ్య కంటి కింక మందు చేకూరదే? ఇఁక నే నెవరిని యాచింతును? మా యమ్మ యయిన లేకపోయెనే? అయ్యయో!" యనుచుఁ బలు విధంబుల వెక్కి వెక్కి యేడ్చుచు నున్మత్తుని చందానఁ గానం బ్రవేశించి "యో తరులారా! మా యయ్య కంటికి మీ కేదైన మందు తెలిసి నేని దయతోఁ జెప్పరే? యో గిరులారా! మా యుమా

నాథుని కంటికిఁ జికిత్స యొనర్చి కంటి నీరు మాన్పరే? యో శకుంతంబులారా! మీ రెఱింగిన మందు నుపయోగించి మా యీశ్వరుని బాధ మాన్పరే? యో వన దేవతలారా! మీరైన నాయెడఁ గరుణించి మా యుమానాథుని కంటి నొప్పి మాన్పరే? ఇదె మీకు వందనశతంబుల నర్పించు చున్నాఁడ. మీ యుపకృతికిఁ గృతజ్ఞుఁడ నగుదును. దేవత లారా! నా యీ దుఃఖమును మాన్పజాలరే? అయ్యయో! వ్యాఘ్రంబులారా! మీరు మా యయ్య కంటిబాధఁ బోఁగొట్టితిరేని మిమ్ముల నిది మొదలు సంహారించను జూడీ! యోకిటులారా! ననురక్షింపరే? యో మృగరాజా! "అటవ్యామి నారసింహః" అను లోకోక్తిని సార్థకముఁ జేసి నా మొఱలాలించి నన్నీ ఘోర విపదబ్ధినుండి దరిఁ జేర్పవా? నేనెంత వేఁడినను నాతో మాటాడఁ దలంపుఁ గొనలేదే?" యని యేమేమో కానఁ దిరుగుచు బలికి యించుక చింతించి "అయ్యయో! యేమి నా యీ వెఱ్ఱి? నేనెవరిని గూర్చి యీరీతిఁ బలుకుచున్నాఁడను? నాకిట నెవరు ప్రత్యుత్తర మిత్తురు? నేను జడుఁడనై నోరులేని జంతువులనా వేఁడు చున్నాఁడను? అహహా! నే నీకొన వెఱ్ఱినై నిష్ప్రయోజన ముగఁ బరిభ్రమించుచున్నాఁడనే. కాని యట మా యయ్యగతి యేమైనదో చూడనైతినే? ఇకనైనఁ బోయి చూచెద. కొంచెము నీరుగట్టినఁ దింకేదైన నిచ్చి యాఁకలి యించుక

తీరిన పిమ్మట మందునకై యత్నించెదఁగాక” యనుకొనుచు బోయి యీశ్వరలింగమును జూచునరికి మునుపటివలెఁగాక యిప్పుడు కంటి వెంబడి రక్తధారలు మెండుగఁ బ్రవహింపఁ జొచ్చినవి.

దానిం జూచి కిరాతుఁడు “అహాహా! మా యయ్య కన్ను పోయినది. నే నేమో తెలిసినవానివలె మందు లని కాననున్నవానిని బెట్టుటచేఁ గన్ను పోయినది. నే నెంత కట్టిడి నైతివి? నే నింతదనుక మా యయ్యకై యనేక విధంబుల శ్రమ పడియు నిప్పుడు కన్నును మంటఁ గలిపినాఁడను. నాయట్టి పాపి యెందైనఁ గలఁడే? పోనీ యిప్పుడు మా యయ్యను మా యుడుమూరికిఁ గొంపోయి మందుఁ బెట్టించెద ననినను పార్వతీకాంతుఁ డిపు డేరీతి రాఁగలఁడు? ఇపుడీ బాధచేఁ దిండికూడ మానినాఁడు. దీనం జేసి ప్రాణముకూడఁ బోవు నేమో?” యని చింతించుచు నుపాయమును గానలేక గోలుమని యేడ్చుచుండెను. అంతఁ గొంతవడికి మహాదేవుని కరుణాకటాక్షమున నుపాయం బొండు తోఁచుటం జేసి యేడుపు మాని నగుచు “దేవా! నీ కిఁక భయము లేదు. నీ కంటికి మందు తెలిసినది. “ఉష్ణం ఉష్ణేన శీతలం” అను రీతిని కంటికిఁ గన్ను కంటె వేఱొండు మందు లోకమునఁ గలదే! నీ పోయిన కన్నును దీసి నా కంటిని దానికి బదులుగ నుంచువాఁడ. దానిచే నీ బాధ పోవును. నేనును సుఖ ముందును.

దీనికై యింత దనుక నెన్నియో యిడుములఁ గుడిచియుఁ బ్రయోజనముం గనలేక వెఱ్ఱినై తిరిగితి గాని యీ యుపాయ మిదివఱకే తోఁచిన నిన్నింతగ బాధపడనిత్తునే? తొందర పడకుము. ఇదె నా కన్ను నిచ్చెద” ననుచు డాయం బోయి యించుకేనియుఁ దన శరీరమునకు భంగము కలుగునో లేక ప్రాణమే పోవునో యని యైన నాలోచింపక కడు భక్తితో నిజ బాణాగ్రంబునఁ దన కన్ను నూడఁబెఱికి రక్తధారాసిక్తమగు హరుని కంట నమర్చెను. అటులఁ దిన్నఁ డీశ్వరుని కంటికిఁ దన కన్నును దీసి యిచ్చెనే కాని తన యంగవిహీనతను బాటింపఁ డయ్యెనే? అంధుఁడై యాతఁ డేరీతి నిఁక శివు నారాధింపఁగలఁడు? “శరీర మాద్యం ఖలు ధర్మసాధనమ్” అనుదానిని గూడఁ దలపలేదే? తనకుఁగల భక్తినే చూపెనుగాని శరీరసుఖమునకై యాలోచింపలేదు. భక్తుఁడన్న వీఁడేగదా! భక్తుఁడు ఈతనిఁబోలు వా రెవ్వరైనం గలరే? ఆ బ్రాహ్మణుఁడు దీనినంతయుఁ గనులారఁ జూచుచుండెను.

—♦ తిన్నఁడు రెండవ కన్నును శివున కొసంగుట. ♦—

ఉమానాథుఁడు తన నేత్రము మునుపటికంటెఁ గడు సుందరమై విలసిల్లుచుండ మనంబున సంతసించియుఁ బైకి సంతుష్టిలేనటుల నటించి రెండవకంట రక్తధారలఁ బ్రవహింపఁ జేయనారంభించెను. దానిం జూచి తిన్నఁడు “కంటికి నిజముగ

జబ్బు సంభవించినది. సాధనాంతరముల బాగుచేసినగాని లాభము లేదు. శివుఁడీబాధచేఁ దిండినిగూడ మానినాఁడు. ఇంకను గంటిబాధ తగ్గనిచోఁ బ్రాణముకూడఁ బోవును" అనుచు నించుక తడవు వగచి యీశ్వరకరుణాకటాక్షంబున నిదివరకుఁ దోఁచిన యుపాయమే యిప్పుడును దోఁచుటం జేసి యాసన్నేశ్వర సాయుజ్య సామ్రాజ్య ప్రాభవుఁడగుట నిజనిర్మల జ్ఞానంబున నద్దాని నీశ్వరమాయా విలసితంబుగను, దనభక్తిం బరీక్షింప హరుఁడు కావలసి యిటులఁ జేయుచుండుటను గ్రహించి దృఢచిత్తుఁడై "యో దేవా! నన్నేటికి వెఱపించెదవు? నే నీవఱకుఁ గనిన మందు నాయొద్ద లేకపోయెనే? నా రెండవ కన్నునుగూడ నీకంటికి నమర్చుటకు నే వెనుదీయుదునే? నీవేల సందేహించెదవు? ఇదిగో చూడుము. ఇప్పుడ నా రెండవ నేత్రమును గూడ వూడఁదీసి నీ రెండవకంట నమర్చువాఁడ. నాకేమియు భీతిలేదు. దేవా! నీదయ నాయెడఁ గలుగ నే నిందులకా భీతిల్లెద? ఇఁక నీ మూఁడవ కంట రక్తధారలు ప్రవహించిన నేమిచేయుదునని యూ నీ సందేహము? దానికిఁగూడ వెఱవను జుమా! వేయేల! దేవా! నిజముగ నీ మూఁడవకంట రక్తధారలు ప్రవహించెనేని మనోదృష్టికి మూలంబగు నాదు ప్రాణంబుల నర్పించి నీ వేదనను మాన్పఁగలాఁడను. ఇది నా నిశ్చయము. నన్నిఁక నీవేమి చేయఁగలవు?" అనుచు డాయంబోయి రక్తము కారకుండ నీశ్వరుని కన్గొనఁ జెప్పు

కాలఁ దన్నిపెట్టి వాఁడిబాణంబునఁ దన రెండవ నేత్రము నూడఁదీయ సంసిద్ధుఁడై యుండెను.

మహాదేవుఁడు తిన్నని సంరంభమును జూచి తనలో "నీకఁ దడసిన దిన్నఁడు తన రెండవ కన్నునుగూడఁ దీసి వేయుననియుఁ దానుమఱలఁ దిన్ననికి నేత్రములఁ బ్రసాదింపవలయుననియు, నింకను దిన్నని దుఃఖపెట్టుట న్యాయము కాదనియు, నెంచి యధికసంభ్రమంబున లింగముం జీల్చుకొని కంటికొనమూనిన తిన్నని బాణమును జేతంబట్టుకొని "వత్సా! తిన్న! ఆగుమాగుము. ఏల ద్వరపడియెదవు? నీభక్తికి మది మెచ్చినాఁడ. నా నేత్రము బాగుపడినది. నీ రెండవ నేత్రము నూడఁదీయకుము. నీ మనోద్రఢిమను జూడ నీరీతిఁ గావించితిని. కాని నాకంటి కావంతయేనియు బాధలేదు. నీవీయుద్యమమును మానుము" అనుచుఁ దన్ను హరియు, వాణీనాథుఁడును, నష్టదిక్పతులును, నింద్రుఁడును, సేవించుచుండ నగజా లలామ ముద్దుఁ గేలఁ గేలం గీలుకొలిపి నిజరూపమున నాతని యెదుట నిలువంబడి యుండెను.

అయిదవ ప్రకరణము సమాప్తము.

తిన్నఁడు.

ఆఱవ ప్రకరణము.

ఈశ్వర ప్రత్యక్షము.

తిన్నఁడు తనకుఁ గాత్యాయనీ కాంతుఁడు దర్శనమీయ నించుక వడి నిలిచి యమితానందమున నైమఱచి ముకుళిత హస్తుఁడై యీశ్వర పాదంబులపైఁబడి సాష్టాంగ దండప్రణామంబులాచరించి యీశ్వరాజ్ఞఁ గ్రేవ నొదిగియుండెను. అప్పుడు హరుఁడు నిజాలయ సీమ నొదిగియుండిన పాఱునిఁజేరి "విప్రవర్య! నీవును దిన్నని భక్తిని గన్నులారం గాంచితివిగదా! ఇంకనైన నీతఁడు మహాభక్తుఁడని చెప్పవచ్చునా? ఈతఁడిచ్చు మాంసమును దినవచ్చునా? వీఁడొనర్చినయీరోఁతకు సహింపవచ్చునా? మహామహులనిపించుకొని కాయఁగసరులఁదినుచుఁ గానలనుండు మునులుగూడ నీతనితో సరిపోల్పఁబడఁ జాలరనుట

కేమియు సందియములేదుగదా? వీనిభక్తికి మెచ్చి వీని పూజ కంగీకరించుటలో నాలోప మేమియును లేదుగదా? నే నీతనికి లోనై యున్నాఁడ నన దోషమేమియు నుండదుగదా? నా వ్రతము నీకిపుడు బాగుగఁ దెలిసినదా? ఈతిన్నని భక్తికినీవును సంతసించితివా? నీకంటెఁగూడ వీఁడు భక్తుఁడన నీవంగీకరించెదవా? వీఁడు నన్నీకానఁ బ్రతిదినంబును నీవలెఁ గాక సేవించుచుండుటంజేసి నేను సుఖముగ నుండఁ గల్గినాఁడను. తిన్నఁడును నన్నేదిక్కుగ నెంచియున్నవాఁడు. మీయిద్దరు నా నిజకింకరులు. మీ సేవకు నేనెంతయు సంతసించితి. ఇఁక మీ రేమి గావించినను నాకు సమ్మతము. ఇది మొదలు మీకు లోనై యుండువాఁడ. ఇంకను వలసిన నేదేని వరముం గోరుఁడు." అని యమితానందమున వారలకుఁ జెప్పెను.

ద్విజకిరాతులు హరుని వరము వేఁడుట.

హరుఁడు సాక్షాత్కరించి తమ్ముపలాలించుటం జేసి ద్విజకిరాతులు యోగిజన దుర్లభమగు దివ్యజ్ఞానమును బొంది యానందకంపళిత గాత్రులును నానందాశ్రుపూరిత లోచనులును, గద్గదకంఠులును, ముకుళితాంజలులును నై "హా దేవ దేవా! భక్తవత్సల! యోశరణాగతత్రాత! ఆర్తత్రాణపరాయణ! లోకైకరక్షక! జగద్వంద్య! సాధుజనాభిమానీ! దక్షాధ్వరధ్వంసక! గిరిజామనోహర! గజాసుర శిక్షక! మదనసంహారీ! సన్నుతామరవంద్య! శాతుప గర్వాపహారీ!

రక్షింపుము. యోగిజనులకేని దుర్లభమగు నీ దివ్యరూపమును జూడఁగోరి మేమిటులఁ బరితపించుచుండ నాశ్రితావన తత్పరుండవై దివ్యరూపంబున మాకుఁ బ్రత్యక్షమైనాఁడవు. నీమూలమున జగజ్జనని యగు గిరిజయు మాకు నిజరూపమున దర్శనసుఖంబును గలుగఁజేసినది. నేఁడుగా మానోములు పండినవి. నేఁడుగా మాయీదేహములు మీకరస్పర్శంబునఁ గృతకృత్యము లయినవి. నేఁడుగా మావాక్కులు పవిత్రతనందినవి. అహాహా! నిన్నుఁ గన్నులారఁ జూడఁగలిగిన మా భాగ్యమేమని చెప్పఁగలారము? చిరకాలము నుండియు నీ దివ్యరూపము జూడఁగోరి యితరములవీడి కాయలే తినుచుఁ గానలనే వసించుచు, నిద్రయననేమో యెఱుంగక యున్నారము. దేవా! నీవీనాటికి మాయెడఁ బ్రసన్నుఁడవైతివి. శంకరా! నీయాశ్రితవాత్సల్యమును నీప్రాభవమును, నీవు భక్తులయెడఁ బూనిన ధృఢవ్రతమును, వాకొన వేనోళ్ళవాఁడును జాలఁడన నజ్ఞానతిమిరమగ్నులమగు మేమా వాకొనువారము? మేము భవసాగరమగ్నులమై పుట్టుచు గిట్టుచు నేన్నటికిని ముక్తిగానలేక యెటులనో నీ సాన్నిధ్యమును జేరినారము. దేవా! యిమ్మహాపట్టున దరిఁదేల్పవా? మఱియు శంకరా! నీ దివ్యతేజము జగన్మిథ్యయని చాటుచు మమ్ముఁబొంద మాయాన లడుగంటినవి. మనము స్వాస్థ్యమును జెందినది. దేహాంబుపై మోహంబును బోయినది. నేటికి నీదయ పెంపున నిష్కాముల

నైతిమి. మాకిఁక వేఱొండు వరమున్నదే? యిమ్మాటుల మన్నించినఁ జాలును. దేవా! జగములును, నంతరాత్మయు, సాక్షియు, నీవయంచు నిగమములు సహస్రముఖములఁ ఘోషించుచుండ వినియు మేము వేఱొండు వరమును వేడగలారమే? నీవు మాయెడ సంపూర్ణవాత్సల్యముఁ జూపనెంచితేని నీలో మమ్ము గలుపుకొని పునర్జన్మము లేకుండఁ జేయుము. ఇంతకు మించిన వరము మాకులేదు. శంకరా! నేనజ్ఞానతిమిర రమ మానుఁడను. వీఁడన్ననో హీనకులజుఁడగు కిరాతుఁడు. నీవిపుడు మమ్మడిగియేనా నీదివ్యరూపమును జూపినాఁడవు? నీదివ్యరూపమును జూపిన మాడ్కి భవప్రయాసమును మాన్పుము. వేయేల! శంకరా! మా యూహలు నీయూహల కెక్కుడగునే? నీచిత్తమెట్లుండిన నట్లు చేయుము. మా మన మిదివఱకే యానందజలధి నోలలాడుచుండినది. వరమీతలంపు గలదేని యుష్మత్సాయుజ్య సుఖము నిమ్ము" అనుచుఁ బ్రార్థించిరి.

ద్విజ కిరాతులు హర సాయుజ్యము నందుట.

ద్విజకిరాతులు శివసాయుజ్య సామ్రాజ్యమును గోరి సాష్టాంగ దండప్రణామముం జేయుచు నీశ్వరుని యెదుట నిలువ వారలఁ గనుగొని మహేశ్వరుఁడు "వత్సలారా! మిము మెచ్చితి. మీరిఁక విచారింపకుఁడు. మీకు నేటితో భవబంధములు తీఱినవి. ఇది మొదలనంతమగు మదీయ సాయుజ్య

సామ్రాజ్యము నాచంద్రతారకముగఁ బాలింపుచు ముదంబున నుండుఁడు" అని సెలవొసంగి బ్రహ్మాది దేవతలును, గరుడ కిన్నర యక్షాదులును, గిరిజామ తల్లియు, నీశ్వరుని సామర్థ్యమును, భక్తపారతంత్ర్యమును, గీర్తించుచుండ సపరివారంబుగఁ గైలాసంబున కేగెను.

తిన్నఁడీశ్వర సాయుజ్యమును బొందుట కేమి కొదువ? తిన్నఁడు సామాన్యుఁ గిరాతుఁడే? ఎన్నఁడైనఁ గిరాతులు ముక్తింగనఁజాలిరే! నాఁడు నారాయణసఖుఁడై నారాయణ ప్రతిష్ఠాపిత ధర్మరాజ్య శాసనకర్తయగు నరుఁడు కాఁడే! యీతిన్నఁడు మఱియు నాఁడు కృష్ణసహాయమున క్షాత్రధర్మ పురస్సరుఁడై కురుకులాటవీదహనముం గావించిన యర్జునుఁడే యిప్పుడీశ్వర సహాయమున సంసారాటవీ దహనముం గావించె. నాఁడు శ్రీకృష్ణార్పణముగ వైరిజంతునికాయంబులఁ జెండాడిన ఫల్గునుఁడిపు డీశ్వరార్పణంబుగ ఘాతుక జంతువ్రల సంహరించె. మున్న విలాసంబుగ నారాయణుని పంక్తిం బంచ విధాహారంబుల మెసంగు విప్వంచుండీయెడ హరునితోడఁ గోలామిషఖండంబుల నవ్వారిగ మెసంగె. పూర్వము శాస్త్ర చోదితముగ నారాయణార్చన నాచరించిన పార్థుఁడు నేఁడు తద్భిన్నమతంబున హరునిఁ బూజించె. చిన్న నాటనుండియు, నారాయణునితోఁటిదే లోకమనుచు నాతఁడే దైవమనియు నాతఁడే సఖుఁడనియు, నాతఁడే జనకుఁడనియు, నాతఁడే ప్రభు

వనియు, నాతఁడే చుట్టమనియు, నెంచి సేవించు నరుఁడేయిపుడు తిన్నఁడై యీశ్వరుని కంటెఁ దనకాప్తులు లేరని యాబాల్యము నుండియు నాతనినే సేవించి తుదకు ముక్తిఁ గనఁగలిగెను. కృష్ణసహాయ్యంబున ఘోరకాంతారమును సుఖమని యెంచిన యానరుఁడే యీ తిన్నఁడై యీశ్వర సహాయమున నడవి నొంటిమనఁగలిగె. లోకకంటకులఁ జెండాడి కృష్ణార్పణముగ హయమేధమును ధర్మరాజుచేఁ జేయించి రమానాథుని సాయుజ్య సామ్రాజ్యమును బొందిన కిరీటియే యిపుడు తిన్నఁడై యీశ్వరార్పణంబుగ స్వనేత్రంబుల నర్పించి యోగిజన దుర్లభమగు హరతాదాత్మ్య సుఖమును బొందె. ఆయర్జునుఁడే యీ తిన్నఁడు.

పరిసమాప్తము.

శ్రీరామచంద్రార్పణమస్తు.

గుణనిధి

మొదటి ప్రకరణము.

కాంపిల్య నగరంబునందు యజ్ఞదత్తుఁ డనువిప్రపుంగవుం డొకండు గలండు. అతఁడు సద్గుణగరిష్ఠుఁడై మెలఁగుచుఁ దండ్రియాజ్ఞ విద్యాభ్యాసమునకై గురుగృహంబున కేగి యతని సేవఁ జేయుచుఁ జతుర్వేదంబుల నభ్యసించి వేదాంగంబుల పారంబుఁ జూచి యజ్ఞాదిక్రతువులఁ జేయించుటయం దసమానుఁడై గుర్వాజ్ఞ నిజజనకులఁ జేరె. తోడనే యాతని జనకులు సకలవిద్యా పారంగతుఁ గుమారుం జూచి యధికానందంబున నోలలాడి కులీనయు, సద్గుణవతియు, సులక్షణయు సమవయస్కయు నగు నొక కన్యను వివాహముఁ జేసిరి.

యజ్ఞదత్తుఁడు తన యభివృద్ధిని గోరు జనకులకు సేవఁ జేయుచు నిజభార్యం గదిసి సాంసారిక సుఖంబుల ననుభవించుచుండె. అతఁ డనుదినమును బ్రత్యూషకాలంబున లేచి నదీ

తీరంబున కేగి యయ్యెడ సచ్ఛాత్రుఁడై యఘమర్షణ స్నానమాచరించి యర్ఘ్యాదివిధులఁ గావించుకొని యింటికి వచ్చుచుండెడివాఁడు. నిజభర్త స్నానమాడి వచ్చుసరికి భార్యయు లేచి కాలోచిత కృత్యంబులఁ దీర్చుకొని నిత్యానుష్ఠానంబునకు వలయు సాధనంబులఁ గొఱంతలేకుండ సమకూర్చియుంచెడిది. యజ్ఞదత్తుఁ డగ్ని కార్యాది విధుల నెరవేర్చుకొని శిష్యుల రావించి వేదంబుల, శాస్త్రంబులఁ జెప్పుచుఁ గుతుపకాలంబగు పరికి యింటికి వచ్చిన యతిథుల నాదరించి వారితో నతిరుచ్యంబులగుఁ బదార్థంబుల భుజించుచుఁ గాలముఁ గడపుచుండెడివాఁడు. ఇట్లుండఁ గొంతకాలంబునకు యజ్ఞదత్తుని తలిదండ్రులు స్వర్లోక నివాసంబున కేగిరి. అంతయజ్ఞదత్తుఁడు దలిదండ్రులకుఁ బారలౌకిక క్రియల విధివిధానంబునఁ గావించి యనంతరము కులాచారము ననుసరించి యాగంబులఁ గావించుచు [illegible] దమ్మను గలిసి సుఖంబుగ జీవనంబు నలుపుచుండెను.

—♦ యజ్ఞదత్తుఁడు రాజ గురువౌట. ♦—

అంత నొక కొంతకాలంబున కాపత్తనం బేలు రాజు యజ్ఞదత్తుని సత్కర్మ కలాపంబులకు మనంబున ఘనంబగు నానందంబు నంది యాతని నిజగురువుగఁ జేకొన నుప్పతిల్లిన తలంపు తన్నుఁ ద్వారసేయ సహచర ద్వితీయుఁడును, వినీత వేషుండునునై యజ్ఞదత్తుని యిలు సేరి యాతని దర్శనమున కెదురు సూచుచుండె. తోడనే దౌదాల నుండినే యాతని

శిష్యులు చేరంజని యాతని సుచితాసనాసీనుం గావించి యజ్ఞదత్తున కీవార్త విన్నవించిరి. యజ్ఞదత్తుండు రాజాగమనమును విని త్వరమాణ హృదయుండై యేతెంచి నిజాంగణసీమందనకై వేచియుండిన భూజాని నాదరించె. రాజు తన్నాదరించిన యజ్ఞదత్తునకుం గుశలవార్తలం జెప్పి "విప్రోత్తమా! సకల ధర్మసాధనంబగు భవచ్ఛరీరంబు నీరోగంబుగ నున్నదియే తావకీనులగు శిష్యులు యుష్మత్పాదసేవారతులై వేదాది విద్యల నభ్యసించుచున్నవారే? మీచేయు క్రతువులకును నతిథి సంతర్పణంబులకును లోపంబులేకుండ మీకు సుఖజీవనంబు జరుగుచున్నదియే?" యని భయభక్తియుతుండై కేల్మోడ్చియడుగ యజ్ఞదత్తుండు రాజు తనయెడం జూపిన వినయంబున కెంతయు మనంబున ముదంబందె "రాజా! మీబోటి పరిభువులు ధర్మంబుగ భూమిని బాలించుచుండ మాదృశులకు లోపంబులు గలుగ నేర్చునే? నీ ధర్మపరిపాలనంబున మాకు సమస్తంబై యున్నయది. మాకే విషయంబునను గొఱంత యిసుమంతయును లేదు. కాని సుకుమార దేహులగు మీకు శ్రమంబు గలుగంజేసి యిటకు రావించిన యీకార్య గౌరవంబెట్టిదియో వినంగోరి మనంబు కరంబు త్వరపడుచున్నయది" యని యన నాతండు మందహాసంబుం జేయుచుం "బండితోత్తమా! మీ గుణగణంబులు నన్నుం ద్వరసేయ నే మీపాదసేవం గోరి యిటకు వచ్చినాఁడ. కాన నా ప్రార్థన మన్యథాకరింపక

నన్నేక శిష్యునిగం జేకొని నాచేయు సపర్యలనందుచు నన్నును, మా వంశీయులను దరింపఁజేయుఁ"డని కడుంగడు వినయంబునఁ బ్రార్థింప యజ్ఞదత్తుం డంగీకరించి రాజునకుం సెలవొసంగి యానాఁడు మొదలనవరతము రాజభవనమునకుం బోవుచు నారాజుచే ననేకంబులగు యజ్ఞంబుల నిర్విఘ్నంబులుగం జేయించుచుండె. రాజును యజ్ఞదత్తుని యభిమానమునకు సంతసించి యాతని కమితంబుగ ధనంబు నొసంగుచుం దదనుగ్రహపాత్రుండై మెలఁగుచుండె.

సోమిదమ్మ.

యజ్ఞదత్తుండు రాజపూజితుండై యమితంబుగ ధనంబును సముపార్జించి యింటం బెట్టుచుండ సోమిదమ్మయు ననవరతము భర్తృసుఖంబునే కోరుచు నేవిషయంబునను బ్రాణనాయకున కడ్డురాక యాతనికిం దోడునీడయై మెలఁగుచు దానధర్మంబులం గ్రతువుల బ్రాహ్మణ పూజలం జేయు ప్రాణేశ్వరు ననుసరించుచుండెడిది. యజ్ఞదత్తుఁడు కులవతియు, గుణవతియు, ధర్మశీలయు, నగు సోమిదమ్మ తనయెడం జూపు భక్తికి, ననురాగంబునకును సంతసించి సోమిదమ్మ తనకు సత్కళత్రంబగుటం జేసియే తనకిట్టి యభివృద్ధియు, సద్బుద్ధియు, రాజపూజయు సంభవించుచున్నవి యని తలంచుచు నామెకు సర్వ విధంబుల సంపూర్ణ స్వాతంత్ర్యము నొసఁగి తాను రాజతోడిదే లోకమనుచు నుండెడివాఁడు. పాపము! సర్వ

విధ సౌభాగ్యంబుల నంది లక్ష్మీ నారాయణులం బోలియుండిన యాదంపతులకు వంశోద్ధారకుఁడగు సుతుని మాత్ర మా దైవము ప్రసాదింపఁడయ్యె. దానంజేసి సోమిదమ్మ "యయ్యయో! యిన్ని దినాలనుండియుఁ గాఁపురముఁ జేయు మాకొక సుతుఁడు లేడయ్యెనే? మాకెంత భాగ్యముండిననేమి? యెన్ని ధర్మకార్యములఁ జేసిననేమి? మాకీ లోపంబెట్లుపోవును? మమ్ముల నిఁక నీభవాబ్ధిఁ దరిఁజేర్చు వారెవరు? సుతులంగని వారలఁ బెంచివారు దరిఁజేరి ముద్దులొల్కు బల్కుల బల్కుచుండ వినియానందించు భాగ్యము నాకీజన్మంబునఁ గలుగదయ్యెనే? నేనేమిసేయుదును? మఱియుఁ బురాణంబులు పుత్త్రులులేని వారికిఁ బుణ్యగతు లుండవనియుఁ బున్నామనరకము సంప్రాప్తించుననియుఁ జెప్పుచున్నవే? దానంబులును యజ్ఞంబులును, వ్రతంబులును, సత్సుతునిఁ బోలఁ జాలవని వేనోళ్ళం జాటుచున్నవే? లోకంబులోని యువిదలు నిజ సుతుల కుపనయనాదులఁ గావించి వారి సంతోషమే తమ సంతోషమనియు, వారి సుఖమే తమసుఖమనియు నెంచి సదా వారికై పాటుపడుచుండ్రు నాకట్టి భాగ్యములేకపోయెనే? యని యనవరతము విచారించుచుండెడిది.

—♦ యజ్ఞదత్తుని విచారము. ♦—

యజ్ఞదత్తుఁడు తనకుఁ బుత్త్రసంతతి లేమిం జేసి తన్నుఁగని విద్యాబుద్ధులఁ గఱపిన పితరుల ఋణముఁ దీర్ప నుపా

యాంతరముం గానక దీనుఁడై యాశ్రితావన తత్పరుఁడగు నీశ్వరు నుద్దేశించి "యో దేవదేవా! శంకరా! దీనరక్షకా! నేననవరతము నిన్ను ధ్యానించుచు నిన్నే దిక్కుగ నెంచి యుండ నాకొక పుత్త్రసుఖమును దప్ప నితర సుఖముల నన్నిటి నొడఁగూర్చితివి. ఎన్నిసంపద లుండినను బుత్త్రసంపద లేక లాభ ముండునే? జను లందఱును సంసార సాగరమును దాటుటకు సుతుండను నుడుపమును గోరుచుంట నీవెఱుంగవే? ఈశ్వరా! నాకును నాపితరులకును బున్నామ నరకమును గలుగఁజేయ నెంచితివా? అపుత్త్రకుఁడ నగు నేను దర్పణోదకముల విడుచుచుండ స్వర్లోక నివాసులగు నాపితరులు "అయ్యయో! వీనితో మన వంశ మంతరించుచున్నదే? వీనియనంతరమిఁక మనకు జలంబుల నెవరు విడతురు? ఏజన్మమునఁ జేసిన సుకృతముననో మన నీటనుండినను బుత్త్రునికి సంతతిలేమిం జేసి నరకమునఁ బడనున్నారమే" అని కుందుచుఁ దర్పణోదకములఁ బానముఁ జేయుచుంద్రు. నేనింత దనుక భాగ్యశాలిననియుఁ బుణ్యవంతుఁడననియు మనంబున నెంచి సంతసించుచుంటినే కాని యపుత్త్రకుఁడనని మాత్ర మెంచుటలేదు. ఉమాధవా! లోకమున జనులు నిజసుతులు గజ్జలందియలు మొరయఁ బర్వులిడుచు ధూళిధూసరిత గాత్రంబులఁ దమ యంకపీఠిం జేరి రదనకుట్మలంబులఁ జూపుచు నస్పష్టాక్షరంబుగఁ బల్కుచు నిర్మ

మిత్తంబుగ హసించుచుండ విని కని యానందించు చంద్రుఁ. నా కిట్టి యానందము గలుగదయ్యెనే? నాకును లోకము లోని వారికివలెఁ బుత్త్రదర్శన సుఖమును గలుగఁజేయవే? అపుత్త్రకులగు జనులు గార్హపత్యమున నుండిన నేమి లాభమేమి? సంతతియుండిన గదా గార్హపత్యమున సుఖము? వేయేల! దేవా! మాకొక సుపుత్త్రునిఁ బ్రసాదించి నాయెడ నీకుఁ గల వాత్సల్యమును బ్రకటింపు మనుచు వేఁడుకొని యింటికేగుసరికి సోమిదమ్మయుఁ బుత్త్రులు లేమికిఁ గుందుచు నాథుని సమీపించెను. పురుషుఁడగుటను విశేషించి విద్యాశాలి యగుటను యజ్ఞదత్తుఁడు పుత్త్రులు లేరని విచారించు నిజభార్య నెంతో యోదార్చి యిరువురును బుణ్యవ్రతముల నధికంబుగఁ జేయుచుండిరి.

—♦ పుత్త్రప్రాప్తి. ♦—

పుత్త్ర సంతతి లేమికి మిగుల వగలం బొందుచున్న సోమిదమ్మకుఁ గొన్నినాళ్లు గడచుసరికి దైవానుగ్రహంబున గర్భంబు నిలిచె. తోడనే యజ్ఞదత్తుఁ డమితానంద పరవశుఁడై గర్భదోహదంబులఁ గావించి గర్భస్థ శిశురక్షణ నైపుణ్య వ్రతంబుల నధికంబుగఁ గావించుచుండె. సోమిదమ్మయుఁ జిరకాలమునకుఁ గలిగినఁ భాగ్యమునకై మదిని సంతసించుచు నిత్యదానంబుల దేవపూజల బ్రాహ్మణ భోజనంబులఁ ననవరతముఁగావించుచునవమాసంబులునిండనొక ముహూర్తంబున

మారసదృశాకారుఁ గుమారుం గనియె. తోడనే యజ్ఞదత్తుఁడు పుత్త్రోత్సవముం జేయించి జాతకర్మకలాపంబులఁ గావించి బాలునకు "గుణనిధి" యని నామకరణంబును భార్య యనుమతిం గావించి తాను సకలశాస్త్రపారంగతుఁ డగుట నిజసుతుని భావిదశను జూచి మున్ముందా బాలుఁడు దుష్ప్రవర్తనుఁడు కాఁగలఁ డనియు, నాతని వలన నిజమనోరథ మీడేరఁ జాలదనియు నెఱింగి దానిని దన మనంబున భద్రపఱచి భార్యకుఁ జెప్పకుండ వానిని దగు శిక్షలో నుంపవలయునని మాత్ర మెంచుచుండెడివాఁడు. సోమిదమ్మ మాత్రము కానక కన్న సంతానమగుటచే నాతని నమితంబుగఁ బ్రేమించుచుండె. బాలుఁడును దినదినాభివృద్ధి నందుచు శైశవము నతిక్రమించె. యజ్ఞదత్తుఁ డాతని కుపనయనాది కర్మకలాపంబుల విధివిధానంబున జరిపించి వేదాదివిద్యల నభ్యసించుటకై తగు గురువుల యొద్దకుఁ బంప నిశ్చయించి భార్యకుఁ జెప్పి యొప్పించెను.

—♦ విద్యాప్రారంభము. ♦—

యజ్ఞదత్తుఁడు నిజపుత్త్రుని గురుసమక్షమున వీడిపోవ నాతఁడు గురుల యుపదేశంబులఁ బాటింపక తోడిబాలురు చదువుచుండ వారల నిందించుచు గురువులకుఁ దెలియకుండ నెటకేనిపోయి దుష్టులఁ గలిసి తల్లికిఁ దెలియకుండ నాఁడుచుండెడివాఁడు. సోమిదమ్మ పుత్త్రమోహమున నాతనిచెయ్వుల

కంతరాయమును గల్పింపక తనకుఁ గల గారాబమునే చూపించుచు గాని యాతనిఁ దగువిధంబున శిక్షింపఁజాలదయ్యె. గుణనిధి తనకుఁ గల భాగ్యంబునకుఁ దోడు యౌవన సంపదయు దానికిఁదోడు దుస్సహవాసంబును దానికిఁదోడు సోమిదమ్మచూపు వాత్సల్యంబును వృద్ధియగుచుండ ముచ్చటకైనను జదువనుదాని నెఱుంగక యూరఁదిరుగు దబ్బరలంగలసి చరించుచు రహస్యంబుగ నింటఁగల ధనంబును జేకొని దుండగీడులఁ గలసి దుర్వ్యయంబులఁ గావించుచు దుర్వ్యసనంబులకు లోనైయుండెడివాఁడు. పాపము! సోమిదమ్మ పిల్లవాఁడు బ్రతికి యుండినఁ జూచుకొనవచ్చుననియుఁ జిన్నతనంబగుట నీరీతిగ నున్నాఁడు కొన్ని కాలమువచ్చిన వాఁడే బాగుపడి కులాగత ధర్మ పరిపాలకుఁడగునని యెంచుచు గారాబమున వానిని రక్షించుచుండెను. ఆమె తనకుఁ దనయుని యెడఁగల వాత్సల్యమునే ప్రధానముగ నెంచుచుండెడిది. కాని యాతని భావిదుర్దశను మాత్రము పాటింపకుండెడిది. గుణనిధి లోపము లేకుండఁ దల్లి తన్ను సంరక్షించుటం జేసి నిర్భయుఁడై యూరఁ దిరుగుచుండెను.

—♦ యజ్ఞదత్తుఁడు తనయుని ప్రవర్తనము నెఱుంగుట. ♦—

గుణనిధి యిట్లు తిరుగుచుండ షోడశవర్షంబు లతిక్రమించినవి. కాని బాలునకు మాత్రము విద్యయనునది లేశమైన నలవడలేదు. దుస్సహవాసము వృద్ధియయినది. దానికిఁ దోడు దుర్వ్యసనంబులును మెండయినవి. తల్లియుఁ గుమారుని వర్తనమును గుర్తించియుఁ దగు శ్రద్ధఁజేకొని బాలుని సత్ప్రవర్తనము కలవానిఁగఁ జేయవలగు యత్నముం జేయఁడని మాత్రము యజ్ఞదత్తునకుఁబిల్లవానియందుఁగల వాత్సల్యంబునఁ జెప్ప సాహసింపదయ్యె. ఒకనాఁడు బ్రాహ్మణుఁడు పిల్లవానిని విద్యావిషయంబునఁ బరీక్షింపఁ దనకు సమయముచిక్కనందుల కెంతయు విసఁసలాడుచు నెటెటో సమయము నన్వేషించి పిల్లవానిం బిలువఁ బిల్లఁడింట లేఁడయ్యె. అంత సోమిదమ్మను బిలిచి పిల్లవానిజాడ నామెనడుగ "నిప్పుడె పాఠముఁ జదువుకొన గురుసదనంబున కేగె" నని చెప్పె. తోడనే యజ్ఞదత్తుఁడు గురుసదనంబున కేగి యట నిజసుతుఁడు గానరామి గురుని సమీపించి పిల్లవాని వృత్తము నాతని నడుగ "మీ సుతుఁడు నాయొద్ద కెప్పుడును వచ్చుటయేలేదు. నేనెన్నిసారులు రావింప యత్నించినను గనఁబడుటయునులేదు. ఇంట నెప్పుడును లేఁడనియే తెలియుచున్నది. మఱియు భవత్సూనుఁడూరనుండు దుష్టుల సావాసముఁ జేయుచున్నాఁడని నాకుఁ దెలియవచ్చినది. ఈ వృత్తమును మీకు విన్నవింప యత్నించుచున్నాను." అని గురుఁడు వలుకఁ గోపంబున నింటికేతెంచి భార్యను జూచి "ఓసీ! లేక లేక కలిగినసుతుఁడు బుద్ధిమంతుఁడై మనలను గులమును సముద్ధరింపఁ గలాఁడని యెంచి మనంబున నమితానందమును బొందుచుండ నీవు వానిని గడు గారాబమునఁ జూచుచున్నావే కాని తగు బుద్ధిఁజెప్పి వానిని సార్థక నామునిగ

జేయ నెంచవైతివిగా? నేను వీఁడుద్భవించిన కాలముననే మనకు వీఁడు పరిచర్యఁ జేసి యవసానమున నూర్ధ్వలోకక్రియలను జేయఁజాలఁడనియుఁ గులాచారమును నిలుపలేఁడనియు, మనకుఁ గల గౌరవమును గూడఁ బోఁగొట్టుననియు, వంశముఁ జెఱచుననియుఁ దలంచి యున్నాఁడను. నా తలంపున కన్యథాత్వమేల కలుగును? నీవు కులసతివనియు, గుణవతివనియు, నీయం దుదయించినవాఁడు సత్సుతుఁడు కాఁగలఁడనియు నీకి నాకే విషయమునను లోపము లేదనియు మనఃపూర్తిగ నెంచి నీకు సర్వస్వాతంత్ర్యము నొసంగి రాజభవనంబునకుఁ బోవుచున్నాఁడను. నీవును నే నొసంగిన స్వాతంత్ర్యమునకుఁ దగు ఫలము నీయనెంచి సుతుఁడు చదువక యూరఁగల దుష్టులఁ గలిసి యాడుచుండ వానిని దండించి తగు బుద్ధులఁ జెప్పక యుపేక్షించి వంశమును బాడుచేయఁ దలంచితివి. నీ పుత్త్రునకుఁ బదునాఱు వత్సరములు గతించినవి. ఇంత దనుక సజ్జనసావాసమన్న నేమో యెఱుఁగని వాఁడిప్పుడేరీతి బుద్ధిఁ గలిగి సజ్జనులఁ జేరఁగలఁడు? పోనీ నే నాతనిని జేరఁదీసి విడువక శిక్షింతమన్నను నాకు స్వాతంత్ర్యమును జీవిక యొసంగదు గదా? ఒకవేళ శిక్షింతమన్నను వానికా కాల మతిక్రమించినదే? ఇఁక వానిని మనము మిత్త్రునివలెఁ జూడవలసినదే కాని మఱియొక రీతిఁ జూడ వలనుపడదు గదా? నీవింతవఱకు వానిని గారాబమునఁ బెంచుచు వాని చెయ్వుల కంతరాయ

మునఁ గల్పించి వానిని బుద్ధిమంతునిఁగఁ జేయఁజాలవైతివి గదా? ఇఁక నీవైనను వానిని శిక్షింపఁ జాలవే? అయ్యయ్యో! నీవు వాని భావిదురవస్థం గనుఁగొన నేరక వానికి శత్రువవైతివే? నీవా వానికి నిజమగు తల్లివి? ఇదియా నీవు వానియందుఁ జూపు వాత్సల్యము? అహహా! చిన్ననాటనుండియుఁ దగు శిక్షనందని బాలుఁడు కులీనుఁడయ్యు సత్ప్రవర్తనుఁడును, విద్యావంతుఁడును, నెట్లు కాఁగలఁడు? ఈ పుత్త్రుఁడు కుల గౌరవము నేరీతి నిలుపఁగలఁడు? లోకమున నందఱును నన్ను దీక్షితుండని పిలుచుచు నమితంబుగ గౌరవించుచుండ నాపుత్త్రుఁ డవివేకియు గుణహీనుఁడును దుస్సంగతుఁడును నై తిరుగుచున్నాఁడే? అట్టి వాఁడు నా కొడుకని నే నెట్లు చెప్పుకొనఁ గలాఁడను? అని నిందించుచుఁ బరిపరి విధంబులఁ బుత్త్రుని యయోగ్యతకు విచారించుచుండ సోమిదమ్మ యించుక ధైర్యమూని సుతుని యవగుణం[illegible] మఱుఁగుపుచ్చ నెంచి "అయ్యా! తామూరక యెందులకు విచారించెదరు? నే ననవరతముఁ బిల్లవానిని దగు విధంబున శిక్షించుచున్నానే కాని యెన్నఁడును ముద్దుజేసి యెఱుఁగను. మఱియుఁ గురువులు సెప్పిన పాఠములను జదివినఁగాని యెన్నఁడును దిండియైనను బెట్టుటలేదు. మీ కెవరో మన పిల్లవాని వినయసంపదకును, సౌందర్యగరిమకును, సౌశీల్యమునకును సత్ప్రవర్తనమునకును, బుద్ధి వైశాల్యమునకును సహింప

జాలక తమకుఁ దోఁచినటులఁ జెప్పిరి. మీరును బరుల మాటలనే "ఇంటిచెట్టు మందునకుఁ బనికిరా"దను నట్లు నమ్మి నిర్దోషులమగు నన్నును, నాపుత్త్రుని నిందించుచుఁ గులమును బాడుచేసితి మనియుఁ బాడుచేయుచున్నా మనియుఁ బాడుసేయ నున్నారమనియు నేమేమో చెప్పుచున్నారే కాని మాయం దిసుమంతయు దోషము లేదని మాత్రము గ్రహింప రైరి. మన పిల్లఁడు తోడి బాలురఁ గలిసి చదువుకొని యింటికి విశ్రాంతికై సాయం సమయమున గ్రీడించుచు జీఁకటియగు నంత కిలుసేరి సంధ్యవార్చి యన్నముఁ దినుటకైనఁ దీరిక లేకుండఁ బాఠంబులఁ జదువుకొనుచుండును. తమకుఁ దీరిక లేమిం జేసి పరుల మాటలను నమ్మి యిటుల మమ్ముల నిందించుచున్నారు. కాని వాని గుణగణంబుల నొకసారి తాము పరీక్షించిన నాతఁడు సార్థక నాముఁడని మీరే చెప్పితీరెదరు. మఱియు నాతని రూపరేఖా విలాసంబులకు లోనై యొంద ఱెందఱో పిల్ల నిత్తుమనుచుఁ జెప్ప రా నేను మాపిల్లవానికి విద్యాపూర్తియగు నంతవఱకుఁ బెండ్లి సేయనని మోమోటమి వీడి మన గుణనిధి వినుచుండఁ బల్కుచుందును. దానంజేసి వాఁడు పూర్వముకంటె నెక్కుడు శ్రద్ధఁజేకొని చదువు కొనుచున్నాఁడు. ఇఁక మీరు లేనిపోని విచారమును మనమునం దుంచుకొనక నిర్విచారంబుగ నుండుఁడు. వేయేల! పిల్లవానిని సద్గుణునిగఁ జేయు భారము నాయది. ఇఁకఁ గొన్ని దినములు

గడచిన వాఁడును మీవలె దీక్షితుఁడు కాఁగలఁడు. అప్పుడు మీరే సంతసింతురు. ఇప్పుడు నేనెన్ని చెప్పినను మీరు సంతసింపరు. అయినను నామాటల విశ్వసించి వానికిఁ దగిన కన్య నొకతెను దెచ్చి వివాహముఁ జేయ యత్నింపుఁడు" అని యేమేమో దీక్షితునకు నమ్మకము కలుగునటులఁ జెప్పెను. అంత నాదీక్షితుఁడు భార్య మాటలను నమ్మి రూపవతియగు నిజ స్యాలుని సుతను గుణనిధికి వివాహము గావించి భార్య నుద్దేశించి "సోమిదమ్మా! నీ చెప్పిన చొప్పున గుణనిధికిఁ బెండిలి గావించితిని. నీవిఁక వాఁడు చదువుకొనునట్లును, సంధ్య వార్చునట్లును, నగ్నికార్యము జేయునట్లును శిక్షించుచుండుము" అని నయమునను భయమునను జెప్పి తాను యథాపూర్వము రాజగృహమునకుఁ బోవుచుండెడివాఁడు.

ప్రథమ ప్రకరణము సమాప్తము.

గుణనిధి.

రెండవ ప్రకరణము

గుణనిధి వర్తనము

వివాహముఁ జేసి యజ్ఞదత్తుఁడు సుతుని దగువిధంబున శిక్షింపుమని భార్యకుఁ జెప్పి తాను వ్యాపారాంతర నిమగ్నుఁడై యుండ నొకనాఁడు సోమిదమ్మ గుణనిధినిఁ బిలిచి యాతని విషయమై తనకును భర్తకును జరిగిన సంవాదమును బూర్తిగ జెప్పి వంశాచారమును, సుగుణ గణ సంపాదనము వలన గలుగు లాభములను జెప్పి సద్బుద్ధిఁ జేకొని గురుల యాజ్ఞా పాలకుఁడవై వేదాది విద్యల నభ్యసింపుమనియు లేనిచో నీ తండ్రి నిన్నును నన్నును బహిష్కరించుననియు నుపదేశించి గురువులయొద్దకుఁ బంపుచుండెడిది. యాజ్ఞదత్తి తల్లి చేసిన యుపదేశములఁ జెడచెవిం బెట్టి యిదివరకు ధనమునకై తన్నాశ్రయించి చేదోడు వాఁదోడుగ నుండి చరించు గర్భ దరిద్రులగు మిత్రులే తనహితమును గోరుచున్నారనియు వారి

యుపదేశమే తనకు లాభకారి యనియు నెంచి వారలతో యథాపూర్వముగఁ జరింప మొదలిడెను. దరిద్రులగు నా కపట మిత్రులు తాము దుష్టులగుట వానిని గూడఁ జెడుప నెంచి దమ దుర్వ్యసనంబులకై వానికి నమ్మకముఁ బుట్టించి యాతని ధనమును వెచ్చింప నెంచిరి.

సంప్రాప్త యౌవనుఁడగు గుణనిధి యనవరతము నట విటపీటమర్దకాల చేటకులం గలసి తిరుగుచుండెడివాఁడు. కాని యిసుమంతయేని తాను దీక్షితుని సుతుఁడని మాత్ర మెఱుంగక తన సఖులతోడిదే లోకమనుచు నొక్కొక్క తఱి నాస్తికులం గలిసి బ్రాహ్మణాచారమును నిందించుచుఁ దా నాచారహీనుఁడై చరించుచు, గులక్రమాగతములగు త్రేతాగ్నులఁ బరిహసించి యగ్నికార్యమును జేయు మనియు సూర్యోదయాత్పూర్వమే లేచి సంధ్యావందన మాచరింపుమనియు బోధించు తల్లిని మోమోటము లేకుండ నిందించి యామె యొనఁగూర్చిన పరికరములను విరఁజిమ్మిచు గృహదేవతలు శపించు ననియుఁ గులీనుల మగు మన యింట ననాచారము ప్రబలఁగూడదనియుఁ దల్లి చెప్పుచుండ నామె మాటలం జెడచెవిం బెట్టి నిజ మిత్రులు తనకై యెక్కడ వేచియుందురో యను భయంబున సిద్ధపఱచి యుంచిన వంట కములఁ గంతదఘ్నములుగ భుజించి తన కా దినమువఱ వలయు ధనమును దల్లి యెఱుఁగకుండ గొంపోయి స్నేహితులు

చెప్పిన చొప్పున ధనమును వ్యయపఱచుచు వారిని వీడ నేరక తిరుగుచుండు. మఱియు గుణనిధి వయసునకు దోడు ధనము కూడ వృద్ధియగుచుండెడిది. ధనముతోఁ గూడ హితులును వృద్ధియగుచుండెడివారు. వారితోఁగూడ దన యవివేకమును ప్రబలఁజొచ్చినది. దానికిఁ దోడుగ దుర్వ్యసనములును బ్రబలినవి. లోకమున "సురూపసంపద, ధనము, స్వచ్ఛంద వృత్తి, దుస్సహవాసము" నను నివి యుండిన మానవుఁ డచిరకాలముననే భ్రష్టుఁడగుటకు సందియ మించుకయు నుండదు. ఆరీతినే యనర్థ పరంపర యంతయుఁ గులీనుఁడగు గుణనిధి నాశ్రయించినది. పాపము యజ్ఞదత్తికిఁగల మిత్రులందఱును వాని ధనమును లాగి యాతని సర్వ విధంబులఁ జెరుపఁ దలంచుచు నిక్కంపు హితుల మాడ్కిఁ జరించుచున్నారేకాని యందొక్కఁడైన నాతని యభివృద్ధిని గోరువాఁడు లేకపోయెను. మఱియుఁ జిన్నతనంబున బాలు రెంత గుణవంతులైనను, బుద్ధిమంతులైనను, సత్కులప్రసూతులైనను, దుస్సహవాసమునఁ జెడుచుఁ దాత్కాలిక సుఖమును గలుగఁ జేయుచుఁ దమ భావి జీవితమునకును, శరీరమునకును హానిఁ గలుగఁజేయు దుర్మిత్రుల యుపదేశములనే హితములుగ నెంచుచు వారినే గౌరవించుచుందురుగదా! కాని యత్యంతము తమ హితము నాశించు దలిదండ్రులయు, సోదరులయు, గురువులయు హితోపదేశములు దమకుఁ గర్ణకఠోరంబులుగను బ్రకృతోత్సాహ

భంజకంబులుగను నుండుటంజేసి వానిని దమ శ్రవణకు హారంబులఁ జొరనీయక యుపదేష్టలను నిందించుచుఁ బ్రకృత సఖులఁ గూడి యానందించుచుండుట లోకమున ననుభవసిద్ధముగదా?

వివేకహీనుఁడగు గుణనిధి తన్నుఁ గని పెంచి సర్వదా తన యభివృద్ధిని గోరుచుఁ జదువుకొని కుల ప్రతిష్ఠను నిలుపుమని హితవు నుపదేశించు తల్లిని దూరుచు విద్య యనునది లేక దుర్వ్యసనంబుల నారితేఱి తల్లికి దుఃఖము నాపాదించుచుండె. తల్లియు గుణనిధి తనకు ముద్దు కొడుకగుటంజేసి యాతని దుర్వర్తనంబునకు మనంబున విచారించినదయ్యు నాతనిని దగు రీతిని శిక్షింప నేరదయ్యె. ఇటుల గుణనిధి గురువులు సెప్పిన విద్యను బూర్తిఁ గావించి తాను గపట స్నేహితుల యొద్ద నేర్చిన విద్యను వృద్ధి చేయఁ దొడంగెను. యజ్ఞదత్తుఁడు తీఱిక లేమిచే నిజ సుతుఁడు పూర్వమువలెఁ గాక యిప్పుడు విద్యావంతుఁడై యనవరతము సత్సహవాసమున నిత్యానుష్ఠానములను, నగ్ని కార్యమును జేయుచు వంశ మర్యాదను నిలుపుచున్నాఁడనియే యెంచుచుండెడివాఁడు. తనకుఁ గల నమ్మకమునకుఁ దోడు తాను బ్రసంగ వశమున నెప్పుడేని భార్యను బుత్రుని గూర్చి యడుగ మోహంబును వీడఁజాలక పాపమా యమ రహస్యమును మరుగు పుచ్చి కుమారుఁడు చదువుచుండె ననియు నగ్ని కార్యములఁ దీర్చుచుండెననియు,

సార్థకనామఁ డైనాఁడనియుఁ జెప్పుచు భర్తకుఁ గల నమ్మకమును ద్విగుణము గావించుచుండెడిది. దానికై పాప మా ద్విజుఁడు సంతసించుచుఁ దన కార్యములయం దప్రమత్తుఁడై యుండె.

—♦ గుణనిధి మిత్రులు ♦—

గుణనిధి గర్భదరిద్రులును, కులదూషకులును, దుష్కులీనులును, నాస్తికులును, కితవులును, బరదార పరధనాభిలాషులును, బితృ మాతృ దూషకులును, బరసహనాభావులును, బరనిందారతులును, నగు రామశర్మ, సోమదత్త, విష్ణుదత్త, వీరవర్మ, గోపాలగుప్తులను గలసియుండెడివాఁడు. వీరందఱును నియమితకాలమునకుఁ బోయి నీచవృత్తులఁ జేయుచుండెడివారు. వీరు చిన్ననాటనుండియు గుణనిధిని భ్రష్టునిఁ జేయ బద్ధకంకణులై యుండిరి. రామశర్మ యనువాఁడు వీరందరికిని నాయకుఁడు. మిగిలినవారు వాని యాజ్ఞాబద్ధులు. మనగుణనిధి యిట్టి సత్సహవాసము తనకు దొరకదేమో యను భయంబున నాయకుఁడగు రామశర్మకును ననుచరులగు సోమదత్తాదులకును ధనంబు సమిత్రంబుగఁ బారితోషికంబుగ నిచ్చుచు వారు చెప్పు పనులఁ జేయుచుండెడివాఁడు. అకార్యమునకు వెనుదీయని రామశర్మ వృత్తము లోకవిదితము. దానం జేసియే యందఱును రామశర్మను జేరనీయకుండిరి. అట్టి రామశర్మ గుణనిధికిఁ బ్రాణమిత్రుఁడయ్యెను.

గుణనిధి యొకనాఁడు ప్రాణమిత్రుల సెలవుఁ దీసికొని యింటికిఁ దిండికై వచ్చుసరికి రామశర్మ విష్ణుదత్తునిఁ బిలిచి "విష్ణుదత్తా! నేటికి మనకు గుణనిధి ప్రియమిత్రుఁ డయినాఁడు. వానికి మనయెడ దృఢ నమ్మకము కలిగినది. ఇఁక నెవరు బోధించినను గుణనిధి మనల వీడఁజాలఁడు. యజ్ఞదత్తుఁడు కోటను గొట్టి ధనమును గడించుచున్నాఁడుగదా? మనము గుణనిధినిఁ జేరఁదీసి యజ్ఞదత్తుని యిల్లు గుల్ల గావించెదము. గుణనిధి మన జూదమునకు వలయు ధనము నిచ్చును. జూదమాడునపుడు హాయిగ నుండుటకు వలసినన్ని మత్తుపదార్థములను గూడ నాతఁ డిచ్చును. మన కాశ్రయులగు వారకాంతలకు గుణనిధి భార్యయొక్కయుఁ దల్లియొక్కయు నాభరణంబులఁ దెచ్చి యొసంగును. మనకే లోపంబును లేకుండ నా భగవంతుఁ డీ బాలుని జూపినాఁడుగదా? వీనిని బకీరుని జేసి వీడుదము. పిమ్మట వీఁడు మనలఁ జేరినను జేరనీయక యిట్టివానిని మఱియొకనిం జేపట్టుదము. కాన మీరును మీ శక్తివంచన లేక యిట్టి వానిని మఱియొకనిఁ జేపట్టుఁడు." అని చెప్పఁ గుయుక్తులకును, బరవంచనకును బెట్టని కోట యగు సోమదత్తుఁడు వీరవర్మ గోపాలగుప్తులఁ బిలిచి "మీరును మన రామశర్మ వాక్యములను వింటిరిగదా? కాన మనమే బుద్ధిమంతుల మనుచును గాపట్యమున మనల నెవరును సరిపోరనుచును గర్వించి

యుండినఁ గార్యము చెడును. మీ రిరువురు నప్రమత్తులై యుండి గుణనిధి తలిదండ్రులయొక్కగాని మఱి యే బంధువులయొక్కగాని బోధనల కలవడకుండ నిర్ధనుఁడగు వఱకును వానిని వీడకుండుఁడు. మీ రే మఱచియుండిన వాని యత్తమామలు కఠినులై వానినొక కొన్నైన నలవడకుండఁ జేయుదురు. అప్పుడు "ఈనఁగాచి నక్కలపాలు చేసినభంగిఁ" మన కార్యము చెడును. పొండు. గుణనిధిం గలసి తిరుగుఁడు. వాని నొంటిగఁ దిరుగ నీయకుఁడు. వేగమ పోయి కొంత ద్రవ్యము నిప్పుడేరేతెనయిన: దేవలయునని చెప్పి వానిని ద్రవ్యముతోఁదీసికొనిరండు. జాగరూకులై యుండి [illegible]యర్థంబు నిచ్చుట మఱచిపోండు. రహస్య [illegible]ను జేయ[illegible]" అని చెప్పి పంపివేసెను. వీరవర్మ, గోపాలగుప్తులు పోయిన తోడనే యిట రామశర్మ, సోమదత్త, విష్ణుగుప్తులుమువ్వురును గలసి తమవ్యాపారముల ముగించుకొని ద్యూతమునకువలయు పరికరములను భద్రపఱచి గుణనిధికై యెదురు సూచుచుండిరి. గుణనిధి యిలు సేరుసరికి సోమిదమ్మ వానిని గారాబమునఁ జేరఁదీసి వలయు పదార్థములను దిన వెచ్చము నొసంగె. వాఁడు తల్లి యిచ్చిన దానితోఁ దృప్తిఁ జెందక వీరవర్మాదులఁ జూచి రహస్యముగ బేటికాంతర్గత ధనమును గైకొని వెనుక ముందు లాలోచింపక మిత్రులంగూడి రామశర్మ సమ్ముఖమునకు రా నాతఁడు గుణనిధిని గారవించి ద్యూతక్రీడకుఁ బ్రారంభింప సోమదత్తాదులఁ బురికొల్పి తాను వేడుకఁ జూచుచుండె.

—♦ గుణనిధి ధనమును మిత్రుల కొసంగుట. ♦—

రామశర్మ యాజ్ఞానుసారము గుణనిధి యొద్ద మఱలా నీకిచ్చెదమని చెప్పి రామశర్మ సాక్షిగా సోమదత్త, వీరవర్మలు కొంత ధనముం దీసుకొని ద్యూతమాడఁ బ్రారంభించిరి. అక్షకలామర్మవిదులగు సోమదత్త, ప్రభృతులు గుణనిధి తెచ్చిన ధనములోఁ గొంత ఋణముగను మిగిలిన దానిని గెలుపుగను మొత్తముపై నాటికిఁ దెచ్చిన ద్రవ్యమును బూర్తిగఁ జేకొనిరి. యాజ్ఞదత్తి స్నేహితు లడిగిన దాని నిచ్చుటయే కాని మఱల నడిగి పుచ్చుకొననేరఁడు. ఇట్లు జరుగుచుండ సాయంకాల మగుడు గోపాలగుప్తుఁ డెటకేని జని వచ్చి గుణనిధి నుద్దేశించి "మిత్రమా! యీ యూర నిప్పు డమూల్యమగు మద్యము వచ్చియున్నది. దానిని నే నొకసారి రుచి చూచితిని. నీకును రుచి చూప నెంచితిని గాని నా యొద్దఁ బ్రస్తుతము ధనము లేమిం జేసియు నాకు రావలసిన సొమ్ము రాకుండుటం జేసియుఁ గొనలేనైతి. ఆ మద్యమును సేవింపని నరుని జన్మమేల? నీ వొకసారి చవిచూచిన నే నింక దనుక దాని గొప్పతనమును జెప్ప నవసర ముండదు. కావునఁ ద్వరగఁ బోదము రమ్ము" అని చేయి వట్టి లాగుచుండ రామశర్మ "మిత్రులారా! నేఁడు మన దీక్షితులుగారికి రాజుగారు కోటి సువర్ణంబుల దానమిచ్చిరి. వా రిప్పుడ వానిని భద్రపఱచి రాజ కొలువున కేగుచున్నారు.

మన కందఱకును మన గుణనిధి పారితోషిక మీవలసి యున్నది. దానికి మారుగ దీక్షితులుగారి కీరోజున దొరికిన ధనములో సగము గుణనిధి మన కొసంగును. సగ మాతఁ డుచ్చుకొనును. దానిని వ్యయపఱిచిన మన కీ రాత్రికి సరిపడునట్లు నూతన మద్యము లభింపఁగలదు. మీ రికఁ దొందరపడకుఁ" డని చెప్ప సోమదత్తుఁడు రామశర్మ యుక్తికి సంతసించి యప్పటి కప్పుడ యమితమగు సోదర ప్రేమను గుణనిధి యెడఁ జూప నజ్ఞాత కపటుఁడగు గుణనిధి యింటికిఁ బోయి తల్లికిఁ దెలియకుండఁ దండ్రికి దొరకిన కోటి సువర్ణంబుల మిత్రుల కొసంగెను. అంత వారందఱును ధనము నంతయుఁ బంచుకొని కొంచెము మాత్రము వ్యయపఱిచి మద్యపానమును జేసి విహరించుచుండిరి.

ఆసమయంబున కీఁదలంచిన యలంకారము లీయమి వేశ్యామాత తన్నుఁ బరాభవింప విష్ణుదత్తుఁడు వచ్చి మిత్రులం గలసి మద్యమును సేవించి "సఖా! గుణనిధీ! నీవు నాకు నిజమగు హితుఁడవైతేని నా కొక కార్యమున నిప్పుడు సాయపడవలయును. నాకు సోదరులు లేమి నిన్నే సోదరునిగ నెంచుచున్నాను. ఈ సన్నివేశమున నా కొక యన్నయుండిన నేఁడిట్టి పరాభవము నాకుఁ గలుగునే? సోదరతుల్యుఁడవగు నీవు నాపరాభవాగ్నిని నీ కరుణామృత ధారల జల్లార్చినఁ గాని నాకు నలువురిలోఁ దలవంపు ఘటిల్లును. నీవేమిచేసినను

సరియే. నిన్నే యిప్పుడ నమ్మియున్నాఁడను. అని చెప్పి యెట్టి కార్యమునైనను జేసి తీరెదనని యాతనిచే నొప్పించి వేయేల! గుణనిధీ! నే నలనాఁడు మీ యింటికి వచ్చినపుడు మన యమ్మ యాభరణంబులఁ జూచి యధికాశక్తి నట్టి యాభరణంబుల నాయుంపుడుకత్తె కొసంగఁ బశ్యతోహరునకు ధనమొసంగి యీ సంగతి మనమున నుంచుకొనఁ జాలక నా ప్రియసఖికిఁ జెప్పితిని. అదియు ననుదినమున నాభరణంబులని మొఱవెట్టుచుండ నా దురదృష్టవశంబునఁ గావలయు నాభరణంబులకై స్వర్ణకారుని దరికేగ వాఁడు మరణించె. నాధనమును బోయినది. ఆభరణంబులుగూడ లేవయ్యె. నేనందులకై విచారించుచుఁ బ్రియురాలిని సందర్శింప నామె మాత నన్నొక మోసగానిగఁ దలచి యాభరణంబులఁ దెచ్చినఁగాని నాయింటికి రావలదనుచు ననరాని మాటలనాడి త్రోసివేసినది. నీకీదినంబున నాభరణంబులఁ దేనిచో నే దప్పక మృతినందుదు"నని ప్రతినఁ జేసినాఁడ. నా చేతఁ నిప్పుడు ధనములేదు. కొలఁది దినములకు వచ్చును. తోడనే యాయొత్తు సరకులఁ జేయించి యమ్మకిచ్చెదను. నీవంతదనుక నాయాభరణంబుల నీవలయు"నని కను దైన్యంబున జెప్ప గడమవారును మాకును నీయట్టి పరాభవమే సంభవించినది. అయ్యయ్యో! యేమి చిత్రము! మిత్రులమగు మనకందఱికి నొకేసారి పరాభవము వచ్చుట, సమయమునకు మనయొద్ద ధనము లేకపోవుట, మునుపు మాట

వచ్చుటయు జరిగినదే! యని చెప్పి విచారించుచుండ నాయకుఁడగు రామశర్మ "మిత్రులారా! యేల విచారించెదరు? కొండను దలక్రింద నుంచుకొని తాళ్ళకు పెదకు వెఱ్ఱులవలె మీరును, శ్రీమంతుఁడగు గుణనిధియుండ విచారించెద రేల? ఆతనియింట నాభరణములు వేలకొలఁది గలవు. ఇప్పుడవానిని దెచ్చి మీకొసంగఁ గలఁడు. కష్టకాలమున సాయపడని మిత్రుఁడుండిన లాభమేమి? మన గుణనిధి యట్టివాఁడుగాఁడే? యని చెప్పి యించుక గుణనిధిని బుజ్జగించె. తోడనే గుణనిధి యింటికేగి చిరకాల సముపార్జితంబులగు నాభరణంబుల రహస్యంబుగఁ దెచ్చి నిజహితుల కొసంగి తానును వారితోఁ గలసి వేశ్యాలంపటుఁడై తిరుగుచుండె. అట్లు ద్యూతమునకును, పానమునకును, వేశ్యలకును, దండ్రి గడించిన యాభరణంబులను, ధనమును మఱికొన్ని వస్తువులను దల్లికిఁ దెలియకుండఁ దెచ్చి మిత్రులతోఁ గలసి వెచ్చించుచు రామశర్మాదుల మెప్పు వడయుచుండె.

—♦ సోమిదమ్మ విచారము. ♦—

మందభాగ్యురాలగు సోమిదమ్మ యీవఱ కెన్నఁడును సుతుని జాడ బాగుగ గుర్తింపమిం జేసి యీ సన్నివేశమున నింటఁగల సొత్తంతయుఁ బోవుటకు నచ్చెరువంది సొత్తుపోవుటకుఁ గారణమరయుచుండె. అంత నా వీథిఁగల యమ్మలక్కలందఱును గుణనిధి దుష్ప్రవర్తనమును గూర్చి ముచ్చ

టించుకొనుచుండఁగఁ గరాకర్ణికగ విని సుతుఁడు భర్త సంపాదించిన యాస్తినంతయు దుష్టులగు రామశర్మాదులఁ గలసి పాడుచేసె నని తెలిసికొనఁ గలిగెను. వివేకహీనురాలగు నా యువిద తన యనుంగు బుత్త్రుఁడు చదువు లేకపోయినను బ్రతికియుండినఁ జాలుననియే తలంచెను. గాని సర్వస్వమును పాడుచేయునని గాని వానివలన దనకు హాని కలుగునని కాని గుర్తింపఁజాలదయ్యె. ఇఁక నిప్పుడేమి చేయుటకుఁ నామెకుఁ దోపదయ్యె. కుమారుని దుష్ప్రవర్తనమును వీడి సత్సంగతిఁ జేకొనుజాడయు నగపడదాయె. భర్తకుఁ దెలిసిన దురహంకారుఁడును గోపమునఁ దూర్వాసునిఁగూడ ధిక్కరింపఁగల వాఁడును నగు నాతఁ డేమిచేయునో? యని భయంపడుచుఁ గన్నీరు మున్నీరుగ నేడ్చుచు "నయ్యయో! పుత్రులు లేకున్నఁ బున్నామనరకమును బొందుదునే? నాకేల యీ పుత్రుఁడు పుట్టె? నేఁ బుత్రులు పుత్రులని యెందులకుఁ దపమాచరించితిని? నా తపమునకా యీశ్వరుఁ డేల మెచ్చవలయును? మెచ్చినను సుపుత్రు ననుగ్రహింపక యీదుష్టునేలఁ బ్రసాదింపవలయును? అయినను దుష్టుఁడని నేనేల శిక్షించి వీని దౌష్ట్యమును మాన్పఁదగు యత్నముం జేయక గారాబమునఁ జూడవలయు? చూచినంత మాత్రాన వీఁడు దుష్టులనే చేరవలయునా? వీనిని శిక్షింప దీక్షితున కేలఁ దీరిక లేకుండ నుండవలయును? దీక్షితులే పుత్త్రుని శిక్షించు

చుండిన బాగుపడి యుండునేమోగదా? నిర్భాగ్యురాలనగు నాపై భారమును మోపి సర్వ స్వాతంత్ర్యము నొసంగి నేనన్న మాటయే వేదవాక్యమని యెంచు దీక్షితులయెడ గుణనిధికై యింతంతనరాని యపచారమును గావించితినే? వంశమును బాడుచేసితినే? యెప్పుడడిగినను జదువుచున్నాఁడనియే చెప్పుచు నసత్యదోషమునకుఁ బాలైతి గాని యాథార్థ్యమును జెప్పి, పుత్త్రుని, నన్నును, కులమును రక్షించుకొనఁ జాలనైతినిగా? హా పరమేశ్వరా! యేటిదిక్కు? నాసుతుండు భ్రష్టుఁడయ్యెఁగా? అయ్యయ్యో! నా జేసిన మోసమును గుర్తింపఁజాలక నాయన్నయు గుణవతియును నిజసుతను సుఖించునని యెంచి కొండంత యాసతో నాసుతుని కిచ్చెనే? నేఁ జేసినముద్దుగదా? యింతకుఁ దెచ్చినది. ఇట్టిసుతునివలనఁ గలుగు పరాభవమును భరించుటకంటె గొడ్రాలనైన బాగుండునే" యనుచుఁ బరిపరి విధంబుల నుపాయాంతరమును గాననేరక యెట్టకేలకుపాయంబు నొండు వెదకి యిఁకనైన బుద్ధిచెప్పిన బాగుపడునేమోయని యాసించి పోయిన యాస్త్రీకై వగవక భర్తయాసిని గూర్చి యడిగిన సమాధానము నీయనెంచి దుఃఖమును మాని పిల్లఁడు వచ్చువరకు వ్యాపారాంతరశూన్యయై చెప్పవలసిన మాటల నాలోచించుచు నొకచోఁ గూర్చొనియుండెను.

రెండవ ప్రకరణము సమాప్తము.

గుణనిధి.

మూఁడవ ప్రకరణము.

—♦ గుణనిధి యింటికి వచ్చుట. ♦—

గుణనిధి రామశర్మాదులకు సర్వస్వము నిచ్చి కొన్ని యాభరణములను ద్యూతసమయంబున రామశర్మ యొద్ద తీసికొనిన సొమ్మునకై కుదువయుంచి యింటికి వచ్చుచుండెను. నాఁడిచ్చెదనని పుచ్చుకొనిన సొమ్మునుగూర్చి విష్ణుదత్తప్రముఖులు మఱచి సత్యశూన్యునిగ భావించి వానిని జూచి యపహాస్యముఖరితులు కాఁజొచ్చిరి. పాపమీ బాలుఁడేమియు నెఱుఁగక యింకను వీరు తన్ను గౌరవింతురనియుఁ దన యొద్ద బదులు పుచ్చుకొనిన ధనమును మఱల నిచ్చివేతురనియు నమ్మియుండెను. అట్లు ధనహీనుఁడై యింటికి వచ్చు దీక్షితుని పట్టిని గని జనులు "సద్వంశ సంభూతుఁడగు దీక్షితుని

సుతుఁడు వంశదూషకుఁడై సొమ్మెల్ల వ్యయపఱచుచున్నాఁడు; ఆ దీక్షితుని పాలిటఁ గాల సర్పమై జనించె" నని యేమేమో తమ యిచ్ఛవచ్చి నట్లనుకొనుచుండ గుణనిధి విని వినమి యిలు సేరెను. ఆనాఁడు గుణనిధి యింటికి వచ్చుసరికి సోమిదమ్మ యిదివఱకెన్నఁడును జూపని యసూయయును, మోమున వైవర్ణ్యమును, మౌనమును వహించి తనకుఁగల దుఃఖమంతయు మూర్తీభవించి యీమె మోమునఁ దాండవ మాడుచున్నదా యను నట్లుండఁగని భయాధీన మానసుఁడై జననిని సమీపించెను.

—♦ తల్లి గుణనిధిని నిందించుట. ♦—

గుణనిధి భయవిహ్వలుఁడై తన్ను సమీపింపఁజూచి "నాయనా! గుణనిధీ! నీవు నేటికి సార్థక నాముఁడవైతివి. ఇల్లు గుల్లచేసితివి. నాకడుపుఁ జెడఁబుట్టితివి. నీవేమో బుద్ధిమంతుఁడవై మమ్ముద్ధరింపఁ గలవనియు మదేకపుత్త్రుఁడవనియు నెంచి కంటికి రెప్పవలె రక్షించుచుండ నీవు నా చూపు వాత్సల్యమునకుఁ దగు ఫలమును గల్పించి మాతృఋణమును దీర్చుకొంటివి. నేను నీకై యనేకవిధంబుల శ్రమపడుచు నవ్రతంబులాడి యెన్నటికైన బుద్ధిశాలివై నన్నును, మీతండ్రిని సంతోషపెట్టెదవని మనమున నువ్విళ్లూరుచుండ నీవు 'దుర్జన సహవాసముఁ జేసి మీతండ్రి చిరకాలమునుండి కాయక్లేశంబులకోర్చి సముపార్జించిన సొత్తునంతను కొలదికాలము

లోనే నామమాత్రావశిష్టముగఁ జేసితివి. నీవు చదువుచున్నావనియు నిత్యకర్మాచరణమును జేయుచున్నావనియు నే బొంకి మీతండ్రికిఁ జెప్పుచున్నదానను. మఱియు నీకెన్నియో సారులు బుద్ధులు సెప్పితిని. నీకు నామాటలు రుచించినవి కావుగా? ఇఁక నీకును నాకును ఋణము దీరినది. మీతండ్రి వచ్చువేళ యయినది. ఇంట నే వస్తువును లేదు. మొన మొన్నఁ దెచ్చిన కోటి సువర్ణంబుల నే పాడుముండకొడుకుల వాఁతనో పెట్టితివి. నా మేని రవణంబుల నన్నింటినిగూడఁ దీసి నీయిచ్ఛవచ్చినట్లు గావించితివి. అగ్నిసాక్షిగఁ జేకొనిన భార్యను వీడితివి. సంధ్యాది కృత్యంబులమానితివి. ఇట్టినిన్నుఁ జూచిన మీతండ్రి యొడలు మండ నిన్నును, నన్నును మంటఁ గలుపును. మనకిఁకఁ దినోదకంబె ప్రాప్తంబు. మందభాగ్యురాలనగు నాకడుపునఁ బుట్టి నీ తండ్రి ప్రతిష్ఠను గూడఁ బోఁగొట్టినాఁడవు. అప దుఃఖవశంబున నోడ లెఱుంగక యేమేమో పల్కుచుండ నించుక పశ్చాత్తప్తుఁడై గుణనిధి తల్లి యెదుట నిలువంబడి కన్నీరు కాల్వలై పాఱ నేడ్చుచుండె. కన్నతల్లియౌట సోమిదమ్మయుఁ బిల్లవాఁ డేడ్చుచుండ సహింపలేనిదై తనకోపమును జల్లార్చుకొని యేడ్చు బాలు నోదార్చి హితోపదేశముం జేయ మొదలిడెను.

—♦ హితోపదేశము ♦—

తండ్రీ! యవివేకంబునఁ బోయిన దినంబుల బోనిమ్ము. ఇఁకనైన నా బుద్ధి విని సుఖంబుండుము. నీ కేలోపమును

లేదు. సంపద పోయినను మఱలఁ జేకూరును. మీ తండ్రి నిన్ను శిక్షింపకుండఁ జేసి నేనేదో సమాధానమునిచ్చి యాతని కోపాగ్నిని జల్లార్చెదను. నీ వీ దినమునుండియు సదాచార సంపన్నులును, సకల విద్యా పారంగతులును, సోమయాజులును నైన మీ కులమువారిని సత్య వాక్పాలకుఁడును, రాజపూజితుఁడును, సద్గుణయుక్తుఁడును నగు నీ తండ్రిని; పతిభక్తిరతను, పుణ్యవ్రతను, కాంతలలో వాసికెక్కినదానను, సద్గుణభూయిష్ఠను నగు నన్నును; సకలవిద్యా పారంగతులై నగరంబున వాసిఁ జెందిన నీ తోడివారిని; నీ వయసును, ననుకూలవతియగు నీ ధర్మపత్నిని దలఁచి దుశ్చేష్టల మానుము. సత్సహవాసము జేసి సత్యరతుఁడవు గమ్ము. మఱియు సద్గుణగరిష్ఠులగు నీ యత్తమామలు లనేక విధంబుల నీ దుర్వ్యాపారంబునకు వగలం బొగులుచున్నారు. వారిని గష్టపెట్టుట నీకు న్యాయమే? అదియునుగాక నీ వనుదినము ధూర్తులంగలిసి వెఱ్ఱివై యూరఁ దిరుగుచుండుటం జేసి రాజు నీ దుర్వ్యాపారంబును గుర్తించెనేని యప్పుడ నీ తండ్రిని వీడును. దాన యశోభంగమును, ధనహానియుఁ జేకూరును. వీడుటయే కాక యిదివఱకొసంగిన మాన్య క్షేత్రములనుగూడఁ జేకొనును. మీ తండ్రి నెవరును గౌరవించరు. దుర్మార్గుఁడవై నీవింటనుండుటం జేసి యతిథులును రారు. మీ తండ్రి చిరకాల మా యుమామాధవుని ప్రార్థించి నిన్నుఁ బడసెను. ఇదివఱకు నీకై విచారించుచున్న తండ్రి మనం

బలరారఁ జేయరాదే? లోకములోనివారందఱును నీవు దుష్టుఁడ వౌట నెఱింగి ప్రత్యహంబును గౌష్ట్యమునెల్ల నా మీఁద నుంచి నిందింతురు. నీవలన నాకును నలువురిలోఁ దలవంపు ఘటిల్లును. యుక్తవయస్కుఁడ వగు నీ విట్లు చరించుచుండ ధనమూ పోవును. మానమును జెడును. నిందయుఁదలకెక్కును. కుల ప్రతిష్ఠయును జెడును. జనకులును నీకారణంబున గౌరవహీనులగుదురు. నీ యొక్కనివలనఁ గలుగు నీ యనర్థపరంపరను ఛేదింప యత్నింపవా? తండ్రీ! యికనైన నా బోధనల నాలింపుము. లెమ్ము. వ్యసనరతుండవు గాకుము. ఇప్పటికి నా మాటలు కర్ణశూలాయమానములైనను ముందైనను గర్ణరసాయనములు కాకమానవు. నాఁడే నీతండ్రి సుతుఁడు దుష్ప్రవర్తనుఁడైన నిన్నును, వానిని దఱిమివేసెదనని చెప్పె. ఇప్పటిదాఁక నీ ప్రవృత్తి తెలియదు. తెలిసినచో మన యిరువుర నిప్పుడ నిర్వాసితులఁ జేయు. నా మాట నమ్ముము. బుద్ధిమంతుఁడవు గమ్ము. కన్న కడుపౌట మిగుల దుఃఖించుచున్నది. లెమ్మనుము నింక ననేక విధంబుల బోధింప నత్యావి తన మూలంబునకు సరిపడకుంటం జేసి యేమియు ననక యూరకుండె. నవయౌవనమున దుర్మోదనము, వేశ్యాలంపటము, చౌర్యము, మృగయ మొదలగువానఁ బడెనేని వానిని దప్పించుకొన శక్తులెవరునుగారు. కావున బుద్ధిమంతులు కామక్రోధాద్యరిషడ్వర్గమునకును, వ్యసనపరంపరలకును లోనుగాక వానిని దమపాశంబున

నుంచుకొంద్రు. గుణహీనులు వానిని స్వాధీనులై యవియెట్లు నడిపించిన నట్లు నడతురు. గుణనిధిని తల్లి పరిదేవనముముందుఁ జీకాకు పెట్టినది. ఉపదేశము మాత్రము మనమును ద్రిప్పఁజాలక పోయెను.

—♦ గుణనిధి మిత్రులచే నవమానింపఁ బడుట ♦—

తనకుఁ దల్లి యుపదేశము రుచింపమియు, వ్యసనపరంపర తన్నాకర్షించుటయు, మిత్రులు తనకింకను సెలవొసంగక పోవుటయును దన్ను వేధింప మఱునాఁడు సూర్యోదయంబగుడు లేచి యింట నంతటను ధనమునకై పరిభ్రమించెను. కాని తల్లి తెలివిఁ దెచ్చుకొని హతశేషమును భద్రపఱచి యుండుటచే నొకకాసైన లభింపమికి మిగుల విచారించుచు మిత్రులఁ జేరె. సోమశర్మాదులును దాము సఫలమనోరథులగుటకును, దీక్షితుని గృహము గుల్లయగుటకును మనంబున సంతసించుచు నొకచోఁ గూర్చుండి యుండ గుణనిధి వచ్చుచుండె. అత్తఱి విష్ణుదత్తుఁడు రామశర్మ నుద్దేశించి "యదెగుణనిధి వచ్చుచున్నవాఁడు. వాని ముఖవైఖరిఁ జూడ ధనము లేక శూన్యహస్తుఁడై వచ్చుచున్నట్లు కాన్పించుచున్నది. ఇఁక వీఁడు మనలఁ జేరియుండిన ముప్పు సంభవించును. మన మిప్పుడు వీనిని బరాభవించితిమేని మనల నీ పిశాచము వదలును" యని చెప్ప సోమదత్తుఁడు "మన మీతని ధనపిశాచమును వదల గొట్టితిమి. మన యాగ్రహ మీ పిశాచమును నగలగొట్ట

గలదు. మీరు బాగుగ నాలోచించితిరి. ఇదియె యుపాయం" బని చెప్ప విని యందరును తమ చేసిన పని కానందించుచుండిరి. గుణనిధి వీరిని సమీపించుఁడు నాయకుఁడగు రామశర్మ "గుణనిధీ! యీదిన మింత యాలస్య మేల జేసితివి? నాయొద్ద నిన్నటిదినము తీసికొనిన ధనమును దెచ్చితివా? నాకు మిగుల సంకటముగ నున్నది. నే నిప్పుడు జరుగురుగఁ బరదేశమున నున్న సోదరునకు గొంత రొక్కమును బంపవలసివచ్చె. త్వరలో నిమ్ము. లేదేని ముప్పు వాటిల్లు" ననుచుండ మిగిలిన వారు తమ్ము గుణనిధి ధన మడుగునేమో యని యందుండి యెటకేనిఁ బోయిరి. ఇది గుణనిధి దుర్దశా సౌధంబునకు బ్రథమ సోపానంబయ్యె. పాపము! గుణనిధి యిప్పుడు ధన మెటనుండి తేఁగలఁడు? ధనమంతయు నీ రామశర్మాదులే ఋణమనుచును, బారితోషిక మనుచును, మద్యమనుచును, వేశ్యలనుచును గైకొనిరి. ఋణముగ జేకొనిన ధనమును గూర్చి యెవరును బలుకరు. పూర్వపు రీతిని మోమెత్తి మాట్లాడరు. ఎటకేగినను దన్నాదరించువారు లేరు. మిత్రులు శత్రులుగ నాకస్మికముగఁ బరిణమించిరి. ఇఁక నాతఁ డేమి చేయఁగలఁడు? ఎవరిని జేఁబట్టఁగలఁడు? పరులను యాచించుటకు నోరు రాదు. మిత్రుల నెదిరించుటకు శక్తి చాలదు. ఇంటఁ గల ధనమంతయు నీవఱకె చులకపడినది. మిగిలినది తన స్వాధీనమున లేదు. పోనీ! పిల్లనిచ్చిన మామను జేరి

ధనమిమ్మనుచును, లేకున్నచో నీ సుతను విడుదు ననుచును జెప్పుటకా యిదివరకే యా పిల్లను వీడినాఁడు. ఇప్పుడు మోమోటమి వీడి యెట్లు వానిని దర్శింపఁగలఁడు? అట్టి సమయంబునఁ దల్లి యుపదేశము స్మృతిపథమునకు వచ్చినఁ దాఁ విచారగ్రస్తుఁడై యొకచోఁ గూర్చొనియుండెను. ఆ సమయమున రామశర్మ వచ్చి "యేమండీ! గుణనిధిగారూ! నా సొమ్మును జతపెట్టినారా? లేదా? మీ యవసరమునకు నే నిచ్చినపుడు మఱల నా యవసరమున కీవలదా? రాజపురోహితుని పుత్త్రుఁడవగు నీవే యిట్లు చేయ గర్భదరిద్రుఁడనగు నేను సొమ్మెట్లు తెచ్చెదను? మిత్రులని యెంచి సొమ్మిచ్చిన మంచిపని చేసితిరి. లెండి. పోనీ! యిప్పుడైనను నా సొమ్మిచ్చివేయు" డని పరుషంబుగఁ బలుక గుణనిధి యెట్టకేలకు సాహసించి "అయ్యా! మీ సొమ్ములకు ద్వారపడి యెదుట మీరు చూచుచుండగనే సోమదత్తాదులకు గొంత ధనమును బదులుగ నిచ్చితినిగదా! వారిచ్చిన తోడనే మీ సొమ్మిచ్చెద. దానికై యీ మూల్యాభరణమును మీయొద్ద నుంచుకొన్నారుగదా? దీనికా యిన్ని విధంబులఁ బల్కుచున్నారు" అని చెప్పుచుండ సోమదత్తాదులు వచ్చి "అయ్యా! గుణనిధిగారూ! మీరు కొంచెము మతి చెడిన వారివలెఁ బల్కుచున్నారు. మీరేడ? ధనమేడ? మాకీయుటయేడ? చాలు చాలు. వెఱ్ఱిమాటలాడకుము. పొమ్ము. మొదటనుండియు మేము వలదనుచుండ రామశర్మ నీవు

యోగ్యుఁడవనియు స్నేహపాత్రుఁడవనియుఁ జెప్పి నిన్నుఁ జేరదీసినాడు. దాని కిదియా ప్రత్యుపకారము? రామశర్మా! బుద్ధి వచ్చినదా? ఇకనైన నీదరిద్రుని వీడెదవా? మంచి హానినే తెచ్చితివి. మన సొమ్మంతయుఁ దిని మీఁదుమిక్కిలి మనకు ఋణమిచ్చితిననియు నిచ్చినారు కారనియుఁ జెప్పుచున్నాఁడు. ఇట్టి మిత్రులుండిన మన కేమి లోపము? నీవికఁ బెద్దవనుచు నిట్టి నిర్భాగ్యులను, గృతఘ్నులను జేరఁదీయకుము" అనుచుఁ జెప్పి నిందింప మొదలిడెను. గుణనిధి తనమనంబున భయశోకంబులు దూగాడ నిశ్చేష్టుఁడై యుండెను. గుణనిధి తన్ను రామశర్మాదులు నిందించి ధనము నడుగుచుండఁ జేయునది లేకయు, వారిని సాధించు నుపాయ మాలోచింప లేమియు విచారించుచుండ రామశర్మ "ఏమయ్యా! గుణనిధీ! నాధనము నీయఁ దలఁచుకొనవలేదా? సోమదత్తాదులు నీకు బాకీలేదనుచున్నారే! నీ వామాటను వినుటలేదా? యింక నాధనము నెట్లిచ్చెదవు? నీవేమో సంపన్నుఁడవని యెంచితివి గాని యింత దరిద్రుఁడవని యెఱుగనైతి. ఇఁక నీదారిని నీవుపొమ్ము. నా ధనమునకు దిలోదకము లిచ్చి యనవరతము నీజీవమున కేడ్చుచుండువాఁడ చేరఁదీసి చనవిచ్చినందులకుఁ దగినబుద్ధిఁ జెప్పితివి యని నిందించుచు వానిని వీడి పరివారమును వెంట నిడుకొని తా నాఁడాతఁడు కుదువగా నుంచిన యుంగరమును విక్రయించుటకై యుంగడికిఁ బోయెను. గుణనిధి మిత్రులు చేసిన యపకారమునకు కెంతయు దుఃఖించుచు వందందుఁ బిచ్చివానివలెఁ దిరుగుచుండె

—♦ యజ్ఞదత్తుని పచాంము ♦—

యజ్ఞదత్తుఁ డా నాఁడు రాజభవనమునుండి యింటికి వచ్చుచు పూర్వపు మార్గమును గాక యాపణవీథినుండి వచ్చుచుండెను. ఆసమయంబుననే రామశర్మ గుణనిధియొద్దఁ దీసికొనిన హస్తాభరణమును విక్రయించుచుండెను. యజ్ఞదత్తుఁ డద్దానిని జూచి యది తనదని గుర్తించి రామశర్మ దౌష్ట్యము దెలిసినవాఁడౌట నాతని సమీపించి "ఓయీ ! నీ కీ యుంగర మెట్లు లభించినది ? మహారాజుగారు నాకు దీనిని బర్వకాలమున ధారాపూర్వకముగ నొసంగిరి. నీవు దీని యాదార్థ్యమును జెప్పితివా సరి. లేనిచో నిన్నిప్పుడ రాజభవనమునకుఁ గొంపోయి నిన్నుఁ గొఱత తీయింతును. చెప్పుము నిజ"మని గద్దించుచుండ రామశర్మ "అయ్యా ! తా మేందుల కూరక కోపపడియెదరు? నేను నీ యింటఁ బ్రవేశించి దీనిని జేకొనలేను. మీ గుణనిధి మాతో నిన్న జూదమాడి దీనిని నా కోడినాఁడు. ఇదియేకాక తల్లి యాభరణంబుల నన్నిటిని దీసి పణ్యాంగనల కొసగెను. వేయేల ! నీ సర్వస్వమును బాడుచేసి కులదూషకుఁ డైనాఁడు. ఇందు నా నేర మేమియు లేదు." అని చెప్పి తనపని తాను జూచుకొనుచుండెను. రామశర్మ నిజసుతుని వృత్తమును జెప్పినతోడనే లజ్జా క్రోధంబు లహమహమికలై మనంబునఁ బెనఁగొన మూర్ధంబున నుత్తరీయమును వైచుకొని "అయ్యయో ! యే

యుంగుళీయకమును రాజునకు నెట్టి యుపదానముగ నిచ్చెనో ? యే హస్తాభరణమును రాజు ధారాపూర్వకంబుగ యోగ్యుఁడ నగు నా కొసంగెనో ? యే యుంగరమును నేను బ్రేమపూర్వకంబుగఁ బ్రాణప్రియ కిచ్చితినో ? దేనిని దల్లి సమయముం జూచి సుతునకిచ్చెనో? యా రత్నఖచితాంగుళీయకమిపుడు దుష్టుఁడును, జూదరియు, నాచార హీనుఁడు నగు రామశర్మయంగుళి నలంకరించినది. అదియేకాక రా జొసంగిన యాభరణములు వేశ్యల నలంకరించినవట. ధన మంతయు జూదరులఁ జేరెనట. ఇది యంతయు నా సుతుని సామర్థ్యమట. చిన్ననాటినుండియు వీనిని ముద్దుచేసి నా భార్య పాడుజేసినది. వీఁడును గులమును బాడుచేయఁ బుట్టి దుష్టులఁ గూడి నా సర్వస్వమును బాడుచేసి యాచారహీనుఁడై సంచరించుచున్నాఁడట. అహాహా ! యోగ్యురాలని నమ్మి సర్వస్వాతంత్ర్యము నామె కొసంగ నామెయుఁ, బుత్త్రుడును గులమును బాడుచేసిరి ఇఁక నే నేమి చేయువాఁడను? ఇట్టి కుపుత్త్రుఁడు నా కేలఁ గలుగవలయు ? పుత్త్రుఁడు పుత్త్రుఁడని పలవించు నా కిట్టి సుపుత్త్రుఁ డుదయించినాఁడు. తీరిక లేమిం జేసి నే వానిని దగురీతిని శిక్షింపక యా భారమును దల్లిపై వైవ నామె యాతని నీ రీతిగ శిక్షించినది! ఏమిసేయుదు ? ఇట్టివాఁడు నా కుమారుఁ డని యేరీతిగఁ బురమునఁ జెప్పుకొని తిరుగువాఁడ ? ఇదివఱకే యీ దుష్టుఁడు నేను దీక్షితుని పట్టినని చెప్పుకొనుచుఁ దిరుగు

యుండెఁ గాఁబోలు? ఇఁక నలువుర మోమును నే నెట్లు చూడఁ గలను? అహహా! నా ప్రతిష్ఠ నేటితోఁ జల్లారినదా?” యని మనంబునఁ దల్లడిల్లుచు నిలుసేరి “సోమిదమ్మా! యిటు రమ్ము. నీ గుణనిధి యెటనున్నాఁడు? నీ వానాఁడు రాజదత్తాంగుళీయకమును జేకొంటివిగాదా? దాని నిప్పుడు కేల ధరింపనిదే హవిర్ద్వారముఁ జేయను. కాన దాని నిమ్మ” అని యడుగ దీక్షితాయని “నే దానిని భద్రము చేసితిని. కుతుప కాలమతిక్రమించుచున్నది. మీకును సంధ్యాసమయ మాసన్నమయినది. అగ్ని కార్యమాచరించి శంభువు పూజగావింప వేగము సిద్ధముగండు. ద్వారదేశమునఁ బెక్కండ్రతిథులు మీకై నేఁడు వేచియున్నారు. వంటకములు చల్లారిన రుచులు తప్పును. మీయుంగరమును దీయుట కిప్పుడు తల్లను పడదు. సావకాశముగఁ దీసియిచ్చెదను. దానికై విచారింపకుఁ” డని చెప్ప నాగ్రహాయత్తచిత్తుఁడై పండ్లు పటపటం గొఱుకుచుఁ గటకటంబడి కోపాగ్నిజ్వాలలు మోమునఁ బ్రజ్వరిల్ల భ్రుకుటీకృతనేత్రుఁడై “యోసీ! పాపీ! నీవంతయు యథార్థము నే వచియించుచుంటివే? నిజముగ నీవే సత్పుత్రునిఁ గన్నదానవు. సత్యవ్రతవన్న నీవేకదా? పతివ్రతవన్నను నీవ కాదే? మొన్నఁడు స్వాధ్యాయమనునది యేమో యెఱుంగనివాఁడు చదువుచున్నాఁడని చెప్పుట నీకుచితమని తోఁచినదా? యింకను స్నానమన్న నెఱుంగని పిల్లవాఁడు స్నానమాడెనని చెప్పుట

తగవనియా నీయుద్దేశము? సంధ్య వార్వనివాఁడు వార్చుచున్నాఁడని చెప్పుట నీకు నీతియా? యెన్నఁడు నగ్ని వేల్వని బాలుఁ డగ్నికృత్యము చేయుచున్నాఁడని చెప్పుట న్యాయమా? నీవిట్టుల నసత్యములాడి యేమి ఫలమనుభవించితివి? నే నెన్నిసారులడిగినను సుతుఁడు బుద్ధిగనున్నాఁడనియే కదా చెప్పుచుంటివి? జూదరులఁ గలిసి నాసర్వస్వమును వేశ్యలకు ధారవోసినాఁడు. నీమాటనమ్మి కానక కన్నసుతుని భ్రష్టునిఁ జేసుకొన్నాఁడను. ఇఁక నే నేమి సేయువాఁడ? నా కేరీతినైనను సుఖము లేకపోయెఁ గా? ఉత్సవ దినముందైనను దీయక భద్రపఱచిన మంజిష్ఠి యెడఁ బోయెనో కదా? అమూల్యంబగు బంగారు భృంగారకంబు వేశ్యలయింట నున్నది. పసిడియొడ్డాణమే తలిరుఁబోఁడినో యాశ్రయించినది. నా సాలభంజిక యెడఁ బోయెనో కదా? నాకోటి సువర్ణంబు లెందు డాగినవో కదా? నాహస్తాభరణము జూదరిని జేరినదికదా? నాతూగుటుయ్యాల యేయుల వాగనాశ్రయించినదో కదా? నాకష్టార్జితవిత్త మేనికృష్టాత్ముని జేరినదో కదా? నీవును, నీకుమారుఁడును గలిసి కులముఁ బాడు చేసితి. నిర్భాగ్యురాలవగు నిన్ను నమ్మటం జేసి నేనపుత్రకుఁడనైతిని. నాపుత్రుఁడు నేఁడు చచ్చినాఁడు. ఇప్పుడె గుణనిధికిఁ దిలోదకము లిచ్చువాఁడ. వంశదూషకుఁడగు వీనిని విడి కులమును గాపాడుటయె యుత్తమము.” అనిపలికి యాహ్నికక్రియాజాలంబు నిర్వర్తించి భార్య నిలువెడలఁగొట్టి గుణనిధికి

నివాపాంజలు లొసంగి యాగ్రహము నుపసంహరించుకొని
మఱికొన్ని దినములకు శ్రోత్రియుని సుతను బరిణయంబై
యామెతోఁ గాఁపురము జేయుచుఁ గ్రతువులఁ జేయుచుండె.
భార్యయు భర్తృకృతావమానమునకును, సుతుఁడు భ్రష్టుఁ
డగుటకును సహింపఁజాలక యేరికిఁ గానఁబడదయ్యెను.

—♦ పురంధ్రులు : ♦—

యజ్ఞదత్తుఁడు గుణనిధిని వీడెనను వార్త నలుగడల
వ్యాపించినది. దీక్షితాయిని యదృశ్యమగుట యావీధి యమ్మ
లక్కలందఱును విని యక్కడక్కడఁ జెప్పజొచ్చిరి. తోడనే
యమ్మలక్కలందఱునుగలిసి వారిలోవారు "అమ్మమ్మ! మన
సోమిదమ్మను దీక్షితులు వీడినాఁడట? ఇదేమి పాపమమ్మా?
మనకందఱకును మార్గదర్శకురాలై యనేక నీతులను
బోధించు దీక్షితాయిని కెంత యాపద ఘటిల్లె నను
వారును; దీక్షితులేల విడువవలయును? నేరమేమి? ఇదేమి
టమ్మా! ఇన్నినాళ్ళు కాఁపురముఁ జేసియు నేనేరము లేకుండ
గనే వీడుట యెన్నఁడును గని విని యెఱుఁగుదుమే? యని
యనుకొనుచుండ మఱికొందఱు కారణములేకేమి? గుణనిధిని
గని లేక లేక పుట్టినవాఁడగుట నధికముగఁ బ్రేమించుచుండెడిది.
ఎన్నిసారులు చెప్పినను వానిని శిక్షింపకుండుటంజేసి వాఁడు
మన యూరఁగల రామశర్మాదులంగూడి ధనమును గాల్చి,
దుర్వ్యసన పరుఁడౌటంగని సోమిదమ్మయే చెరచినదని యెంచి

చెడినందులకు, బుత్త్రునిఁ జెరచినందులకు సోమిదమ్మను
దీక్షితులు వీడినాఁడు. కావలసినదే శాస్తి యిరువురకును
ననెడివారును; అయ్యయ్యో! దుష్టుఁడగు రామశర్మ యూరఁగల
పిల్లలనందఱిని బాడుచేయుచున్నాఁడమ్మా! యనువారును;
రామశర్మకును గుణనిధికిని సమావేశమెట్లుకలిగినది? కలిగినది
బో సోమిదమ్మ వారింపలేకపోయినదా? పోనీ! సోమిదమ్మ
యుపేక్షించిన దీక్షితులేల యుపేక్షింపవలయు ననువారును;
అదేమి పాపపుజన్మమెత్తినాఁడో కాని రామశర్మ తాను భ్రష్టుఁ
డగుటయే కాక యనేకులఁ బాడుచేయుచుఁ గొంపలను
దీయ నుద్యమములఁ జేయుచున్నాఁడమ్మా! వీనిజన్మముకాల
ఇందఱిని బాడుచేయుటకంటె వీఁడు సచ్చిన బాగుండునను
వారును; వాఁడొకఁడేకాదమ్మా! వానికి సోమదత్తుఁడు
మున్నగు సహచరులు నల్వురుకలరట; వారంఱును గలిసివారి
కంటె నుత్తములగు బాలురను జేరఁదీసిపాడుచేయుచున్నారు.వీరిని
శిక్షించువారు లేరనువారును; ఇకేమమ్మా! రామశర్మాదులను
దిట్టెదరు?పాపము! వారేమిచేసిరి? మీతో మేము స్నేహముఁ
జేయమని యీ పిల్లలనినవారు వీరిని బలవంతపెట్టికొంపోయిరా?
కొంపోయిరిబో వారి తలిదండ్రులేల యొప్పుకొనవలయు?
మొదట ముద్దుచేసి వాఁడేమి చేసిన నుపేక్షించుచుఁ జెడిన
తరి నేరమితరులయం దారోపించి వారల నిందించుట యేటి
న్యాయమమ్మా! యనువారును, లేదమ్మా! యీ భ్రష్టు

ముండా కొడుకులగు రామశర్మాదుల కేమియు లేదు. నిన్న మొన్నటివఱకు నధికారుల యింట వంట వండుచు వారి యిండ్ల దొంగతనముఁ జేయ మొదలిడ వారు వీరిని వెడలఁగొట్టిరి. దానంజేసి యీ దుష్టుల నెవరును జేర నీయకున్నారు. ఈ దుర్మార్గులు బుద్ధియను దాన్ని నెఱుఁగక దౌష్ట్యమునకు వెఱవక ముండలకును, జూదమునకును డబ్బు లేమింజేసి యిట్టి యమాయకపు బాలురఁ జేరఁ దీసి పాడుచేయు చున్నారు. ఇట్టివారి నురి దీయించినను పాపము లేదనువారును; మన కెందుకమ్మా వారి జోలి! ఇఁక రామశర్మాదులకుఁ దెలిసినఁ బగఁబట్టి యేయుపకారములను జేయుదురో? యను వారును; మన సోమిదమ్మ భర్తృకృతావమానమునకు సహింపలేక యే నూఁతనో గోతనో పడిచచ్చె. లేనిచో నెవరికిఁ దెలియకుండ నెటకేగె? పుట్టినింటికైనఁ బోవుట లేదే? యనువారును; పోనీయమ్మా! తల్లి పోయినదిగదా? గుణనిధి యింత బాగుపడఁగలఁడను వారును; వాఁడి బ్రతుకు బ్రద్దలు కాను. ఏమైననేమి? కనకమువంటి కన్నతల్లి కాఁపురమునకు ముప్పు తెచ్చెనుగదా? కళకాంతులు లేకయుఁ దిండిలేక మలమల మాడుచుఁ బరుల మోములఁ జూడనేరక యెందోపడి యున్నాఁడను వారునునై తమలోఁ దామేమేమో యను కొనుచుండ సాయంకాల మగుడుఁ దమతమ గేహంబులకుఁ జనిరి.

మూఁడవ ప్రకరణము సమాప్తము.

గుణనిధి.

నాలవ ప్రకరణము.

గుణనిధి విచారము.

గుణనిధి తన్ను రామశర్మాదులు పకీరునిఁ జేసి తుదకు నిందించి చేరనీయనందుల కెంతయు విచారించి పశ్చాత్తప్తుఁడై "యిఁక నింటికిఁబోయి మాయమ్మ చెప్పినట్లు చేయువాఁడ. నేటికి రామశర్మాదులు దుష్టులని తెలిసినది. ఇఁక వారిని నాదరి జేరనీయక వేదాదివిద్యల నభ్యసించుచుఁ గులాచారము ననుసరించి మాజనకుల ప్రేమభాజనుఁడ నయ్యెదను. దుర్వ్యసనంబుల జోలికిఁక బోను. నేటికి మాయమ్మ చెప్పిన వాక్యములన్నియు యథార్థములయ్యె" ననుకొని యింటికిఁ జేరెను. తానింటికిఁ జేరుసరికి దీక్షితుఁడు తనకుఁ దిలోదకంబు విడుచుటయుఁ దల్లిని నిలువెడలఁ గొట్టుటయు దీక్షితాయిని యదృశ్యమగుటయుఁ దెలిసినవి. తోడనే నేలంబడి యేడ్చుచు నెత్తి మోదుకొని "యయ్యయ్యో! నన్నిఁక నాదరించు

వారెవరు ? నేనిప్పుడెట కేగెద. నాకడుపు జరుగుటెట్లు ? 'నాయనా' యని పిలుచువారు నాకెవరు గలరు ? ధనమున్నదందునా ? యవివేకినై దుష్టులఁగలిసి దానిని వెచ్చించితి. ధనము లేకున్నను విద్య యున్నదందునా ? యదియు సున్నయే కదా? బిచ్చ మెత్తుకొని జీవించెద నందునా? చిన్ననాటినుండియుఁ బరుల కవ్వారిగ ధనంబు నిచ్చు నే నితరుల నెటుల యాచింపఁ గలను ? నే నేమి సేయుదును ? నాగతి ముందేమి కానున్నదో కదా ? ఎటకేగినను భయము లేదు. ఎందఱి కిచ్చినను దఱుఁగదు. అట్టి విద్యాధనమే నరునకు ధనముగాని చోరాదిబాధలచేఁ గొల్లవోవుధనము మానవులకు ధనము కాఁగలదే ? యహహా ! నే నెట్టి యుత్తమవంశమున జన్మించితిని. మా వంశీయులందఱును యాగాదులను జేసి శాశ్వతయశమును సంపాదింపఁ దూలరాశిని నిప్పుకణము పడినట్లు నేను బుట్టి ధనమునంతయు దుర్వ్యసన పరంపరాక్రాంత హృదయుఁడనై పాడుచేసి కులమునకు హానిఁ జేసితిని. వంశ మర్యాద పోయినది. సూర్యుఁ డుదయాద్రిఁ జేరకపూర్వమే లేచి రజత పాత్రయందు దధిఘృత మిశ్రితంబగు నన్నంబును, బలువిధ వ్యంజనంబులను, నెట్టి ప్రియాలాప పూర్వకంబుగ నాచేఁ దినిపించు తల్లి నాకెన్ని జన్మములకైనఁ గల్గునే ? నేనవివేకినై యట్టి తల్లిని గోల్పోయితినిగదా ! నా కడుపెఱిఁగి పెట్టు తల్లులెవరేని యీ లోకమునఁ గలరే ?

తల్లిలేని బిడ్డఁడు దూదిపింజకంటెఁ జులకనకాదే ? హర హర ! నాగతి నెవరు విచారించెదరు ? పరమేశ్వరా ! నాకింతటిగతి తెచ్చిపెట్టితివా ? అహహా ! నాయట్టి పాపి యీరేడులోకములనెందైనఁ గలఁడే ? దుష్టుఁడనగు నన్నుఁ గనుట చేతనే పతివ్రతా శిరోమణియగు నాతల్లి కంతటి దుస్థితి చేకూరినది. వేదములు 'మాతృదేవోభవ' 'పితృదేవోభవ' అని చాటుచుండ నజ్ఞానుఁడనగు నేను మాతృ హంతకుఁడనైతిని. మఱియు నేమహాప్రాజ్ఞుఁడు సంతతికై యనేక విధంబులఁ దపమాచరించి నన్నుఁగని పున్నామ నరకమును దాటితినని సంతసించుచుండెనో ? యేమహాత్ముఁడు నిజ కులాచారమును బాలించుచు రాజపూజితుఁడై స్వసుఖము నాసించిక నాకై యమిత ధనంబు నార్జించెనో ? యేదీక్షితోత్తముండు నాయభివృద్ధికై నిత్యదానంబుల, యజ్ఞంబుల, బ్రాహ్మణపూజలఁ గావించుచుండెనో ? యే యుత్తముఁడు నగరజనుల భక్తిభాజనుఁడయ్యెనో ? యే మహామహుఁడు సత్యరతుఁడు, కులీనుఁడు, సదాచారపరుఁడు, దైవభక్తిపరుఁడు అనుబిరుదములసముపార్జించెనో ? యట్టి యజ్ఞదత్తునకుఁ గొడుకునై పుట్టి యాతని గౌరవమును, గులాచారమును నీటఁగలిపితిని. కొంతకాలము నా చెయ్వులకు సహించి తుదకు మనసు పట్టఁజాలక స్వకుల ప్రతిష్ఠను నిలుపుకొనుటకై వంశ దూషకుఁడనగు నన్నువీడెను.

ఇఁక నా తల్లి విషయమై నేఁ గావించిన యపరాధ మింతింతని చెప్ప నలవియగునా? యేజనని యనేకసుఖంబుల మాని నన్నుఁ బెంచి పెద్దవానిని జేసినదో? యేమాత శుచిత్వమును గోల్పోయి హేయమగు పనులంజేసి నన్ను రక్షించినదో? యేతల్లి యెండ కన్నెరుంగకుండఁగను, గడుపు వాడకుండఁగను జేయుచు నన్నుఁ బెంచి పెద్దవానిఁ జేసినదో? యే యువిద నాకై దబ్బరలాడి యసత్యతా దోషమునకుఁ బాలయ్యెనో? యే యింతి నన్ను రక్షించి నా కాపదవచ్చునను భయంబున భర్తృవిరహంబునకును, లోకనిందకునుగూడ బాత్రురాలయ్యెనో? యే యమ్మ నా నిమిత్తమునఁ బలు విధంబుల విచారించి తుదకాత్మహత్య గావించుకొనెనో? యట్టి తల్లికి నేను గుమారుఁడనై ద్రోహముఁ గావించినాఁడ. నాకిఁక గతులుండునే? నన్నిట్టి మాతృహత్య జేయ నాపరమేశ్వరుఁడు పుట్టించెఁగాఁబోలు? అయ్యయ్యో? నే నింత దిక్కుమాలిన వాఁడ నగుదునని మున్న యెఱుంగనయితిగా? దైవజ్ఞుఁడగు నాతండ్రి నాజననకాలమున వీఁడు కులదూషకుండని యెంచి చంపిన బాగుండునే. తన వంశ ప్రతిష్ఠ నిలుచునే. తల్లియైన నప్పుడు పుత్రహత్యా దోషమునకు జంకకున్న నీదోషంబు నాకొంటి నాపాలంబున వచ్చియుండక పోవునే. యనుచు దీనుఁడై విచారించుచు నండందాహారమునకై పరిభ్రమించుచుండెను. గుణనిధి యిలు వీడి రెండు దినములు అయినది. తిండి

లేదు. పరుల నడుగుటకా నోరు రాదు. కొనుటకా ధనము లేదు. యే మహామహులైనను బిలిచి పెట్టెదరన్నను గొప్ప వంశమునఁబుట్టి కులదూషకుఁడై తండ్రిచే వీడఁబడిన వాఁడౌటఁ బరుల మోములఁ జూడ మోమోటపడుచుండు. ఇక వీనికెట్లాహారము చేకూరఁగలదు. పాపము! తిండిలేమిఁ జేసి శరీరము కృశించినది. లేవసత్తువలేదు. నడవఁ గాళ్లురావు. పరులనడుగుటకు నోరురాకున్నయది. అట్టిస్థితిలో నెటులో విధిచోదితుఁడై సాయంతన మగుసరికాయూరంగల దేవళముంజేరె.

—♦ గుణనిధిమరణము ♦—

ఆనాఁడు శివరాత్రియగుట నగరమునఁగల సంపన్నులును, నిరుపేదలును, నుపవసించి ఈశ్వరాభిషేకముఁ గావింప మనగుణనిధిచేరినశివాలయమునకువచ్చి యభిషేకముఁ గావించి పోవుచుండిరి. గుణనిధి యాయాలయమున శివునకెదురుగఁ గూర్చుండి తాము తెచ్చిన యుపహారములలో నెవరైనఁ దనకుఁ గొంత యిచ్చెదరేమోయను నాసతోఁ దదేక దృష్టి కలవాఁడై చూచుచుండెను. కాని యొకరైనను గుణనిధిని జూచినవారు లేరైరి. దానంజేసి మఱింత దుఃఖముతో "బరమేశ్వరా! యిటకు వచ్చినవారిలో నొకఁడైనను దానశీలుఁడు గాకపోయెఁగా? నాకొక ఫలమైన నీయరుగా? నాప్రాణము పోవుచున్నదే! యింక నేదేని యాహారము పడినఁగాని నాప్రాణము నిలువదు. నిశీథసమయమయ్యె. వచ్చిన వారందఱును

కూడఁ బోయిరి. మందభాగ్యుఁడనగు నేనీ దేవళమున కెందుకు వచ్చితిని? ఊరఁదిరిగిన నే ఖితరణపతియైన నన్నుఁజూచి కమిలె డాహారము నీయకుండునా? యీగాయకపోయినను సిగ్గువిడిచి యడిగినైనఁ దిని ప్రాణము నిలుపుకొందునే యని పరిదేవనముఁజేయుచుండ నొక భక్తాగ్రేసరుఁడగు వణిక్శిఖామణి యారాత్రి జాగరణముఁజేసి నాలుగు జాములు నుపహారంబుల శివున కీయంగోరి నియమవ్రతమును బూని యధిక భక్తితోఁ బలువిధ శాకంబులను, ఫలంబులను, శాల్యోదనంబును, బలువిధవంటకంబులను, దధి భాండంబులను, ఘృత పాత్రంబులను, సరిపడునట్లు ద్విజ సత్త్రములచే మోయించుకొని వచ్చి యుం మంచి వేద విద్యా పారంగతులగు బ్రాహ్మణులచే నీశ్వర లింగమున కభిషేకముం జేయించుచుండె.

ఆసన్నివేశమున గుణనిధి శెట్టి తెచ్చిన పదార్థంబులఁ జూచి యించుక ధైర్యముం దెచ్చుకొని "యీ యన్నంబు నాకెట్లు సమకూరునో?" యని చింతించుచు మెల్లఁగఁ బోయి ద్వారదేశంబునఁ గూర్చొనియుండి యభిషేక పూర్తియు నృత్తగీతంబులును, నగు నంతదనుక జాగరణముం జేసి యంతంతఁ బ్రజలు నిద్రాపరవశులై యుండ నప్పుడు తనకాయన్నంబు లభించు నుపాయంబు లేమిం జేసి యిదివఱ కెన్నఁడును బరిచితుఁడు కాకపోయినను జౌర్యమున నా యన్నము దీసి కొనఁగోరి యప్రమత్తుఁడై తగుసమయమునకు వేఁచియుం

డెను. అత్తఱి నందఱును నిద్రాపరవశులైయుండ గుణనిధి మెలమెల్లనలేచి యుత్తరీయమును నడుమునకుఁ జుట్టి యన్నము దొరకె నను సంతోషమున లేనిబలమును, ధైర్యమును దెచ్చుకొని తలుపు చప్పుడు కాకుండ నోరువాకిలిచేసి గట్టిగ నడుగిడినఁ జప్పుడగునను భయంబున బొట్టనవ్రేళ్ళతో నడిచి, యొకవేళ నెవరైన లేచిన వారికగపడకుండ నుండుటకై దీపపు గ్రిసీడకుఁబోయి యటనుండి యపూపంబులను, నరఁటిపండ్లను, దధిపయఃక్షౌద్ర బహుపదార్థములను గలిగియుండిన ధవళకలమాన్నము పళ్లెములయం దుండుటను జూచెను. అప్పుడ గర్భగుడియందుఁగల దీపపుఁగాంతి క్షీణమగుచుండ దానిని మెల్లగ నూది తన కనువగు నన్నంపుఁబళ్లెమును జూచి దాని నూపిరి బిగియఁబట్టి మెల్లన నెత్తుసరికి తత్సమీపమునఁ గల యఖండ దీపము నశించుచుండె. తోడనే యా బ్రాహ్మణుఁడు తనకుఁ బోవ మార్గమగపడమి నశించుచున్న దీపమును హెచ్చించి యందు ఘృతంబునునిచి దశలేకపోవుటచే నిజ వస్త్రాంతమును జింపి వత్తిగఁజేసియుంచి యఖండ దీపమును వృద్ధిఁజేసెను. దీపపుఁగాంతులు నలుగడల వ్యాపించి తనకు మార్గమును సుగమముఁగఁ జేయ నన్నమునకు వాచియున్న వాఁడగుట సంభ్రమంబున నందుండిన యన్నపాత్రంబులలో మిక్కుటముగు దానిని జేకొని వచ్చుచుండఁ దన కాయు వా దినముతో సరిపడియుండుటచేతను, దరిద్ర దశపోయి తనకు మహావైభవము

సంప్రాప్తము కానున్న దగుటచేతను బ్రమాదవశంబున నూపిరి
బిగియఁబట్టి వచ్చుచున్న గుణనిధి పాదమందుఁ బరుండి యుం
డిన యొకని కాలికిఁ దగిలెను. తోడనే వాఁడు లేచి 'దొంగ
దొంగ' యనుచు గద్గదస్వరంబునఁ బలుక నందఱును గతాను
గతికులై యాక్రోశించుచు బ్రాహ్మణునిఁ దరుమ గుణనిధియుఁ
దాఁబట్టిన యోదన భాండమును వీడక యపరిచితుఁడగుటచే
భయాక్రాంత స్వాంతుండై పరువిడుచుండెను. అంతఁ దలారులు
బాణంబులఁ గైకొని యాదేవ ప్రాంగణముదాటి బ్రాహ్మ
ణుఁడు పోవకుండఁగనే యాతనిని గొట్టిరి. తోడనే యాతని
ప్రాణములును గష్టములును బోయినవి.

—♦ యమ శివ దూతల సంవాదము. ♦—

అంత యమదూతలు దుష్టుఁడగు గుణనిధిని నరకము
నకుఁ గొంపోవఁ బాశాద్యాయుధ హస్తులై యేతెంచిరి.
శివదర్శనమునకుఁ గొనిపోవ శివదూతలును విమానముం జేకొని
వచ్చిరి. తమ కెదురుగ వచ్చిన శివకింకరులం గాంచి యంతక
భటులు "శివకింకరులారా! యీ బ్రాహ్మణుఁడు మాలోక
మునకు రాఁదగినవాఁడు గాని మీలోకమునకు రాఁదగిన
వాఁడు కాఁడు. ఏలనన వీఁడు చిన్ననాటినుండియు దుస్సహవ్యా
సనముం జేయుచుండెడివాఁడు. ఆచారహీనుఁడు. కితవుఁడు. వేశ్యా
లంపటుఁడు. నాస్తికుఁడు. నిత్యకర్మ కలాపంబులఁ జేయక నొల్లని

వాఁడు మాతృహంతకుఁడు పితృద్రోహి. విశేషించి శివధనాప
హర్త. ఇట్టివాఁడు మీ లోకమున కెట్లు రానోపు? వీఁడేమి
సత్ప్రవర్తన పరుఁడా? లేక వీనియందేవేని సుగుణంబులుగలవే?
యానతిండు." అని [illegible] పరేతరాజకింకరులకు శివ
దూతలు "కింకరులారా మీ మాటలు యథార్థములు.
వీఁడు నిజముగ దుష్టుఁడు. అయినను శివధర్మము సూక్ష్మము.
శివధర్మ మించుక సిద్ధించిననో యెట్టి పాపములైనను నశించును.
భక్తిపరుని ధన్యునిఁ జేయును. స్థూలదృష్టి వీక్షించిన వారికి
శివధర్మము దోపదు. సూక్ష్మదృష్టిం జూచువారికిఁ దోచు
చుండు. శివభక్తి మహిమ యగపడినట్లుండియు నగపడదు.
దానిం దెలిసికొనుట కష్టతమము. శివధర్మాచారమును గుర్తింప
నజుఁడైన నసమర్థుఁడు. అది యెల్లప్పుడును సూక్ష్మాతిసూక్ష్మ
మైయుండును. కాన మీకుఁ దెలియదు. ఇతఁడు గావించిన
సుకృతముల వినుండు. ఈ బ్రాహ్మణోత్తముండు శివరాత్రి
దినంబున నన్నంబు దొరకమిచేనైన నుపవసించె. అన్నము
నపహరించు మిషనైన వేగునంతకు జాగరణంబు జేసె.
అన్న భాండావలోకన వ్యాజంబుననైన నశించుచున్న దీపఖం
డంబును వృద్ధిఁ జేసె. బుద్ధిపూర్వకముగఁ జూడఁ దలంపు లేక
పోయినను బరులు హరునిఁ బూజించుచుండఁ జూచెను. ఈశ్వ
రుని యాలయ సీమను బ్రాణంబుల విడెను. తలఁచిచూడ
నింతకంటె నెక్కుడు ధర్మంబులెవ్వి? అదియుంగాక యెట్టి

దుష్టుఁడైనను దెలిసియో తెలియకయో మఱి యే కార్యమునకైనను శివరాత్రి రోజున జాగరణముం జేసినను నుపవసించినను దానుజేయక పోయినను బరులు చేసిన పూజను జూచినను వానికిఁదప్పక శివసాయుజ్యము లభించును. కాన వీఁడజ్ఞానమున నెంతటి ఘోరకృత్యములఁ జేసినను విన్నను వీఁడు కావించిన ధర్మములు వానిని దొలఁగజేసి ధన్యునిఁ జేసినవి. కాన మీరు వీనిని విడిచి పొండు" అని యానతిచ్చి విమానమున నీబ్రాహ్మణునిఁగూర్చుండఁబెట్టి శివలోకంబునకుఁ గొంపోయి శివ సాన్నిధ్యమున నుంచిరి. యమదూతలు శివమాహాత్మ్యమున కచ్చెరువందుచుఁ బోయి యీవృత్తమును దమ తేనికెరుక పఱచిరి. యముఁ డందులకు సంతసించె. నిజకింకరులు దీసికొనివచ్చిన బ్రాహ్మణునిఁజూచియు మాధవుఁడు దయార్ద్రహృదయుఁడై శివరాత్రినాఁడు గర్భ మంటపమునఁగల దీపమును వృద్ధిఁజేయుట మున్నగుఁ బుణ్య కార్యముల కనురూపముగఁ గళింగ దేశాధిపతియైనఁ యరిందమునకుఁ దనయుఁడై దముండను పేరఁ గళింగ దేశమునకు రాజుగానుండ ననుగ్రహించి పంపవేసి తన యాశ్రితావన తత్పరత్వమును జూపె.

నాలవప్రకరణము సమాప్తము.

గుణనిధి.

అయిదవప్రకరణము.

దముని యోగ్యత.

అరిందముఁడను రాజు చిరకాలము సంతతి లేమికిఁ గుంది యీశ్వరానుగ్రహంబున నొకసుతునిఁ బడసెను. సుతోత్పత్త్యనంతరమున నరిందముఁడు నిజసుతునకు జాతకర్మాది సంస్కారములను యథావిధిఁ గావించి దముఁడను నామకరణముంజేసి యాతని నతి గారాబమునఁ బెంచుచుండెను. సుతుఁడు దినదినాభి వృద్ధినందుచు శైశవమును దాటి సర్వజన మనోభిరాముఁడై యలరారుచుండెను. అంత రాజు నిజసుతునకు విద్యనభ్యసింపఁ దగిన కాలము సమీపించుటం జేసి యుచితరీతి నాతనిని దగు గురువులకడ కంపుచుండె. దముఁడు పూర్వజన్మ జ్ఞానము నీశ్వరానుగ్రహంబున సంపాదించిన

వాఁడగుటం జేసి యాజన్మంబున సత్సహవాసమును జేయుటకును, గురు జనానుమతి వర్తించుటకును, సకల విద్యా పారంగతుఁడగుటకును, కృతనిశ్చయుఁడై యుండెను. రాజపుత్త్రుఁడగుట గురువులును వీనిని దగుశ్రద్ధఁ జేకొని యుచితరీతి విద్యలయందు శిక్షించుచుండెడివారు. రాకొమరుఁడు తలిదండ్రులు తన్నతివాత్సల్యమునఁ బెంచుచుండఁ దాను శక్తివంచన లేకుండ విద్యను, గురుభక్తిని, దైవభక్తిని, వినయమును, సద్గుణపరంపరను వృద్ధిఁ జేయుచుండెడివాఁడు. ఇట్లుండ నాతనికిఁ బదునాఱవ వత్సరము గడచినది. దముఁడు పూర్వభవంబున నవివేకంబు, కలిమి యేరీతిని దన జీవితకాలమును, బిత్రార్జిత విత్తమును, గుల ప్రతిష్ఠను గోల్పోయెనో? యారీతి నీజన్మంబున వివేకంబు, కలిమి, సకల విద్యలను, సద్గుణ పరంపరను, సత్సహవాసమును, నచిరకాలముననే సంపాదించి ప్రతాప గుణంబునఁ దపనుని, క్షమాగుణంబున వసుంధరను, బుద్ధిబలంబున బృహస్పతిని, విభవంబున నింద్రుని, వితరణంబున శిబి ప్రముఖులను ధిక్కరించుచు దైవభక్తి పరుఁడును, సర్వజనానురంజకుండును, శత్రుభయంకరుండును, సత్యరతుఁడును, సదాచారపరుఁడును, ఖల శిక్షకుఁడును శిష్ట జనరక్షకుఁడునై యుండెను.

—♦ రాజ్యాభిషేకము. ♦—

అత్తఱిఁ బ్రజలందఱును దముని సుగుణ పరంపరకును, సురూప సంపదకును, ప్రతాప పటిమకును, నెంతయు సంతసించి యాతని యౌవరాజ్య పట్టాభిషేకమునకై చూచుచుండిరి. అంత నొకనాఁడు రాజ్యపాలనాశక్తి తగ్గుటయు, వనగమనేచ్ఛ ప్రబలుటయు, జనులు దముని పాలనంబునకు వేఁచియుండుటయు, సుతుని గుణగణంబులు దిన దినాభివృద్ధి నందుటయుఁ గని యరిందముఁడు కుమారుని యౌవరాజ్యాసనాసీనుం గావింప సమకట్టెను. భార్యయు ననుకూలవతి యగుట నరిందముఁడు నిజాభిప్రాయమును వెల్లడింపక పూర్వమే యాతని కనుకూలముగఁ బల్కుచుండె. తోడనే రాజు నిజామాత్య సామంత పౌరజానపదాదుల రావించి "అయ్యలారా! నేఁజిరకాలమునుండి యీ ధరను బాలించుచున్నాఁడను. నాకోరికలన్నియు నీడేరినవి. రాజ్యపాలనా పటిమయు నంతరించినది. వనగమనేచ్ఛ ప్రబలుచున్నది. నేఁనిక నస్థిరంబులగు నీ సాంసారిక సుఖంబుల వీడి రాజ్యమున నాసుతు దము నభిషిక్తునిఁ జేసి వానప్రస్థాశ్రమంబును జేకొన నభిలషించుచున్నాఁడను. కానఁ దామందఱును నాయుద్యమమున కంగీకరించితిరేని యిప్పుడ పోవువాఁడ. మీరును మోమోటమి వీడి మాదముఁడు మిమ్ముఁ బాలింపఁ గలడను నమ్మకము కలదేని నాలోపంబుల నున్నించి నాకు సెలవొసంగుఁడు." అని వారల నుద్దేశించి

పలుక వారును సంతుష్టాంతరంగులై రాజాభిముఖముగ నిలిచి "ఏలినవారు మమ్ముఁ బాలించుటంజేసి యింతదనుక సుఖవంతులమును, ధనవంతులమునై యున్నారము. మీయెడ నేలోపంబులును లేవు. భవత్సూనుఁడు సకలవిధంబుల మిమ్మే పోలియున్నాఁడు. మేమాతని యౌవరాజ్యాభిషేకమునకై వేచియున్నారము. ఆతఁడు రాజ్యపాలనమున మిమ్ము మఱచునట్లు చేయఁగలాఁడని మా దృఢనమ్మకము. దేవా! మఱియొకటి వినుఁడు. తా మరణ్యమునకుఁ బోవుదురను విచారము దముఁడు మీయనంతరమున రాజై మమ్ము సుఖంబుండునట్లు చేయఁగలాఁడను సంతోషమును మామనంబుల దూఁగాడుచున్నవి. దానంజేసి మేమిట్లు చేయుమని చెప్ప సాహసింపఁ జాలకున్నారము. విదితప్రజాభిప్రాయులగు దామే యేది యుత్తమమని మీమదికిఁ దోఁచిన నట్లుచేయుఁడు" అనుచు నేకగ్రీవముగఁ బలికి యందఱు నుచితాసనాసీనులైయుండిరి. తోడనే రాజు కొలువుసాలించి సుబుద్ధి, సత్యగుప్తులను బ్రధానుల రావించి "కుమారున కభిషేకముఁ జేయవలయు. దానికి వలయు సంభారములను భద్రపఱుప వేగరుల సత్వరము పంపుఁడు. మఱియుఁ బట్టణమంతయు నలంకరింపఁ జాటం బంపుఁడు. సుహృద్బాంధవులను, సామంతరాజులను, ద్విజసత్తములను, నభిషేకమును జూడ రాఁబిలువఁ దగు భటులఁ బంపుఁడు. ఇంకను నభిషేక దిదృక్షువులై యేతెంచిన జను

లకుఁ దగుస్థలంబున సదుపాయంబులఁ జేయుటకుఁ గొందఱ నియమించి యాయభిషేకదినంబుల జనులకు వలయు వస్తువుల నుచితంబుగ నిచ్చునటుల నాపణంబునఁ గట్టడచేయింపుఁ"డని చెప్పి దైవజ్ఞుల రావించి ముహూర్త నిశ్చయముఁ గావించె. ఈ వార్త యంతటను వ్యాపించుటంజేసి జనులందఱు నమితోత్సాహులై తమ తమ యిండ్ల నలంకరించుకొని యభిషేకదినంబునకై యెదురు చూచుచుండిరి. మహారాణియు సంతుష్టాంతరంగయై యంతరాయములు గలుగకుండుటకుఁ బుణ్యవ్రతంబుల, దానధర్మంబుల నధికంబుగఁ జేయించుచుండె. మంత్రులు రేనియాజ్ఞను శిరసావహించి సర్వము సిద్ధముఁ జేసిరి. అంత నభిషేకముహూర్త మాసన్నమగుడు రాజపురోహితులు రాజును రావించి యథోచితంబుగ దమునిసామ్రాజ్యసింహాసనాసీనుఁ గావించిరి. తోడనే విప్రాశీర్వాదరవంబులును, సాధువాదంబులును, నృత్తగీతవాద్యంబులును జెలరేగి మిన్ను ముట్టినవి. అభిషేకానంతరమున నరిందముఁడు ద్విజసత్తములకు దక్షిణలను, సామంతాదులకుఁ దగు బహుమతులను, నొసంగి సర్వజనులకు నేలోపంబులును లేకుండఁగావించి వారి వారి భవనంబుల కనిపె.

అరిందముఁడు కానకుఁ బోవుట

అభిషేక పూర్తియగుడు రాజు భార్యాసహితుఁడై కానకుఁబోవ నెంచి కుమారుం బిలిచి "నాయనా! దమా!

నేనీరాజ్యమును జిరకాలము బాలించితిని. నీవును నావలెఁ బ్రజల నప్రమత్తుఁడవై పాలింపుము. మన వంశీయులకు శాశ్వతయశమేయుత్కృష్టధనముకాన దానినే నీవు సంపాదింప వలయును గాని దుర్వ్యయంబులకు వలయు ధన సంపాదనకై యత్నింపఁ గూడదు సుమా! ప్రజలఁ గన్నబిడ్డలవలెఁ జూచి పాలించు రాజు తన రాజ్యమును దక్కించుకొనఁగలఁడు. లేనిచో దుఃఖ భాజనుండై యచిరకాలములోనే పదభ్రష్టుఁ డగును. కాన నీవీ యర్థంబు గుర్తించి సుఖంబుండుము. సర్వ విధంబుల నాకంటె నుత్కృష్టుఁడవగు నీకు నేనింత నెక్కుడుగ నుపదేశింప వలసిన దేదియులేదు. కాన నేఁగానకుఁ బోవుచున్నాఁడ" నని చెప్పి యాతనిని వీడి సుబుద్ధి సత్యగుప్తులను మంత్రులను బిలిచి "సచివోత్తములారా! యీ వఱకు మీరు నన్నును, నారాజ్యమును గంటికి ఱెప్పవోలె రక్షించిరి. ఇఁక మా దముని రక్షించు భారము మీయది సుఁడీ! మీయనుమతి మా దముఁడు వర్తింపఁగలఁడు. నాకింక సెలవిండు. పోయెద" నని చెప్పి పౌరజానపదుల నుద్దేశించి "జనులారా! మీయనుమతిని దము నభిషిక్తుని జేసి నే వనంబున కిప్పుడ పోవుచున్నాఁడ. దముఁడు సదయుఁడై మిమ్మందఱిని గన్న బిడ్డలవలె నెంచి పాలించుచుండును. మీకు సర్వసుఖంబులును గలుగఁ గలవు. మీరును మాదముని నన్నుఁబోలెఁ జూచుచు రాజభక్తి ధౌరేయులును, సత్యరతులును, ధర్మనిరతులును,

న్యాయపరులును, నాయురారోగ్యైశ్వర్యవంతులునునై యుండుఁడు". అని చెప్పి వారిని వీడెను. ఇంకనుదృప్తిఁజెందక సామంతుల నుద్దేశించి "సామంతులారా! మీరు మాదముని సోదరునిగ నెంచి యవసరంబగుడ నాకారితులయ్యు వానికిఁ దోడ్పడు చుండుఁ"డని యా యాయిజనులకుఁ జెప్పవలసిన హితవులఁ జెప్పి యందఱి యనుమతిఁ దాను గానం జేరి వానప్రస్థుఁడై పారలౌకిక సుఖ సంపాదనేచ్ఛాపరుఁడై యుమాధవునిగూర్చి తదేక నిష్ఠాగరిష్ఠతఁ దపంబాచరించుచుండె.

—♦ దముని రాజ్యపాలనము ♦—

దముఁడు తండ్రి కానకుఁబోవుటకు విచారించియు ధీరోదాత్తుఁడగుటచే నా దుఃఖమును మఱచి రాజ్యపాలనముఁ జేయుచుండె. దముఁడు పూర్వభవంబున రామశర్మాదుల స్నేహమ్మున నవివేకంబు కలిమిఁ జెడిన విధంబున నీజన్మంబున సుబుద్ధి సత్యగుప్తులను మంత్రుల స్నేహంబున వివేకంబు కలిమి ధర్మపక్షావలంబియై న్యాయ్యమ్ముగఁ బ్రజలను గన్నబిడ్డల వలెఁ జూచి పాలించుచుండెడివాఁడు. అతఁడు సుబుద్ధి, సత్య బుద్ధుల రావించి మీరీ దినము మొదలెన్నఁడేనిఁ గితవులను, విటులను, నాస్తికులను, గులదూషకులను, జారులను, బక ధనాభిలాషులను జూచితిరేని తత్క్షణము నా యొద్దకు గొని తెండు. లేదేని వారికి సంతుమునను, భయమునను, బుద్ధిఁ జెప్పి యా యుద్యమమునుండి తప్పించుఁడు. అదియునుగాక మఱి

వోత్తములారా! నేఁడు మొదలు ప్రతి గృహమునందును, శివాలయములందును, దేశములయం దెల్లయెడల దీపకళికల ననవరత ముంచునటుల నను, జంద్రమౌళి పూజ సేయునట్లును, జాటం బంపుఁడు. అటుల నాయాజ్ఞ నుల్లంఘించి యింటింట దీపకళిక లుంచని వారిని నాకుఁ జెప్పుఁడు. నేఁ బోయి వారల నుపదేశించెద. మఱియు జను లందఱును, దమ వ్యాపారముల ముగించుకొనిన తరువాత శైవ భాషణంబుల వినునట్లును, బూజలఁ జేయునట్లును జేయుఁడు. ఏపనియుఁ జేయక మాతృగర్భమును జెరుపఁ బుట్టిన వారిని నా యొద్దకు గొని రండు. మీరును మీ మీ కార్యములయం దప్రమత్తులై యుండి రాజ్యభారమును వహించుచు నఖండదీపంబుల మీ యిండ్ల నునిచి చంద్రశేఖరారాధనపరులై శివుని కథలను వినుచుండుఁడు. పొండు." అని యానతిచ్చి తానును గొలువు చాలించె.

దముని దినచర్య

దముఁడు రాజనీతివిదులును, కృతజ్ఞులును, రాజ్యపాలనా పటిష్ఠులును నగు సుబుద్ధి, సత్యగుప్తులను మంత్రులకు రాజ్యము నప్పగించి తాను శివభక్తితత్పరుఁడై దేశంబుల శివాలయంబులఁ బ్రతిష్ఠించుచు వానియం దఖండదీపంబులఁ బెట్టునటుల నాజ్ఞాపించుచు నప్పుడప్పుడు తాను దేశీయు లందఱును తన యాజ్ఞానువర్తులై యున్నారో, లేదో పరీ

క్షింపఁ బ్రచ్ఛన్నవేషంబునఁ జనుచుండు. ఇంకను స్వసుఖంబుల నాసింపక సర్వ భూతములయందును సమహితత్వంబునఁ జరగుచుఁ బ్రజల నప్పుడప్పుడు రావించి వారలకు శివ ధర్మముల నుపదేశించుచు వారందఱును, బరమభక్తులగు నటులఁ గావించుచుండెడివాఁడు. ఆతఁడు శైవుఁడు విచ్చేసి రనిన నెదురుగఁ బోయి వారి పాదంబుల కెఱఁగి యథావిధి వారిని సత్కరించి వారి వలన శివ ధర్మముల వినుచుండెడి వాఁడు. శివ పూజ యన్న నోడ లెఱుంగఁడు. కులహీనుఁడైనను శివునిఁ బూజించుచుండెనేని వాని నధికముగ గౌరవించుచుండెడివాఁడు. తాను నిద్రించుచుండినను శైవ భాషణములనే పలవించుచుండును. పరులతో రాజకీయములను ముచ్చటించునప్పుడైనను శివ మాహాత్మ్యమునే చెప్పుచుండెడి వాఁడు. తన దేశమునందంతటను, గణనాతీత శివాలయంబుల స్థాపింపఁ జేసెను. ప్రజలు తన యాజ్ఞను బాలించుచుండుట కెంతయు సంతసించుచుండెను. దేశమునం దంతటను శివాలయములే! యే యింటఁ జూచినను శివ పూజలే! యే వీధిఁ జూచిన నఖండదీపంబులే! యెటఁ జూచినను శైవపురాణములే! యే వైపు చూచినను విభూతి రుద్రాక్ష మాలికా ధారులగు శైవులే యక్షిగతు లగుచుండిరి.

దముని మరణము

అటుల దముఁడు శివానాథుని సఖ్యమును గోరుచు దినంబులఁ గడుపుచుండెను. ఇట్లుండ దమునకు దుశ్శకునములు పొడసూపఁ దొడంగె. తోడనే దముఁడు తనకు మరణ

మాసన్నమైనదని సర్వజ్ఞుఁడగుటఁజేసి తెలిసికొని సుబుద్ధి, సత్యగుప్తుల రావించి "మంత్రులారా! నా శరీరమున నొక విధమగు రోగము ప్రవేశించినది. నే నింక జీవింతు నను నాసయు లేదు. ఈ రోగము కుదురునదియుఁ గాదు. కాన నేను మీ కీ రాజ్యము నొసంగెద. మీరును దీని కొఁ గాదనక రాజ్యమును జేకొనుఁడు. నే నిఁక మీతో మాటాడ సమర్థుఁడను గాను. కాలము సమీపించుచున్నది." అని చెప్పి వేవేగ నుదకంబులఁ దెప్పించి బ్రాహ్మణోత్తములగు సుబుద్ధి, సత్యగుప్తులకు రాజ్యమును ధారాపూర్వకంబుగఁ బరమేశ్వరార్పణమ్మనుచు నిచ్చివేసి తాను బ్రాయోపవిష్టుండయ్యె. సచివపుంగవులు దముఁ డట్లుగావించుటకు మనంబుల ఘనంబగు దుఃఖమును జెంది యేమియు ననలేక యూరకుండి రాజునకు జరమకాలమున సేవఁ జేయుచుండిరి. అట్లుండ నొక కొంత సేపునకు దముని భక్తి విశ్వాసంబులకు మనంబున సంతసించి యుమాసహితుఁడై చంద్రచూడుఁ డేతెంచి నిజస్వరూపంబున నాతని మ్రోల నిలిచి "వత్సా! నీ భక్తికి మెచ్చినాఁడను. నీ యీప్సితంబును నే నెఱుంగుదును. నేఁడు మొదలు నీవు నాకు మిత్రుఁడవై యుండుము. నీవు ప్రాగ్జన్మంబున ననుదిన దీపికా దాన ఫలంబునఁ జేసి బ్రహ్మకులంబున జన్మించి యుత్తర లోకాధిపతివి కాఁగలవు." అని యానతిచ్చి నిజవిమానమునఁ గూర్చుండఁజేసి తీసికొనిపోయెను.

—♦ పురజనుల విలాపము ♦—

సుబుద్ధి, సత్యగుప్తులు దముఁడు మరణించిన తోడనే తండ్రిపోయిన బిడ్డలవలెఁ గన్నీటిధార లేరులై పార నేడ్చుచు నెట్టకేలకు ధైర్యముఁ దెచ్చుకొని యాతనికిఁ బారలౌకిక క్రియాకలాపంబుల విధివిధానంబున జరిపిరి. రాజ మరణవార్త యూరఁతటను వ్యాపింపఁ బురజను లందఱును బుత్త్రులఁగోల్పోయిన తండ్రులవలెను, నాలింగోల్పోయిన భర్తలవలెను. గోలు గోలుమని యేడ్చుచు వ్యాపారాంతరశూన్యులై యుండిరి. పురంధ్రీలలామలును "అయ్యయో! మనలఁ గన్న బిడ్డలవలె నెంచు దమ మహారాజు స్వర్గపురి కేగెనే! మనల నిఁక దయాపూర్వకముగఁ బాలించు రాజరత్న మెవఁ డౌదవునో కదా? చల్లని ప్రభువమ్మా! యింతటిలోనే యాపాపపు విధి యీతనికి మరణమును గల్పించెనే! ఇంక నీతఁడు మనలఁ జిరకాలము పాలించుననుచు మనంబుల సంతసించుచుండ నాపాపపు మృత్యుదేవత యెక్కడ వచ్చెనమ్మా? యెంతటి పుణ్యశాలురకైనను మరణము తప్పదు కదా? శివభక్తుఁడగు నీతనికిఁ గూడ మరణము సంభవించినదే? ఇఁక మనబోటి యమ్మలకు మరణము సమకూరుననుటలో సందేహమున్నదే?" యనుచుఁ బలుపరి విధంబుల విలపించుచుండిరి. అట దముఁడు శివుని సఖ్యమును జేకొని పులస్త్యబ్రహ్మకు సుతుఁడగు విశ్రవోబ్రహ్మకు పుత్త్రుఁడై యుద్భవించె.

అయిదవ ప్రకరణము సమాప్తము.

గుణనిధి.

ఆఱవ ప్రకరణము

— గుణనిధి ధనేశ్వరుఁడగుట —

యాజ్ఞదత్తి విశ్రవోబ్రహ్మకు సుతుఁడై యుద్భవించి జనకుల యాజ్ఞ గైకొని వంశాచార పరాయణుఁడై కొనల్లఁ దపమాచరించుచుండె. తపః పరిపూర్తియగుడు వైశ్రవణుఁడను నిజభవనమునకు రా విశ్రవోబ్రహ్మ సుతుని గుణ పరంపరకెద సానందించి యాతనికిఁ బరిణయముం జేసె. పరిణయుఁడైన పిమ్మట యాజ్ఞదత్తి తలిదండ్రులం గూడి యొక కొన్నినాళ్లు గడపి పితాజ్ఞానుసారమున లంకాపట్టణమునకు రాజయి దానిని బాలించుచుండె. అట్లుండ మరికొన్ని నాళ్ళకు విశ్రవోబ్రహ్మ కైకసి యను రాక్షసకన్యను వివాహమాడి యామెయందు రావణ కుంభకర్ణ విభీషణు లను మువ్వుర సుతులం గనియె.

అందు జ్యేష్ఠుఁడగు రావణుఁడు బ్రహ్మ వలన వరంబులఁ గైకొని లోకకంటక బిరుదాంకుఁడై తనకు జ్యేష్ఠుఁడగు వైశ్రవణుని లంకనుండి నిర్వాసితుం గావించి యద్దానిని దానాక్రమించెను. యాజ్ఞదత్తి గుణనిధి యగుట నేమియుఁ జేయఁజాలక తండ్రి యాజ్ఞ నలకయను బత్తనమును జేరి యీశ్వర సఖుఁడై దానిని బాలించుచుండెను. ఈశ్వర సఖుఁడయ్యును, నిగర్విమై తన పూర్వపు జన్మవృత్తముల నీశ్వరానుగ్రహమున గుర్తించినవాఁడౌట నేమరక యీశ్వరారాధనఁ గావించుచు బత్తనమునం దీశ్వరాలయ ప్రతిష్ఠలఁ జేయునుఁ దన ప్రజలందరును, శివభక్తులగునటులఁ గట్టడచేసి ధనేశ్వర బిరుదమును సముపార్జించెను.

— ధనేశ్వరుఁడు కాశికిఁ బోవుట —

విదిత యీశ్వర ప్రభావుఁడగు గుణనిధి యింకను శివుని బ్రార్థించి దివ్య దృష్టిని వేఁడు కోరిక నా యుమాధవుని పట్టణం బగు కాశిం జేరె. పంచక్రోశ పరిమితి గల యప్పట్టణంబున భక్తవత్సలురాలగు నన్నపూర్ణమ్మ తమ్ము దర్శింప వచ్చిన భక్తులకుఁ గొఱంత లేకుండ భోజన మిడ నొక సత్రశాలం గట్టించె. మఱియుఁ బార్వతీ పరమేశ్వరుల యాజ్ఞానుసారమున నా పట్టణంపుఁ బూజాం డ్లనవరతము న[illegible]పూజా దురంధరులై యుండి శివు నారాధించుచుండెడి వారు. సర్వజ్ఞుని పట్టణం బౌట నందుఁ జేరిన వారందఱును

విద్యావంతులును, ముముక్షువులునై యుండిరి. మఱియు నప్పట్టణంబునఁ జచ్చిన జంతువులకు ముక్తి గలుగుచుండెడిది. దానం జేసియే "కాశ్యాన్మరణాన్ముక్తిః" అని చెప్పుచున్నారు. ఇది కారణంబుగ జనులందఱును గాశీవాసమును, నందు మరణమును, శ్రీ విశ్వేశ్వరుని సందర్శన సుఖమును గోరుచున్నారు. అట మరణించినవారికే కాక యితర దేశములఁ జచ్చినవారికైనను గాశీయందుఁ బిండప్రదానమును జేసిన ముక్తులగుదురని చెప్పుట యతిశయోక్తి కాదు. ఒకమాఱు గంగయందు స్నానమాడి యీశ్వర సందర్శన సుఖము ననుభవించి యటఁ జచ్చినమాత్రాన ముక్తి కలుగుచుండ ననవరతమటనే యుండి యీశ్వర సేవం జేయుచు నా పట్టణంబు ననేకంబులగు శివలింగంబులఁ బ్రతిష్ఠించిన నెంత పుణ్యము కలుగునో? యను నాస ననేకులు మహామహులా పట్టణము జేరి గంగాస్నానము జేయుచు ముక్తిమంటపమున నీశ్వర ధ్యానమును గావించి యీశ్వర సందర్శనముం జేసి యందు శివలింగ ప్రతిష్ఠాపనముం జేసి యీశ్వరసాయుజ్య సామ్రాజ్య సుఖముల నందుచున్నారు. కాశిం జేరి యాజ్ఞదత్తి యరుణోదయ కాలమునకు గంగయందు స్నానముఁ జేసి శ్రీవిశ్వేశ్వరుని సందర్శించి యారాధించుచు శివభక్తులం గలిసి యనవరతము శివధర్మంబులఁ దెలుసుకొనుచు దినంబులు గడపుచుఁ గాశిం బ్రజలు సేయు పనులను గన్నులారం గాంచిన వాఁడౌటం దాను నట్లు కావించి యట నీశ్వర ప్రత్యక్ష మగునంతదనుకఁ దపం బాచరింప సమకట్టెను.

శివలింగ స్థాపనము.

యాజ్ఞదత్తి యీశ్వరానుగ్రహంబున దివ్య దృష్టిని బడయ నోచి పట్టణంబంతయు నొకసారి చూడ సమకట్టెను. అందునఁ బట్టణంపు వీథులఁ బోవుచుండ నింటింట నఖండదీపంబులుంచు వారును, శివధర్మంబుల వినువారును, శివునిఁ గీర్తించువారును, బూజించువారును, శివలింగ స్థాపనంబులకై ముహూర్తంబుల నిశ్చయించువారును, మేలముల యందైన నీశ్వరునే ధ్యానించువారును నై జనులుండిరి. అంతటను జనులు శివ సాయుజ్యమును గోరి యున్నవారగుటఁ దనకుఁగల కోరిక ద్విగుణీకృతమయ్యె. తోడనే వైశ్రవణుఁడు పట్టణమునఁ దా స్థాపింపఁబోవు లింగమునకుఁ దగు తావును వెదకంగోరి గంగా తీరంబునఁ దిరుగుచు ముక్తి మంటపమునకు వచ్చి తత్సమీపంబునఁగల యొక నిర్మల ప్రదేశంబున భక్తి పూర్ణ మనస్కుండై యొక యీశ్వర లింగమును బ్రతిష్ఠించెను. లింగ స్థాపనముఁ గావించెను నిజ మనోరథ మీడేరమి యాజ్ఞదత్తి యా యీశ్వరలింగమున కెదురుగఁ గూర్చొనియుండి తన మనంబున నీశ్వర సాన్నిధ్యమును గల్పించుకొని నిర్నిమేషంబుగ నాతని నీక్షించుచు వేయేండ్లు ముల్లోకంబులు మెచ్చునటులఁ దపం బాచరించుచుండె. అప్పటికిని త్రిలోచనుఁడు తనకుఁ గానరామి నత్యంత ధైర్యంబునఁ గామాది విరోధుల జయించి నిరాహారుఁడును, ఫాలన్యస్తాంజలియును, దదేక నిష్ఠాగరిష్ఠుండునునై

పద్మాసనంబునఁ గూర్చొనియుండి తపముఁ గావించుచుండె. చిరకాలమునుండి నిజ మిత్రుఁడగు వైశ్రవణుఁడు తన దర్శనమును గోరి కాశిం బరిభ్రమించుటయు నిరాహారుఁడై తపం బాచరించుటయుఁ దన్నుఁ ద్వారసేయ నుమాకాంతుఁడు నిజ దర్శనము నాతని కీయ నెంచె.

ఈశ్వర ప్రత్యక్షము.

నిజభక్తునకు దర్శన మీయఁ గాత్యాయనీవల్లభుండు భోగి భోగంబులును, నెమ్ములదండయు, వ్యాఘ్ర చర్మమును విభూతి పూఁతయును, భిక్షా పాత్రంబును, ఫాల నేత్రంబును బ్రకాశించుచుండ నిజార్ధ శరీరమును గిరిజకును, శిరమును గంగా శశికళలకును నొసంగి యాజ్ఞదత్తి యెదుట నిలువంబడి "సఖా! గుణనిధీ! నీతపంబున కెంతయు మనంబున సంతసించితి. వరం బేదేని వలసినఁ గోరుము" అని యడుగ నయ్యాజ్ఞదత్తి పులకితదేహుఁడై కఠఛాందోగ్యాద్యుపనిషత్తులను, బంచ బ్రహ్మ పంచాక్షరీత్యాది మంత్రంబులను నారాధించి యంజలి పుటంబు లలాటంబునఁ గీలించి "దేవదేవా! త్రిపురాసుర సంహారీ! కాత్యాయనీ వల్లభా! త్రిజగద్రక్షకా! శరణు శరణు. ఈశ్వరా! నీవు నన్ను వరంబు వేఁడుమని చెప్పితివి. అడవులని రాహారులును, బర్ణభక్షకులును, వాయుభక్షకులునునై తపం బాచరించుచుండు యోగివరులకైన దుర్లభంబగు నీదివ్య రూపముం జూపితివి. ఇంతకెక్కుడు వరము నాకొండుగలదే. నీ

యీపట్టణంబున ననేకులు భవద్దర్శన లాలసులై యేతెంచి నిజ మనోరథము లీడేరమి వగలం బొగులుచున్నారు. మఱియుఁ జిరకాలమునుండియు నిన్నేదిక్కుగ నెంచి యనవరతము నీ పూజలఁ గావించుచు మహామహుల మనుచు గర్వించు ఋషి జనులమాని నాకై శ్రమపడి వచ్చితివి. నాకోరికయు నీడేరినది. నిన్నుఁ జిరకాలమునుండి చూడమిచే నా కన్నులు వాచి యున్నవి. మనమన్ననో యనవరతము నిన్నే కోరుచున్నది. నిన్నును నీ పత్తనంబును జూడఁగోరి యిటకువచ్చి చిరకాలము నుండి యున్నాఁడను. నీపత్తన దర్శనమైనను నీదర్శనము కామిచే నిట భవల్లింగ స్థాపనముం జేసి నిజరూప దర్శనా కాంక్షినై యున్నవాఁడ. నేటికి నీ దివ్యరూపముం గనఁగల్గితిని. సుఖంబును జెందినాఁడ. నాకొక కోరికయు లేదు. దేవా! నారక్షణభారమే పూనియున్న నిన్ను వరము వేఁడునంతటి యవివేకినే? వరంబులు వేఁడ నాకొక కొఱంత యున్నదే? పూర్వభవంబున నిన్నిసుమంతయేని దలఁపక నిన్నుఁ దలంచు వారిని నిందించుచు ననవరతము నాస్తికమతావలంబినై సర్వ ముంగోలుపోయి యొక్క శివరాత్రి దినంబున నన్నము లేమిచే నుపవసించి యోదనము నపహరింప జాగరణముఁ జేసి బలవంతముగ నీయాలయసీమఁ జచ్చినంత మాత్రమున నీవు నాయందుఁ గరుణ వహించి నరకమునకుఁ గొంపోవ వచ్చిన యము దూతలఁ జేరనీక నీలోకమునకు నన్నుఁ గొనిరా నీ దూతలఁ

బంపితివి దీనిని నేమఱచితినే? వేయేల? శివా! యెన్నియో జన్మలనుండి నన్ను నీ దర్శన సుఖమును గలుగఁజేసి రక్షించుచున్నావు. నిన్నింక నేనేమియుఁ గోరఁజాల. నీకు వరమీయఁదలంపు గలదేని మీ శ్రీపాదపద్మములు దర్శించునట్టి సామర్థ్యమును దయసేయుము. ఇదియ నాకోరువరము" అని యూరకుండె. శివానాథుఁ డాతని భక్తికి మెచ్చి స్నేహము నొసంగిన వాఁడౌట నిప్పుడుగూడ నాతని యీప్సితమును నెరవేర్పఁ దలంచి యాతనికి దివ్యదృష్టి యొసంగె. యాజ్ఞదత్తియు సంతతోఁ గృతార్థుఁడై యుండె.

—♦ గుణనిధిపైన గజ కోపించుట. ♦—

అంతఁ బదునాఱు వత్సరముల ప్రాయమును, నాకర్ణాంతాయత నేత్రంబులును, సుకుమార దేహంబును, గుండలకటకాంగదాది బహురత్న భూషణంబులును, ముత్తియంపుఁ బేరులును, నిర్మల హేమరత్న కర్ణికలును, గంకణమేఖలా ధ్వనులును, నూపుర రవంబులును, నవ్యవయోవిలాసంబును, బ్రకాశింప శైలరాజ తనయ శివుడాయంజేరి శిరీషకుసుమ మాలా సుకుమారంబగు భుజంబును, ఫణిభూషణ భూషితంబైన ఫాలలోచను భుజంబొరయ నట్లుగా నిలిచిన నీశ్వరదత్తవలగర్వితుఁడగు వైశ్రవణుండు తన మనంబున జగత్సౌభాగ్యమునకు జన్మభూమియగు నీచంద్రానన యెవతెయో కదా? యీబాలజాక్షి నాకంటె నధిక తపంబు నెట్లు చేసెనో కదా? శివుఁడు నాఁడు

నను వలెఁ గాక యీబింబాధర నధికముగ మన్నించి నాఁడు గదా? లేనిచో నీయింతి యితని డాసి నిలువఁగలదే? యీ కీరవాణి భాగ్య మెంతదియో కదా? యీశ్వర కృపను గలిగిది" యనుకొనుచుఁ దనమనంబునఁ గల యసూయాగ్ని జ్వలించుచుండ నీరసంబున సవతిని జూచుఁ బ్రౌఢాంగన చూడ్కి నామెను గాంచుచుండెను. అప్పుడేయింతి ప్రాపులేక కృతాంతభంజనుఁడు కృత్యములఁ గావింపఁ జాలఁడో? యేతన్విచంద్రుని చంద్రికమాడ్కి మన్మథ విరోధిని వీడఁజాలదో? యే యువిద సకలజగములఁ జంద్రశేఖరున కిచ్ఛాక్రియాజ్ఞాన శక్తులై లోకంబులఁ గల్పించెనో? యే యండజయాన నిజ తపస్సామర్థ్యమున హరశరీరార్థ భాగంబును జేకొనియెనో? యేపూఁబోడి మహిత హృల్లేఖికా మహా మంత్రమునకు ముఖ్యాధి దేవతయైనదో? సకలజగ దధిష్ఠాన దేవతయగు నా పర్వతరాజతనయ తన్నసూయాపగవశుఁడై తదేక దృష్టి నీక్షించు గుణనిధిని గని మనంబునఁ గినుకఁ జెంది నిజ ప్రాణనాయకుని సమీపించి యాతని మనంబలరునట్లు మృదుమధుర స్వరంబునఁ "ప్రాణేశ్వరా! యీ దురాత్ముఁడు నీకెటనుండి వచ్చినాఁడు? నన్నీ యా పరవశుఁడై మాటిమాటికిని జూచుచున్నాఁడు. మఱియుఁ బలువిధవికారంబులఁ జూపుచున్నాఁడు.

ఇంతను రహస్యంబున నస్మృతంబులాడుచున్నాఁడు. వీఁడిట్టి యవలక్షణములను గలిగియుంట నీదయ పెంపుననే సుమా! యిట్టి యవలక్షణమ్ములఁ గలిగి పరసహనము లేని వీఁడు నీకు భక్తుఁడయ్యెనే? నీపాపిపునఁ జేసియేకదా? నీ యర్ధాంగ లక్ష్మియగు నన్నుఁ గన్నెత్తి చూడ సాహసించి నాఁడు. చూచుటయే కాక నా సురూపసంపద కెదనిర్నిమిత్తం బుగ నపహ్యాపముచున్నాఁడు. ఇది నీకు సమ్మతమైనను నాకు మాత్రము గాదుసుమా? నీధర్మపత్నినగు నన్ను విలక్షణముగఁ జూచు బరపురుషుని నీవు మన్నించుటయే గాక వీఁడిమింక లి వానిని దల్పపై నెక్కించుకొని మన్నించుచున్నావు. నీవంటి భర్తలఁ జేకొనిన వారుగాఁ బుణ్యవతులు. పతివ్రతనగుట నీకు గోపము వచ్చునే మోయని భయపడుచున్నానే కాని నే దలచిన వీఁడు భస్మీభూతుఁడు కాకుండునే? నీవిక నుపేక్షిపక వీఁడు నన్నిటుల నపూయత్తోఁ జూడఁ గారణమారసినఁ గాని నే నూరకొనుదానఁగాను. నీవు కారణ మారయనిచో నేనిప్పుడ వీనిని దగు విధంబున శిక్షించి నాకోపాగ్నిని జల్లార్చుదాన. ఇంత కెక్కుడుగ నేఁజెప్ప సాహసింపఁజాల. పిమ్మటనీది చిత్తము." అని చెప్పి యూరకుండెను.

ఈశ్వరుఁ డుమ నోదార్చుట.

వైశ్రవణుండు తన్నుఁ జూచుటకుఁ గోపించి వానిని శిక్షింపఁ బట్టుపట్టి యున్నయా గిరిజ నుద్దేశించి భక్తవత్సలుఁడగు

శివానాథుఁడు "శైలతనయా! నీవీ గుణనిధిపై నేల యలుగ వలయు? వీఁడు నాభక్తుఁడు. తర తరముల నుండి భక్తుఁడై నన్నే తండ్రిగను, దల్లిగను, సోదరునిగను, బంధువుగను, మిత్రుని గను, జూచుకొనుచున్నాఁడు. నేనును వీనిని బుత్రస్నేహమునఁ జూచుచున్నాను. కాన వీఁడు నీకును బుత్రతుల్యుఁడనఁ జెల్లును. మన కుమారు నెటులఁ జూచుచున్నావో యారీతి భక్తాగ్రేసరుఁ డగు నీ గుణనిధిని నీవు చూడవలయు. నాభక్తుఁడు నీకు మాత్రము భక్తుఁడుగాఁడా? భక్తుని బుత్ర వాత్సల్యమునఁ జూడఁదగదా? లోకమునఁ బుత్రు లెట్టి యకార్యములఁ జేసి నను, దల్లులు క్షమించి యూరకుందురు కాని వారిని శిక్షించు టకుఁగాని పీడఁబెట్టుటకుఁగాని యెంచరు. పుత్రులు చేయు దుష్కార్యములను దల్లులు క్షమింతురనుటకు మన యీయాజ్ఞ దత్తుఁడే తార్కాణము. కావున నీవు పుత్రతుల్యుఁడగు వీని క్షమింపుము. వీఁడు పలుసారులు నన్నుఁ జూచిన వాఁడౌట నింత దనుక ఘనపట్టణంబున మాతవగు నిన్నుఁ జూచుటకై యీరీతి దపం బాచరించుచున్నాఁడు. లోకంబునఁ బిల్లలను దల్లులు చంద్రులకంటె నధికంబుగఁ బ్రేమించుచుండుట స్వభావమే కదా? పిల్లలను దల్లులుఁ జూచుటకే యనవరతము యత్నిం తురు. అందుచే నీతఁడు నీదర్శన సుఖమునుగోరి చిరకాలము

నుండి యీపీఠం దపం బాచరించుచున్నాఁడు. కాన నీవాతనిని వాత్సల్యమునఁ జూడఁదగదే? ఏయువిదలైన నీయటుల గార్హస్థ్యమువహించి పిల్లలుచేయు దుండగముల కలుగుదురే? గొడ్డరాండ్రుగూడ నితరుల పిల్లలు చేయు దుండగములకు సహించి వారిని మన్నింతురే కాని నీయటుల భక్తి విశేషంబునఁ జూచు పిల్లలను శిక్షింప సమకట్టుదురా? విశేషించి యీతఁడు భక్తవతంసుఁడు. వీఁడు తన మనంబున భక్తిగుణంబునను, సురూపసంపదయందును, దనకంటె నధికులు లేరని గర్వించుచున్నవాఁడౌట నిన్నుఁజూచిన యంతటనే నిజగర్వపరిహారము కానన్నివిధంబులఁ దనకంటె నుత్తము లున్నారనియు, వారెట్లు సర్వ విధంబుల నధికులైనారో యటులఁ దానును గావలయునను నీర్ష్యచే నిన్నుఁ జూచుచున్నాఁడు గాని వేఱు దురభిప్రాయముతోఁ గాదు. కాన నీతని యీ యీర్ష్యకు మనము సంతసింపవలసినదే కాని కోపింపఁదగదు. మఱియు నా భక్తులు నన్ను దిట్టినను, గొట్టినను, నే సహించి వారలఁ బుత్త్రస్నేహముతోఁ జూచుచుఁ గష్టకాలమున సంరక్షించుచుందును. ఈ యర్థంబు నీకును విదితంబై యుండనోపు. కాన నీవును నాభక్తుల నారీతినే ప్రేమించుచుండుము. ప్రకృతమున వీఁడు నిన్నసూయా భావమునఁ జూచినాఁడను మాట మఱచి దాని

కన్యథా భావింపక పుత్త్రస్నేహమునఁ జూడుము. నే నిప్పటికే వీఁడు కోరిన దివ్యదృష్టినే కాక వేరొక వరంబు ననుగ్రహింపఁ దలఁచినాఁడను. నీవును వీనికి సదయ హృదయవై యొక్క వరంబును బ్రసాదింపుము. మన యిరువురకు నే విషయమందును గూడ నిసుమంతయు భేదంబులేదు. భేదముగలదని చెప్ప నేరికిని శక్తిలేదు. కోపము నుపసంహరించి వీని ననుగ్రహింపుము. వీఁడును జిరకాలమునుండి నిద్రాహారముల మానియున్నవాఁడు. మనము వీనిని గృతార్థునిఁ జేసితిమేని సుఖంబుండు" నని చెప్ప నుమయు నిజనాయకుని వాక్యముల కలరి గుణనిధియందుఁ బ్రసన్నురాలై వరమీయ సిద్ధురాలయ్యెను.

ఉమా మహేశుల యంతర్ధానము

కాశీనాథుఁడు యాజ్ఞదత్తిపై నలుకఁ బూనియుండిన ప్రాణనాయిక నను నయవాక్యంబుల నోదార్చి "వత్సా! గుణనిధీ! నీ కింతకుముందే నాసఖ్యము నొసంగినవాఁడ. ఇప్పుడు నీకోరిన దివ్యదృష్టినిగూడఁ బ్రసాదించితి. ఇంకను నీవు నాకత్యంత భక్తుఁడ వగుటచే నీకు యక్షకిన్నరగుహ్యక లోకాధిపత్యంబును; దిగీశ్వరత్వంబును గూడ ననుగ్రహించితి. వీనిని జేకొని చిరకాలము మాకుభక్తుఁడవై సుఖాననుండుము.

వలసినప్పుడు మమ్ముఁ దలఁచుకొనుము. పొమ్ము" అని సెలవీయ నుమయుఁ బుత్రివాత్సల్యంబు దోప "నాయనా! గుణనిధీ! నీభక్తికి మెచ్చితి. మీయయ్య యొసంగిన వరములు యథార్థంబు లౌఁగాక. నీవు కాశియందు నిలిపిన యీశ్వరుని దివ్యలింగము సర్వసిద్ధిప్రదము. అఖిల లోక వర్ణనీయము. నిఖిల పాప హరమును నగుగాత. మఱియు గాశియందుఁ గల కుబేరేశ్వరుని సందర్శించిన జనులకు ధనంబును, బుద్ధియు, విద్యయు, సాధునందనులును, భ్రాతలును, నుచిత కాంతయు, నిత్యశోభనమును, సత్పాధాన్యములును గలుగును. మఱియు శ్రీమన్మహాదేవు దక్షిణ భాగంబునఁ గుబేరేశ్వర స్థానంబునందుఁ గుబేరేశ్వరునిఁ సేవించిన వారికి నణిమాద్యష్టయిశ్వర్యంబులును సిద్ధించు" నని యానతిచ్చె. తోడనే యాజ్ఞదత్తిని గృతకృత్యుని గావించి దేవుండు దేవీ సహితుండై వైశ్వేశ్వరంబైన పదంబుఁ బ్రవేశించె. యాజ్ఞదత్తియు శివుని చెలికారంబును జేకొని చైత్రరథవనంబును నమృతోపమంబులగు నుదకంబులఁ జెన్నొందు సరసులును, సవిధకైలాసంబును గలిగి యుత్తరపు దిక్కునఁ గల పుటభేదనంబును రాజధానిగఁ జేకొని యీశ్వరుని కరుణాకటాక్షమును బ్రాపుగ నెంచి, రాజరాజ నామంబున రాజసంబున

నేలుచుండె. మఱియు రాజరాజు గరళకంఠుఁడును ఫాలలోచనుఁడును నగు శివుని సదా ధ్యానించుచుండు.

ఆఱవ ప్రకరణము సమాప్తము.

పరిసమాప్తము.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ....వచనకావ్యము....
విభాగ సంఖ్య ....

సెకండరీ పాఠశాలల గ్రంథములు.

యదువంశము			0	8	0
కురువంశము			0	8	0
రణతిక్కన చరిత్ర			0	6	0
కథారామాయణము	అప్పుడు	13-5-19	0	6	0
రామాయణసారము	డిటో	13-5-19	0	8	0
భారతసారము	డిటో	,,	0	10	0
భాగవతకథాసారము	డిటో	10-10-19	0	10	0
పరశురామునిచరిత్ర	డిటో	8-10-19	0	8	
భీష్మునిచరిత్ర	డిటో	22-12-25	0	8	0
కర్ణునిచరిత్ర	డిటో	,,	0	8	0
ఉత్తరరామాయణసారము	డిటో	8-10-19	0	8	0
రాజసూయము జా॥సీ॥గారిచే	డిటో	19- 4-27	0	8	0
అజ్ఞాతవాసము	డిటో	11- 5-26	0	6	0
శ్రీరామచంద్రమూర్తి	డిటో	7- 2-22	0	6	0
భోజచరిత్ర	డిటో	11- 5-26	0	4	0
భీష్మమహిమ	డిటో	11- 5-26	0	5	0
ప్రహ్లాదచరిత్ర	డిటో	11- 5-26	0	4	0
చారిత్రనాటకపంచకం వి॥వె॥ల॥న॥	డిటో	19-4-27	0	8	0
అభిమన్యుడు(భో॥నా॥చే)	డిటో	11- 5-26	0	6	0
రఘుకులవీరులు-మ. లక్ష్మీనరశింహాశాస్త్రిగారిచే			0	[illegible]	0
ప్రతాపరుద్రుడు			0	8	0
ధర్మమాహాత్మ్యము			0	4	0

వలయువారు:—రామా అండ్ కో—ఏలూరు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్‌బజారు - హైద్రాబాదు

ఈ దిగువ పేర్కొనబడిన తేదినాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను)

రచయిత ....
పుస్తకము ....

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.

END OF
TITLE